





# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 11 సంచిక : 185 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కాకినాడ మంగళవారం 11 మార్చి 2025 వెల : 5/-రూ॥

VOLUME : 11 ISSUE :185 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA TUE 11 MARCH 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Kakinada,Visakhapatnam, Ongole Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur


## అమరావతిలో భూకేటాయింపులు.. గత విధానాన్నే కొనసాగిస్తాం

- అమరావతిలో సంస్థలకు భూ కేటాయింపులపై మంత్రుల కమిటీ కీలక నిర్ణయాలు
- పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ నేతృత్వంలో మంత్రుల కమిటీ సమావేశం
- అమరావతిలో గతంలో 131 సంస్థలకు భూ కేటాయింపులు
- అందులో 31 సంస్థలకు కేటాయించిన భూములు కొనసాగిస్తామన్న నారాయణ



**పెన్ పవర్ డెస్క్:**ఏపీ పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ నేతృత్వంలో నేడు మంత్రుల కమిటీ సమావేశమైంది. దీనిపై మంత్రి నారాయణ స్పందిస్తూ... రాజధాని అమరావతిలో సంస్థలకు భూ కేటాయింపులపై నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. గతంలో 131 సంస్థలకు భూ కేటాయింపులు జరిగాయని వెల్లడించారు. అందులో 31 మందికి కేటాయించిన భూములను కొనసాగిస్తామని వివరించారు. రెండు సంస్థలకు కేటాయించిన భూముల

వివరాలు 2లో..



# ఉచిత ఎలక్ట్రిక్ బస్సులు ప్రారంభించిన మంత్రి నారా లోకేశ్

- నారా లోకేశ్ చొరవతో మంగళగిరికి రెండు ఎలక్ట్రిక్ బస్సులు
- సీఎస్ఆర్ నిధుల కింద బస్సులు అందించిన మేఘా ఇంజినీరింగ్
- ఎయిమ్స్ కు ఒకటి, లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి మరొకటి



**పెన్ పవర్ డెస్క్:**మంగళగిరి నియోజకవర్గ పరిధిలో ఉచిత ఎలక్ట్రిక్ బస్సు సేవలను రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ నేడు ఉండవల్లి నివాసంలో జెండా ఊపి ప్రారంభించారు. సుదూర ప్రాంతాల నుంచి ఎయిమ్స్ హాస్పిటల్, పానకాల లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి వచ్చే ప్రజలు రాకపోకలకు ఇబ్బంది పడుతున్న విషయం మంత్రి లోకేశ్ దృష్టికి వచ్చింది. సీఎస్ఆర్ నిధుల నుంచి బస్సులను సమకూర్చాల్సిందిగా మేఘా ఇంజనీరింగ్ & ఇన్ ఫ్రాస్ట్రక్చర్ (MEIL)ను మంత్రి లోకేశ్ అభ్యర్థించారు. లోకేశ్ విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన MEIL ఫౌండేషన్ రూ.2.4 కోట్ల విలువైన రెండు అత్యాధునిక Olectra 7 మీటర్ల ఎలక్ట్రిక్ బస్సులను అందజేసింది. ఈ బస్సుల్లో ఒకటి మంగళగిరి బస్టాండు నుంచి ఎన్ఆర్ఐ జంక్షన్, డీజీపీ ఆఫీసు మీదుగా ఎయిమ్స్ కు నడుస్తుంది. మరొకటి మంగళగిరి బస్టాండు నుంచి ఎన్ఆర్ఐ జంక్షన్ మీదుగా పానకాలస్వామి గుడివరకు నడుస్తుంది. ఎయిమ్స్ కు వెళ్లే బస్సు ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు... పానకాలస్వామి ఆలయానికి వెళ్లే బస్సు ఉదయం 7 నుంచి రాత్రి 8 గంటల వరకు ప్రయాణీకులకు ఉచితంగా సేవలందిస్తుంది. ప్రతి బస్సు 18 మంది ప్రయాణికుల సామర్థ్యంతో సింగిల్ ఛార్జింగ్ తో 150 కి.మీ. వరకు నడుస్తుంది. ఈ బస్సులు డిజిటల్ ఇన్ స్ట్రుమెంట్ ప్యానెళ్లు, ఎలక్ట్రానిక్ హైడ్రాలిక్ పవర్ స్టీరింగ్ (EHPS), రియల్-టైమ్ వెహికల్ ట్రాకింగ్ సిస్టమ్స్ (VTS), రివర్స్ పార్క్ అసిస్ట్ సిస్టమ్స్ (RPAS) వంటి అత్యాధునిక సౌకర్యాలతో భద్రతా ప్రమాణాలు కలిగి ఉంటాయి. ఈ కార్యక్రమంలో ఒలెక్ట్రా గ్రీన్‌టెక్ లిమిటెడ్ ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ K.V. ప్రదీప్, ఎయిమ్స్ డైరక్టర్ శాంతా సింగ్, డిప్యూటీ డైరక్టర్ శశికాంత్, లక్ష్మీనరసింహస్వామి ఆలయ కార్యనిర్వహణాధికారి ఏ. కోటిరెడ్డి, టీటీడీ బోర్డు మెంబర్ తమ్మిశెట్టి జానకీదేవి, పద్మశాలి కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

## రూ. 2 లక్షల కోట్ల పన్ను ఎగ్గొట్టిన ఇండియన్స్..

### లోక్ సభ సాక్షిగా వెల్లడైన లెక్కలు..



**పెన్ పవర్ డెస్క్:**ఈ ఆర్థిక సంవత్సరానికి గాను జనవరి నెల వరకు రూ.1.95 లక్షల కోట్ల పన్ను ఎగవేతలు గుర్తించామని ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి సోమవారం ( మార్చి 10 ) లోక్ సభలో వెల్లడించారు. ఈ ఆర్థిక సంవత్సరానికి గాను జనవరి వరకు.. 25,397 పన్ను ఎగవేత కేసులు నమోదయ్యాయని తెలిపారు మంత్రి. గత ఐదు సంవత్సరాలలో కేంద్ర ప్రభుత్వ అధికారులు గుర్తించిన మొత్తం

వివరాలు 2లో..

## అధికారులు నన్ను ప్రశ్నలతో వేధించారు



- నన్ను కొట్టలేదు కానీ వేధించారన్న రన్యా రావు
- రన్యా రావును వేధింపులకు గురి చేయలేదన్న దర్యాప్తు అధికారి
- వేధించి ఉంటే కోర్టులో పిటిషన్ ఎందుకు వేయలేదని కోర్టు ప్రశ్న

**పెన్ పవర్ డెస్క్:**డీఆర్ఐ కస్టడీలో తనను అధికారులు ప్రశ్నలతో మానసికంగా వేదనకు గురి చేశారని ప్రముఖ కన్నడ నటి రన్యా రావు తెలిపారు. దుబాయ్ నుండి బంగారాన్ని అక్రమంగా

వివరాలు 2లో..

## శ్రీ చైతన్య కళాశాలల్లో ఐటీ దాడులు



- దేశవ్యాప్తంగా శ్రీ చైతన్య కళాశాలల్లో ఐటీ సోదాలు
- పన్ను ఎగవేత ఆరోపణలపై తనిఖీలు
- నగదు లావాదేవీలపై ఐటీ శాఖ దృష్టి
- ఆంధ్రప్రదేశ్, తెలంగాణతో పాటు ఇతర నగరాల్లో సోదాలు
- కొనసాగనున్న తనిఖీలు

వివరాలు 2లో..

**పెన్ పవర్ డెస్క్:** దేశవ్యాప్తంగా శ్రీ చైతన్య విద్యాసంస్థల్లో ఆదాయపు పన్ను శాఖ అధికారులు విస్తృత తనిఖీలు చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలతో పాటు ఢిల్లీ, ముంబై, పూణే, బెంగళూరు నగరాల్లోని శ్రీ చైతన్య కళాశాలల శాఖల్లో ఏకకాలంలో ఈ సోదాలు కొనసా గుతున్నాయి. హైదరాబాద్ కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న ఈ విద్యాసంస్థల్లో అక్రమ లావాదేవీలు జరిగినట్లు ఆరోపణలు రావడంతో ఐటీ అధికారులు

## పిఠాపురం పవన్ కల్యాణ్ అడ్డా... వర్మ వ్యవహారం టీడీపీ అంతర్గత అంశం

- ఎమ్మెల్సీ టికెట్ల కేటాయింపులో వర్మకు నిరాశ
- వర్మ చాలా సీనియర్ రాజకీయవేత్త అన్న నాదెండ్ల
- గత ఎన్నికల్లో పవన్ కు ఎంతో సహకరించారని వెల్లడి
- ఆయనంటే తమకు గౌరవం ఉందని స్పష్టీకరణ
- వర్మకు చెక్ పెట్టేందుకు దొరబాబును పార్టీలోకి తీసుకున్నారన్న వాదన నిజం కాదని వివరణ

వివరాలు 2లో..



## పుష్ప2 లాభాలపై.. హైకోర్టులో పిల్ దాఖలు

- పుష్ప-2 లాభాలను వారికి ఇవ్వాలి: తెలంగాణ హైకోర్టులో పిల్
- రికార్డు స్థాయిలో వసూళ్లు రాబట్టిన పుష్ప-2
- సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం ఆ లాభాలను జానపద కళాకారులకు ఇవ్వాలంటూ పిల్
- పిల్ దాఖలు చేసిన న్యాయవాది నరసింహారావు

**పెన్ పవర్ డెస్క్:**ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటించిన 'పుష్ప 2: ది రూల్' మూవీ ఫుల్ రన్‌లో ప్రపంచవ్యాప్తంగా రూ.1871 కోట్ల గ్రాస్ కలెక్షన్లను దక్కించుకుంది. ఈ క్రమంలో 'పుష్ప2' చిత్రానికి వచ్చిన లాభాలపై

వివరాలు 2లో..



## ఆ పరిస్థితులను అర్థం చేసుకుంటాం

- ఎమ్మెల్సీ దక్కకపోవడంపై ఎస్వీఎస్ఎన్ వర్మ స్పందన
- అసెంబ్లీ ఎన్నికల్లో పవన్ కోసం సీటు త్యాగం చేసిన వర్మ
- ఎమ్మెల్సీ ఖాయమంటూ ప్రచారం
- టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థుల ప్రకటనతో వర్మకు నిరాశ
- పిఠాపురం టీడీపీ కార్యకర్తలకు సర్దిచెప్పిన వర్మ
- చంద్రబాబు, నారా లోకేశ్ ఆదేశాలే శిరోధార్యమని స్పష్టీకరణ



**పెన్ పవర్ డెస్క్:**పిఠాపురం అసెంబ్లీ స్థానాన్ని పవన్ కల్యాణ్ కోసం త్యాగం చేసిన టీడీపీ మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మకు ఎమ్మెల్సీ ఖాయమంటూ చాలా కాలంగా ప్రచారం జరుగుతోంది. అయితే, ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ టీడీపీ అభ్యర్థుల జాబితాలో వర్మ పేరు లేదు. ఈ పరిణామంతో వర్మ తీవ్ర అసంతృప్తితో ఉన్నాడంటూ వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో, వర్మ పిఠాపురంలో కార్యకర్తలతో కీలక సమావేశం నిర్వహించారు. తనకు ఎమ్మెల్సీ దక్కకపోవడంపై కార్యకర్తలకు వివరించారు. టీడీపీతో తన ప్రస్థానం 23 ఏళ్లుగా కొనసాగుతోందని... టీడీపీ చీఫ్, సీఎం చంద్రబాబుతో అనేక అంశాలపై పనిచేశానని తెలిపారు. చంద్రబాబు, నారా లోకేశ్

వివరాలు 2లో..

## దేశంలో మరో రాష్ట్రంలో లిక్కర్ స్కాం

### మాజీ సీఎం ఇంటిపై ఈడీ రైడ్స్

**పెన్ పవర్ డెస్క్:**ఢిల్లీలో లిక్కర్ స్కాం కథ ముగిసిన వెంటనే ఈడీ ఫోకస్ ఛత్తీస్ గఢ్ పై పడింది. ఛత్తీస్ గఢ్ లో గత ప్రభుత్వ హయాంలో భారీ అవినీతి జరిగిందని ఇప్పటికే విచారణ మొదలు పెట్టిన ఈడీ.. తాజాగా ఆ రాష్ట్ర మాజీ సీఎం భూపేంద్ర భగేల్ ఇంటి తలుపు తట్టింది. లిక్కర్ స్కాం లో ఆయన కుమారుడి

వివరాలు 2లో..



## ఏపీలో నామినేషన్లు దాఖలు చేసిన కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థులు




- ఏపీలో ఐదు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు
- నామినేషన్లకు నేడు చివరి రోజు
- రిటర్నింగ్ అధికారికి పత్రాలు సమర్పించిన నలుగురు కూటమి అభ్యర్థులు

**పెన్ పవర్ డెస్క్:**ఏపీలో ఐదు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరగనుండగా, జనసేన అభ్యర్థిగా నాగబాబు ఇప్పటికే నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్లకు చివరి రోజు

వివరాలు 2లో..

## ఆ మాట మాత్రం అడగొద్దు

- పన్నులు తగ్గించాలని కోరవద్దని పరిశ్రమ వర్గాలకు గడ్కరీ సూచన
- పన్నులు తగ్గిస్తే, ఇంకా తగ్గించమని అడుగుతారని వ్యాఖ్య
- పన్నులు తగ్గిస్తే పేదలకు సంక్షేమ పథకాలు అందించడం ఇబ్బంది అవుతుందన్న గడ్కరీ



**పెన్ పవర్ డెస్క్:**ధనవంతుల నుంచి పన్నులు వసూలు చేసి పేదల అవసరాలకు వినియోగించడమే ప్రభుత్వం దార్శనికత అని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. జీఎస్టీ,

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# చివరి దశకు కశ్మీర్ వ్యవహారం

కశ్మీర్ వ్యవహారం ఫైనల్ స్టేజ్‌కు చేరుకోబోతుందా..? పరిస్థితులు చూస్తుంటే.. అలాగే కనిపిస్తోంది. త్వరలోనే పాక్ ఆక్రమిత కశ్మీర్‌తో సహా కశ్మీర్ అంశంలో పాకిస్తాన్‌కు భారత్ బుద్ధి చెప్పే తరుణం ఆసన్నమయ్యింది. పాక్ ఆక్యూపైడ్ కశ్మీర్ కేంద్రంగా భారత్‌ను ఇబ్బందిపెట్టడానికి అంతర్జాతీయ వేదికలను పాకిస్తాన్ ఎక్కువగా ఉపయోగిస్తోంది. కశ్మీర్ అంశాన్ని శాంతి చర్చలతో పరిష్కారించాలని పాక్ ప్రధాని ఇటీవల భారత్‌కు పిలుపునిచ్చారు. ఈ తరుణంలో.. అసలు భారత్ ఏమనుకుంటుందో అనే సందేహం పాక్ మెదణ్ని తొలిచేస్తున్నట్లుంది. తాజాగా, భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ లండన్‌లో ఓ కార్యక్రమానికి అటెండ్ అవ్వగా.. అక్కడ ఒక పాకిస్తాన్ జర్నలిస్టు.. మంత్రి జైశంకర్‌ని ఉద్దేశించి ప్రశ్న అడిగారు. అయితే, ఈ ప్రశ్నలో పాక్ జర్నలిస్ట్ విచిత్రమైన వాదన చేశారు. కశ్మీర్‌ను భారత్ చట్టవిరుద్ధంగా ఆక్రమిస్తుందని అన్నారు. అందుకే, కశ్మీరీలు భారత్‌కు వ్యతిరేకంగా ఆందోళనలు చేస్తున్నారని ఆరోపించారు. ఇక, "కశ్మీర్‌పై శాంతి ఒప్పందం కోసం అమెరికా ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ సహాయం తీసుకుంటారా..? ప్రధాని మోడీ.. ట్రంప్‌కు మంచి స్నేహితుడే కాబట్టి, ఆ దిశాగా ఏదైనా ప్రయత్నాలు జరగొచ్చా..?" అంటూ పాకిస్తాన్ టోన్‌లో సదరు జర్నలిస్ట్ ఆసక్తికర ప్రశ్నను లేవనెత్తారు. అయితే, జర్నలిస్ట్ ఉద్దేశం అర్థమైన మంత్రి జైశంకర్ అంతే స్పష్టంగా ఆన్సర్ ఇచ్చారు. లండన్‌కు చెందిన థింక్ ట్యాంక్ 'చాథమ్ హౌస్'లో జరిగిన ఈ కార్యక్రమంలో.. కశ్మీర్ సమస్యకు పరిష్కారం ఏంటనే అంశంలో మంత్రి జైశంకర్ 'టిట్ ఫర్ ట్యాట్'లా సమాధానం ఇచ్చారు. భారత ప్రభుత్వం ఇప్పటి వరకూ కాశ్మీర్ విషయంలో చాలా మంచి పనులే చేసిందని అన్నారు. అలాగే, కశ్మీర్‌లో ఇప్పటికే చాలా సమస్యలు పరిష్కరించామని తెలిపారు. అందులో మొదటి అడుగు ఆర్టికల్ 370ని తొలగించడమనీ.. కాశ్మీర్‌లో వృద్ధి, ఆర్థిక కార్యకలాపాలు, సామాజిక న్యాయాన్ని పునరుద్ధరించడం రెండవ అడుగనీ.. భారీగా పెరిగిన ఓటింగ్‌తో ఇటీవల ఎన్నికలు నిర్వహించడం మూడవ అడుగని అన్నారు. ఇక, చట్టవిరుద్ధంగా పాకిస్తాన్ ఆక్రమించిన 'కాశ్మీర్‌లోని దొంగిలించిన భాగాన్ని' భారతదేశానికి తిరిగి ఇచ్చిన తర్వాత కాశ్మీర్ సమస్య "పరిష్కరించబడినట్లే" అని జైశంకర్ స్పష్టం చేశారు. జమ్మూ కశ్మీర్, లడఖ్ కేంద్రపాలిత ప్రాంతాలకు సంబంధించిన భారత భూభాగాన్ని పాకిస్తాన్ అక్రమంగా ఆక్రమించుకోవడం మాత్రమే కశ్మీర్ అంశంలో పరిష్కరించాల్సిన ఏకైక సమస్య అని భారత్ పలు సందర్భాల్లో చెప్పింది. జమ్మూ కాశ్మీర్‌లోని దాదాపు 78 వేల చదరపు కిలోమీటర్ల భారత భూభాగాన్ని పాకిస్తాన్ అక్రమంగా ఆక్రమించుకుందన్న మాటను పదే పదే చెబుతోంది. 1994 పార్లమెంటు తీర్మానం కూడా ఏకగ్రీవంగా ఆమోదించారు. ఇందులో భారత్ వైఖరి స్పష్టంగా తెలియజేశారు. "జమ్మూ కశ్మీర్, లడఖ్‌కు సంబంధించినంత వరకూ మొత్తం భూభాగం భారతదేశంలో అంతర్భాగంగా ఉండేవి, ఉన్నాయి, ఉంటాయి అని" పేర్కొన్నారు. అలాగే, "పాకిస్తాన్ చట్టవిరుద్ధంగా, బలవంతంగా ఆక్రమించుకున్న అన్ని ప్రాంతాలను వెంటనే ఖాళీ చేయాలని" ఈ తీర్మానం పిలుపునిచ్చింది. మంత్రి జైశంకర్ లండన్‌లో తాజాగా చేసిన వ్యాఖ్యలకు పాకిస్తాన్ నుండి తీవ్రమైన స్పందన వచ్చింది. పాకిస్తాన్ విదేశాంగ కార్యాలయ ప్రతినిధి షఫ్కత్ అలీ ఖాన్ మాట్లాడుతూ.. "మార్చి 5న భారత విదేశాంగ మంత్రి జమ్మూ కాశ్మీర్‌పై చేసిన వ్యాఖ్యలను పాకిస్తాన్ తిరస్కరిస్తుందని అన్నారు. భారతదేశం గత 77 సంవత్సరాలుగా జమ్మూ కాశ్మీర్‌ను ఆక్రమిస్తుందనీ.. భారత్ ఆక్రమించిన ఆ ప్రాంతంలోని పెద్ద భూభాగాలను ఖాళీ చేయాలని" డిమాండ్ చేశారు. కట్ చేస్తే ఫ్లాష్ బ్యాక్‌లో ఇటీవల.. పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ దీనికి విరుద్ధంగా శాంతి మంత్రం వల్లించారు. కశ్మీర్ అంశం సహా భారత్‌తో ఉన్న అన్ని సమస్యలను సంప్రదింపుల ద్వారా పరిష్కరించుకోవాలని కోరుకుంటున్నట్లు పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ వెల్లడించారు. ఐక్యరాజ్యసమితిలో చేసిన వాగ్దానాలను భారత్ నెరవేర్చి, చర్చలకు ముందుకు రావాలంటూ పిలుపునిచ్చారు. ఫిబ్రవరి ప్రారంభంలో.. "కాశ్మీర్ సంఘీభావ దినోత్సవం" సందర్భంగా పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ శాసనసభ ప్రత్యేక సమావేశంలో ఈ వ్యాఖ్యలు చేశారు. కశ్మీర్ యావత్తూ భారత భూభాగమని మంత్రి జైశంకర్ చెప్పడం కొత్తేమీ కాదు. పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ భారతదేశంలో భాగమని? ప్రతి భారతీయ రాజకీయ పార్టీ ఖూఐ భారతదేశానికి తిరిగి వచ్చేలా చర్యలు తీసుకోడానికి కట్టుబడి ఉందని చెప్పారు. ఆ మధ్య, న్యూఢిల్లీలోని ఢిల్లీ విశ్వవిద్యాలయంలో విద్యార్థులతో జరిగిన సంభాషణలో కూడా జైశంకర్ దీన్ని స్పష్టం చేశారు..పాకిస్తాన్ ఆక్రమణలో ఉన్న జమ్మూ కశ్మీర్ భాగాన్ని తిరిగి తీసుకుంటామంటే.. దాన్ని ఎవరు ఆపుతున్నారు? దాన్ని తిరిగి తీసుకోవద్దని కశ్మీర్ ప్రజలు ఎప్పుడైనా చెప్పారా?" అని ముఖ్యమంత్రి రాష్ట్ర అసెంబ్లీలో వెల్లడించారు. కార్గిల్ యుద్ధంలో కూడా భారతదేశానికి పీఓకెను తిరిగి స్వాధీనం చేసుకునే అవకాశం వచ్చిందనీ.. కానీ, అలా చేయడంలో భారత్ ఎందుకు విఫలమైందని అబ్దుల్లా అడిగారు. ఇక, కేంద్రం పీఓకేను తిరిగి స్వాధీనం చేసుకునే క్రమంలోనే.. ప్రస్తుతం చైనా నియంత్రణలో ఉన్న జమ్మూ-కశ్మీర్ భాగాన్ని కూడా తిరిగి స్వాధీనం చేసుకోవాలని ఒమర్ అబ్దుల్లా కోరారు. ఇటీవల చైనాతో భారతదేశ సంబంధం కాస్త మెరుగుపడుతుందని మంత్రి జైశంకర్ వెల్లడించారు. చైనా గురించి, మాట్లాడుతూ? టిబెట్‌లో కైలాస పర్వత తీర్థయాత్ర మార్గం ప్రారంభంతో సహా అక్టోబర్ 2024 నుండి జరిగిన కొన్ని పరిణామాలు చైనా-భారత్ సంబంధాలను మెరుగుపరుస్తున్నాయని అన్నారు. "ప్రపంచంలో రెండు బిలియన్లకు పైగా జనాభా కలిగిన ఏకైక దేశాలుగా చైనాతో మాకు చాలా, చాలా ప్రత్యేకమైన సంబంధం ఉందనీ.. రెండు దేశాల ఆసక్తులను గౌరవించే, సున్నితత్వాలను గుర్తించే, ఇద్దరికీ ఉపయోగకరంగా ఉండే సంబంధాన్ని భారత్ కోరుకుంటుంది" అని అన్నారు. గత దశాబ్ద కాలంలో భారత్‌కు సరిహద్దు దేశాల వ్యవహారంలో ప్రతికూల పరిస్థితులే ఎదురయ్యాయి. మాల్దీవుల నుండి నేపాల్ వరకూ ఒక రకమైన సమస్య ఉంటే? శ్రీలంక, బంగ్లాదేశ్‌ల నుండీ మరో రకమైన ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఇక, పాకిస్తాన్, చైనాలు సందు దొరికితే భారత్ భూభాగాన్ని ఆక్రమించుకోడానికి సరంజామాలు రెడీ చేసుకుంటూనే ఉన్నాయి. ఆర్థికంగా భారత్ పరుగులు పెడుతుంటే? రక్షణ రంగంలో అభివృద్ధి సాధిస్తుంటే? ఇంకోవైపు నుండీ? చైనా సహాయంతో పాకిస్తాన్ రెచ్చిపోతూనే ఉంది. చైనా నుండి భారీగా ఆయుధాలు కొనుగోలు చేస్తూ భారత్‌నే ఛాలెంజ్ చేస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో భారత్ మాటలు చెప్పడాన్ని దాటి ఏదైనా చేయాలనే కామెంట్లు ఎప్పటి నుండో వినిపిస్తున్నాయి. మరి, భారత్ దీనికి పరిష్కారం ఎలా సాధిస్తుందో చూడాలి.

# రూ. 2 లక్షల కోట్ల పన్ను ఎగ్గొట్టిన ఇండియన్స్..

- మొదటి పేజీ తరువాయి

జీఎస్టీ ఎగవేత కేసుల సంఖ్య 86,711గా ఉందని.. వీటి మొత్తం విలువ రూ.6.79 లక్షల కోట్లకు పైగా ఉందని తెలిపారు మంత్రి. ఈ ఆర్థిక సంవత్సరంలో (జనవరి 2025 వరకు), నమోదైన ఎగవేత కేసుల సంఖ్య 25,397 కాగా.. మొత్తం విలువ రూ.1,94,938 కోట్లుగా ఉందని తెలిపారు మంత్రి. అదే సమయంలో, పన్ను ఎగవేత కేసులలో రూ.21,520 కోట్ల వాలంటరీ డిపాజిట్ అయ్యిందని తెలిపారు. 2024 - 25 ఆర్థిక సంవత్సరంలో మొత్తం ఐటీసీ మోసాల కేసులు 13,018 కాగా.. వీటి మొత్తం విలువ రూ.46,472 కోట్లుగా ఉందని తెలుస్తోంది. వీటిలో రూ.2,211 కోట్ల వాలంటరీ డిపాజిట్ జరిగిందని తెలిపారు మంత్రి పంకజ్ చౌదరి. జీఎస్టీ ఇన్వెస్టిగేషన్ వింగ్ డేటా ప్రకారం, 2023-24 ఆర్థిక సంవత్సరంలో, 20,582 ఎగవేత కేసులు నమోదు కాగా.. వీటి మొత్తం విలువ రూ.2.30 లక్షల కోట్లు అని తెలుస్తోంది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో జీఎస్టీ ఎగవేత విలువ రూ. 1.32 లక్షల కోట్లు కాగా.. 2021-22లో రూ. 73,238 కోట్లు, 2020-21లో రూ. 49,384 కోట్లు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో జీఎస్టీ పన్ను ఎగవేతలు నివారించడానికి కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు మంత్రి పంకజ్ చౌదరి.

# అధికారులు నన్ను ప్రశ్నలతో వేధించారు

- మొదటి పేజీ తరువాయి

తరలిస్తూ రన్యా రావు అరెస్టయిన విషయం తెలిసిందే. ఈ కేసుకు సంబంధించి బెంగళూరు కోర్టులో విచారణ జరిగింది. డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డీఆర్ఐ) అధికారులు కస్టడీలో తనను మాటలతో వేధించారని ఆమె కోర్టుకు తెలిపారు. తనను కొట్టలేదని, కానీ బెదిరించారని తెలిపారు. దీంతో తాను మానసికంగా వేదనకు గురయ్యానని చెప్పారు.

కస్టడీలో రన్యా రావును ఏ రకంగానూ వేధింపులకు గురి చేయలేదని దర్యాప్తు అధికారి కోర్టుకు తెలిపారు. తాము అడిగిన ప్రశ్నలకు ఆమె సమాధానం ఇవ్వడం లేదని, మౌనంగా ఉంటున్నారని చెప్పారు. ఆధారాలు చూపించి అడిగినా, సమాధానం రావడం లేదని తెలిపారు. రన్యా రావు కోర్టు వద్దకు రాగానే ఏం మాట్లాడాలో తన న్యాయవాదులు చెప్పారని, దర్యాప్తు ప్రక్రియను తాము రికార్డు చేశామని కోర్టుకు తెలిపారు.

మాటలతో వేధించిన అంశంపై మీ న్యాయవాదులు పిటిషన్ ఎందుకు వేయలేదని కోర్టు రన్యా రావును ప్రశ్నించింది.

దర్యాప్తుకు తాను సహకరిస్తున్నానని, కానీ గుర్తు తెలియని ప్రాంతానికి తీసుకువెళ్లి పేపర్లపై సంతకాలు చేయమని ఒత్తిడి చేస్తున్నారని రన్యా రావు వాపోయారు. భయపడాల్సిన అవసరం లేదని, ఏమైనా ఆందోళనలు ఉంటే మీ లాయర్లతో చెప్పి పిటిషన్ వేయవచ్చునని సూచించారు. విచారణ అనంతరం రన్యా రావుకు 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీని విధించారు.

# పుష్ప2 లాభాలపై.. హైకోర్టులో పిల్ దాఖలు

- మొదటి పేజీ తరువాయి

తెలంగాణ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్) దాఖలైంది.

న్యాయవాది నరసింహారావు ఈ పిల్ దాఖలు చేశారు. బెనిఫిట్ షోలు, టికెట్ ధరల పెంపు వల్ల.. పుష్ప2 మూవీకి భారీగా ఆదాయం వచ్చిందని.. ఆ డబ్బుని చిన్న చిత్రాల బడ్జెట్ రాయితీకి వినియోగించాలని పేర్కొన్నారు.

అలాగే, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం.. జానపద కళాకారుల సంక్షేమానికి (పింఛను కోసం) పుష్ప 2కు వచ్చిన లాభాలను కేటాయించాలని న్యాయవాది నరసింహారావు తెలిపారు. బెనిఫిట్ షో, టికెట్ ధరలు పెంపునకు హోంశాఖ ప్రత్యేక అనుమతివ్వడానికి గల కారణాలేంటో చెప్పలేదని న్యాయస్థానానికి వివరించారు.

దాంతో ఇప్పటికే బెనిఫిట్ షోలు, టికెట్ల వసూలు ముగిసింది కదా అని హైకోర్టు సీజే ప్రశ్నించారు. దానికి సమాధానంగా హోంశాఖ ప్రత్యేక ఉత్తర్వులు ఇవ్వడం వల్ల పుష్ప 2కి వచ్చిన లాభం గురించే, పిటీషన్ దాఖలు చేశామని న్యాయవాది వెల్లడించారు. అయితే, అందుకు తగిన సుప్రీంకోర్టు తీర్పు కాపీని సమర్పించాలని ఆదేశిస్తూ.. విచారణ 2 వారాలకు వాయిదా వేశారు హైకోర్టు సీజే.

# ఆ మాట మాత్రం అడగొద్దు

- మొదటి పేజీ తరువాయి

ఇతర పన్నులు తగ్గించాలని కోరవద్దని ఆయన పరిశ్రమ వర్గాలకు సూచించారు. అలా తగ్గిస్తే మరింత తగ్గించమని కోరతారని, ఇది మనుషుల తత్వమని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కాబట్టి పన్నులు తగ్గించాలని కోరవద్దని ఆయన అన్నారు. పేదల సంక్షేమం కోసం పథకాలను అమలు చేయడానికి ప్రభుత్వానికి నిధులు అవసరమని వ్యాఖ్యానించారు. పన్నులు తగ్గించాలని తాము ప్రయత్నిస్తున్నప్పటికీ సాధ్యం కావడం లేదని తెలిపారు. పన్నులు తగ్గిస్తే సంక్షేమ పథకాలు అందించడం ఇబ్బందికరంగా మారుతుందని అన్నారు. దేశంలో లాజిస్టిక్స్ ఖర్చు రెండేళ్లలో తొమ్మిది శాతానికి తగ్గుతుందని పరిశ్రమ వర్గాలకు మంత్రి హామీ ఇచ్చారు.

లాజిస్టిక్స్ ఖర్చు చైనాలో 8 శాతం కాగా, అమెరికా, ఐరోపా దేశాల్లో 12 శాతంగా

ఉందని తెలిపారు. మూలధన పెట్టుబడులను పెంచడం ద్వారా భవిష్యత్తులో దేశంలో మరిన్ని ఉద్యోగాలను సృష్టించవచ్చని వ్యాఖ్యానించారు. భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చడానికి దిగుమతులను తగ్గించి ఎగుమతులను పెంచాల్సి ఉందని ఆయన అన్నారు.

# దేశంలో మరో రాష్ట్రంలో లిక్కర్ స్కాం

- మొదటి పేజీ తరువాయి

పాత్రపై ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు విచారణకు రంగం సిద్ధం చేశారు. మాజీ సీఎం కుమారుడు చైతన్య లిక్కర్ స్కాంకు పాల్పడ్డాడని, దాదాపు రూ.2161 కోట్ల రూపాయల ఫ్రాడ్ చేశారని ఈడీ ఆరోపిస్తోంది. మొత్తం 4 వేల కోట్ల రూపాయల స్కాం జరిగినట్లు ఈడీ విచారణకు బయలుదేరారు. అందులో భాగంగా సోమవారం (మార్చి 10) దుర్గ్ జిల్లాలోని 14 స్థలలలో సోదాలకు దిగారు అధికారులు. మాజీ సీఎం భూపేష్ భగేల్, ఆయన కుమారుడు చైతన్యతో పాటు కీలక నేతల, అనుమానితుల ఇళ్లపై సోదాలకు దిగారు ఈడీ అధికారులు.

ఈడీ అధికారుల సోదాలపై మాజీ సీఎం కార్యాలయం ఎక్స్ లో ప్రకటన చేసింది. గత ఏడేండ్లుగా తప్పుడు కేసులు పెట్టాలని చేసిన ప్రయత్నాలు కోర్టులో నిలవలేదు. తాజాగా మాజీ సీఎం, ఇతర నాయకుల ఇళ్లపై సోదాలు దిగారని.. తప్పుడు కేసులతో కాంగ్రెస్ ను నిర్వీర్యం చేయాలని చూస్తే అది ఎప్పటికీ జరగదని ప్రకటనలో పేర్కొన్నారు. ఎక్సైజ్ శాఖ మాజీ మంత్రి కవాసి లక్మా అరెస్టుకు నెల రోజుల తర్వాత మాజీ సీఎం కుటుంబంపై ఈడీ రైడ్స్ కు దిగడం చర్చనీయంగా మారింది. లక్మాను జనవరిలో అరెస్టు చేశారు. భగేల్ తో పాటు ఆయన కుటుంబ సభ్యులు, ఆయన సన్నిహితులపై రైడ్స్ నిర్వహిస్తున్నామని, లిక్కర్ స్కాం జరిగినట్లు ఆధారాలు ఉన్నట్లు ఈడీ అధికారి ఒకరు తెలిపారు. రాష్ట్రంలో లిక్కర్ పాలసీ, సేకరణ విధానం సక్రమంగా లేదని, రెండు కంపెనీలు 2018లో హైకోర్టులో పిటిషన్ వేశాయి. దీంతో 2023లో ఈడీ విచారణ ప్రారంభించింది. ఈ వవ్యహారంలో 3 డిస్టిల్లరీ కంపెనీలు, ముగ్గురు డిస్టిబ్యూటర్లు, కొంతమంది ప్రభుత్వ అధికారుల మధ్య జరిగిన ఒప్పందంతో సుమారు రూ.3,800 కోట్లు ప్రభుత్వానికి కష్టం వాటిల్లిందని ఈడీ పేర్కొంది. అయితే ఇందులో మాజీ ముఖ్యమంత్రి భూపేంద్ర భగేల్ తనయుడు చైతన్య పాత్ర కీలకంగా ఉందని ఈడీ అధికారులు అనుమానిస్తున్నారు. అందులో భాగంగా ఇవాళ మాజీ సీఎం ఇళ్లు, సన్నిహితుల ఇళ్లలో సోదాలకు దిగారు.

# శ్రీ చైతన్య కళాశాలల్లో ఐటీ దాడులు

- మొదటి పేజీ తరువాయి

ఈ తనిఖీలు చేపట్టారు. విద్యార్థుల నుంచి నగదు రూపంలో ఫీజులు వసూలు చేసి పన్ను ఎగవేతకు పాల్పడినట్లు శ్రీ చైతన్య విద్యా సంస్థలపై అభియోగాలు ఉన్నాయి. మాదాపూర్‌లోని అయ్యప్ప సొసైటీలో ఉన్న శ్రీ చైతన్య కళాశాల ప్రధాన కార్యాలయంలో కార్పొరేట్ వ్యవహారాలు, విద్యార్థులకు సంబంధించిన లావాదేవీలు జరుగుతున్నాయని సమాచారం. ఇక్కడ సుమారు 20 మంది ఐటీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. సిబ్బంది సహకారంతో అధికారులు గతంలో ఐటీ శాఖకు సమర్పించిన రిటర్న్‌ను పరిశీలిస్తున్నారు. ఈ సోదాలు ఈరోజుతో పాటు రేపు కూడా కొనసాగే అవకాశం ఉంది. విద్యార్థుల నుంచి నిర్దేశించిన ఫీజులను ఆన్‌లైన్‌లో వసూలు చేయడానికి ఒక సాఫ్ట్‌వేర్‌ను, పన్ను ఎగవేతకు మరో సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగిస్తున్నట్లు ఐటీ అధికారులు అనుమానిస్తున్నారు. శ్రీ చైతన్య కళాశాలల్లో విద్యార్థుల నుంచి నగదు రూపంలోనే ఫీజులు వసూలు చేయాలని ఒత్తిడి తెస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. నగదు రూపంలో వసూలు చేసిన ఫీజులను ఐటీ రిటర్న్‌లో చూపకుండా పన్ను ఎగవేస్తున్నారని అనుమానిస్తున్నారు. శ్రీ చైతన్య విద్యా సంస్థలు ప్రతి సంవత్సరం విద్యార్థుల నుంచి ఫీజులు, పరీక్ష ఫీజులు, అడ్మిషన్ ఫీజుల రూపంలో వందల కోట్ల రూపాయలు వసూలు చేస్తున్నాయి. ఈ లావాదేవీలు ఎక్కువగా నగదు రూపంలోనే జరుగుతున్నాయని, దీని ద్వారా పన్ను ఎగవేసే అవకాశం ఉందని ఐటీ అధికారులు అనుమానిస్తున్నారు.

## అమరావతిలో భూకేటాయింపులు.. గత విధానాన్నే కొనసాగిస్తాం

- మొదటి పేజీ తరువాయి

లొకేషన్ మార్చామని తెలిపారు. మరో 16 సంస్థలకు కేటాయించిన భూముల లొకేషన్ మార్పు, విస్తరణపై నిర్ణయం తీసుకున్నామని మంత్రి నారాయణ వెల్లడించారు. 13 సంస్థలకు కేటాయించిన భూముల రద్దుకు నిర్ణయించామని అన్నారు. గత ప్రభుత్వం కక్ష సాధింపుతో రాజధాని విషయంలో మూడు ముక్కలాట ఆడిందని నారాయణ విమర్శించారు.

## ఏపీలో నామినేషన్లు దాఖలు చేసిన కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థులు

- మొదటి పేజీ తరువాయి

కావడంతో కూటమికి చెందిన మిగిలి నలుగురు అభ్యర్థులు ఈ మధ్యాహ్నం నామినేషన్లు వేశారు. టీడీపీ అభ్యర్థులు బీదా రవిచంద్ర, కావలి గ్రీష్మ, బీటీ నాయుడు, బీజేపీ అభ్యర్థి సోము వీర్రాజు అసెంబ్లీలో ఎన్నికల రిటర్నింగ్ అధికారికి తమ నామినేషన్ పత్రాలు సమర్పించారు. కాగా, ఏపీలో మార్చి 20న ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరగనుంది. అదే రోజు సాయంత్రం 5 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపడతారు.

## ఆ పరిస్థితులను అర్థం చేసుకుంటాం

- మొదటి పేజీ తరువాయి

ఆదేశాలే తనకు, తన కుటుంబానికి, పిఠాపురం నియోజకవర్గ టీడీపీ కార్యకర్తలకు శిరోధార్యమని అన్నారు. పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉంటామని వర్మ పేర్కొన్నారు.

రాజకీయాల్లో కొన్ని రకాల ఇబ్బందులు ఉంటాయని... నియోజకవర్గస్థాయిలోనే పదవుల పంపకం అంటే ఎంతో కష్టంతో కూడుకున్న పని అని, అదే రాష్ట్రస్థాయిలో పదవులు పంపకం చేయాలంటే ఎన్ని ఇబ్బందులు ఉంటాయో తనకు తెలుసని అన్నారు. ఆ పరిస్థితులను అర్థం చేసుకున్నానని తెలిపారు.

## పిఠాపురం పవన్ కల్యాణ్ అడ్డా... వర్మ వ్యవహారం టీడీపీ అంతర్గత అంశం

పెన్ పవర్ డెస్క్:పిఠాపురం టీడీపీ మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మకు ఎమ్మెల్సీ టికెట్ దక్కకపోవడం చర్చనీయాంశంగా మారిన నేపథ్యంలో, జనసేన పీఏసీ చైర్మన్, మంత్రి నాదెండ్ల మనోహర్ స్పందించారు. వర్మ గారు చాలా సీనియర్ రాజకీయవేత్త అని వెల్లడించారు. ఆయన కూడా సుదీర్ఘమైన రాజకీయ ప్రయాణం చేశారని, గతంలో ఎన్నో ఇబ్బందులు పడిన విషయం మనందరం చూశామని వివరించారు. అయితే, పదవులు ఎవరికి కేటాయిస్తారనేది ఆయా పార్టీల అధిష్ఠానాలు నిర్ణయం తీసుకుంటాయని నాదెండ్ల స్పష్టం చేశారు. వర్మ విషయం కూడా టీడీపీ అంతర్గత వ్యవహారమని పేర్కొన్నారు. గత ఎన్నికల్లో ఆయన పవన్ కల్యాణ్ కు ఎంతో సహకరించారని... ఆయనపై తమకు గౌరవం ఉందని, ఆయనకు సముచిత గౌరవం దక్కాలని కోరుకుంటున్నామని తెలిపారు.

పవన్ కల్యాణ్ కూడా... అవకాశం ఉంటే తాను పదవి తీసుకోకుండా ఇతరులకు పదవిని ఇచ్చే వ్యక్తి అని నాదెండ్ల కొనియాడారు.

ఇక పెండెం దొరబాబు ఇటీవల జనసేనలో చేరడంపై ఓ మీడియా ప్రతినిధి అడిగిన ప్రశ్నకు నాదెండ్ల ఆసక్తికర సమాధానం ఇచ్చారు. వర్మకు చెక్ పెట్టడానికే దొరబాబును పార్టీలోకి ఆహ్వానించారా? అని ఆ రిపోర్టర్ ప్రశ్నించగా... అలాంటిదేమీ లేదని నాదెండ్ల మనోహర్ బదులిచ్చారు.

"దొరబాబు గారు ఎన్నికల ముందే పార్టీలోకి వద్దామని అనుకున్నారు. కానీ కొన్ని కారణాల వల్ల రాలేకపోయారు. ఆయన మా కుటుంబంలో ఒకరిగా ఉండే వ్యక్తి... ఎంతో సౌమ్యుడు.... అటువంటి ఆలోచనలేవీ లేవు... చెక్ పెట్టాల్సినంత అవసరం ఏముంది? ఇది పవన్ కల్యాణ్ గారి నియోజకవర్గం... ఇక్కడ ఎవరికి చెక్ పెడతామండీ? కంప్లీట్ గా పిఠాపురం అనేది పవన్ కల్యాణ్ అడ్డా... ఇక దాని గురించి ఆలోచించాల్సిన అవసరంలేదు" అని నాదెండ్ల వివరించారు.

## ఈ అవకాశం ఇచ్చిన ప్రధాని మోదీకి హృదయపూర్వక కృతజ్ఞతలు: సోము వీర్రాజు

**ఏపీలో బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా సోము వీర్రాజుకు చాన్స్**

**ప్రజల సంక్షేమం కోసం, పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తామన్న వీర్రాజు**

**రాష్ట్రంలో బీజేపీ బలోపేతానికి పాటుపడతామని వెల్లడి**



ఏపీలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిగా సోము వీర్రాజు అవకాశం దక్కించుకున్నారు. కూటమి పొత్తులో భాగంగా తమకు లభించిన ఒక ఎమ్మెల్సీ స్థానానికి అభ్యర్థిగా బీజేపీ అధినాయకత్వం సోము వీర్రాజును ప్రకటించింది. ఈ నేపథ్యంలో, పార్టీ అధిష్ఠానానికి సోము వీర్రాజు ధన్యవాదాలు తెలిపారు. "ఏపీ శాసనమండలి ఎన్నికల కోసం నామినేషన్ వేసే అవకాశం కల్పించిన ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్రమంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, బీజేపీకి హృదయపూర్వక కృతజ్ఞతలు. ఏపీ ప్రజల సంక్షేమం కోసం, పార్టీ ఎదుగుదల కోసం అవిశ్రాంతంగా కృషి చేసేందుకు కట్టుబడి ఉంటాను. పార్టీ కేంద్ర నాయకత్వం మార్గదర్శనంలో ఏపీలో బీజేపీ బలోపేతానికి కృషిని కొనసాగిస్తాం" అని సోము వీర్రాజు వెల్లడించారు.

# గీత కులాలకు ఇచ్చిన హామీని నెరవేర్చిన కూటమి ప్రభుత్వం

**కొత్తపేట, పెన్ పవర్ మార్చ్ 10:** రాష్ట్ర కూటమి ప్రభుత్వం తమ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు గీత కులాలకు 10 శాతం మద్యం షాపులు కేటాయించింది. ఈ నిర్ణయం పట్ల గీత కుల నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గార్లకు కృతజ్ఞతలు తెలియజేశారు.రెండు రోజుల క్రితం నిర్వహించిన గీత కులాలకు సంబంధించిన లాటరీ విధానంలో షాపులు దక్కించుకున్న లబ్ధిదారులు ఆయా మండలాల్లో మద్యం షాపులు ఏర్పాటు చేసుకున్నారు. ఈ రోజు కొత్తపేట మండలం బోడిపాలెం సెంటర్ వద్ద గీతా కులాలకు దక్కిన వైన్స్ షాప్ మనోజ్ వైన్స్ పేరుతో ప్రారంభమైంది.ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ, ఈ షాపుల ద్వారా మా వృత్తికి నిలువలేకుండా పోయిన జీవనోపాధికి తిరిగి ఊపిరి లభించిందని.



ఇంతటి అవకాశాన్ని కల్పించిన ప్రభుత్వా నికి మద్దతుగా ఉంటాం అని వారు పేర్కొన్నారు.

పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు

# గ్రామల్లో ఏరులై పారుతున్న మద్యం

## నిమ్మకు నీరెత్తనట్టు వ్యవహరిస్తున్న అధికారులు

**సీతానగరం, పెన్ పవర్, మార్చి 10:** పట్టణాల్లో ఉండాల్సిన మద్యం దుకాణాలు పల్లెల్లో వీధికొకటి వెలుస్తున్నాయి, మద్యం నిర్వాహకులు విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు చేస్తున్నారు.సమయం సందర్భం లేకుండా సీతానగరం మండలంలోని మద్యం అమ్మకాలు జోరుగా సాగుతుండడంతో బెల్టుషాపులతో మద్యం ఏరులై పారుతోంది, నూతన ఎక్సైజ్ మద్యం పాలసీని తీసుకువచ్చి ఎమ్మార్పీ ధరలకే మద్యం విక్రయించేలా తీసుకోవాల్సిన ఎక్సైజ్ అధికారులు పట్టించుకోకపోవడంతో బెల్ట్ షాపు నిర్వాహకులకు హద్దు లేకుండా పోతుంది, మండలంలోని దాదాపుగా అన్ని గ్రామాల్లో ఒకటి నుంచి రెండు పైనే షాపులు అమ్మకాలు కొనసాగుతుందంటే ఎక్సైజ్ అధికారులు పట్టించుకోకపోవడం ఎక్సైజ్ అధికారుల పనితీరు ఎలా ఉందో అర్థం అవుతుంది, బెల్ట్ షాపులు 24 గంటలు మద్యం అందుబాటులో ఉంటుంది, గ్రామాల్లోని కూలీ పనులు చేసుకునే నిరుపేదలు బెల్ట్ షాపులకు అలవాటు పడి కూలీ పనులకు సైతం పోకుండా నిత్యం గ్రామాల్లో మద్యం మత్తులో ఉంటున్నారు, మద్యానికి బానిసైన కుటుంబాలు అప్పుల పాలై రోడ్డున పడుతున్నాయి. చేసిన కష్టమంతా తాగుడికే దార పోస్తున్నారు,



ముఖ్యంగా యువత మద్యానికి ఆకర్షితులవుతున్నారు, గ్రామల్లో ఎక్కువగా ప్రజల మధ్య అల్లర్లు గొడవ లు జరగడానికి మద్యం కారణమవుతుంది. మండలంలో ఉన్న మద్యం షాపుల వద్ద నుంచి మద్యం కోనుగోలు చేసి గ్రామాలకు తీసుకువెళ్లి ఒక మద్యం బాటిల్పై ఎంఆర్పీ రేటు కంటే రూ.50 వరకూ అదనంగా వసూలు చేస్తున్నారని గ్రామాలలోని ప్రజలు చెబుతున్నారు, గ్రామల్లో మద్యం అమ్మకాలు సిండికేట్గా మారడంతో బెల్టు షాపులు కొనసాగుతున్నా యి, మండలంలో ఈ దండ సంగతి తెలిసిన సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని అధికారులపై ప్రజలు మండిపడుతున్నారు, ఈ బెల్టు దందాపై ఉన్నత అధికారులు దృష్టి సారిస్తేనే ఈ దందాకు అడ్డు పడడమే కాకుండా ప్రజల ఆరోగ్యాలతో రక్షణ కల్పించిన వారవుతారనే ఉన్నత అధికారులను మండల ప్రజలు కోరుతున్నారు,

# మానవత్వం చాటుకున్న మంత్రి సుభాష్

**ఆలమూరు, పెన్ పవర్, మార్చి 10:** ఆలమూరు మండలంలోని గుమ్మిలేరు గ్రామంలో కాకినాడ – జొన్నాడ ఆర్ అండ్ బి రోడ్డుపై సోమవారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది.రామచంద్రపురం నుండి అమరావతి అసెంబ్లీకి బయలుదేరిన కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ రోడ్డు ప్రమాదంలో గాయపడిన మహిళను చూసి చలించిపోయారు.మంత్రి తన కాన్వాయ్ ని తక్షణమే నిలిపివేసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన స్థానికులు,పోలీస్ సిబ్బంది సహకారంతో ఆమెని మండపేట ప్రభుత్వ ఆసుపత్రికి కాన్వాయ్ లో తీసుకువెళ్లి అత్యవసర వైద్య సేవలు అందించాలని ఆసుపత్రి సిబ్బందికి



ఆదేశించారు.అనంతరం విజయవాడ అమరావతి అసెంబ్లీ సమావేశాలకు మంత్రి బయలుదేరారు.ఇది గమనించిన స్థానికులు ఆయనను అభినందించారు.

# వైఎస్ విగ్రహానికి తొలగించిన ముసుగు

పెన్ పవర్ EXCLUSIVE ఎఫెక్ట్

**వై రామవరం, పెన్ పవర్, మార్చి 10:** ఉభయగోదావరి జిల్లాల ఎం.ఎల్.సి గ్రాడ్యుయేట్ ఎన్నికల కారణంగా రాజకీయ నాయకుల విగ్రహాలకు వేసిన ముసుగులను సోమవారం తొలగించడం జరిగిందని ఈవో అండ్ పి ఆర్ డి శివకుమార్ తెలిపారు.

రాజశేఖరుని విగ్రహానికి తొలగని ముసుగు అనే శీర్షిక పెన్ పవర్ దినపత్రికలో సోమవారం వెలువడిన కథనంపై అధికారులు స్పందించి ముసుగును తొలగించడం జరిగిందని తెలిపారు. చవిటి దిబ్బల గ్రామం సెంటర్లో మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల కారణంగా, ఎన్నికల కోడ్ అమలులో భాగంగా ముసుగు వేయడం జరిగింది అని తెలిపారు. సోమవారం పెన్ పవర్ దినపత్రికలో విలువడిన కథనంపై స్పందించిన అధికారులు విగ్రహానికి వేసిన



ముసుగును తొలగించడం జరిగిందని ఈవో అండ్ పి ఆర్ డి శివకుమార్ తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి






-రాజుపాలెం ప్రధాన రహదారిపై మృతదేహంతో బంధువుల ఆందోళన.

**కిర్లంపూడి, పెన్ పవర్, మార్చి10:** రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన కిర్లంపూడి మండలం రాజుపాలెం ప్రధాన రహదారిపై ఆదివారం రాత్రి జరిగింది. దీనికి సంబంధించి కిర్లంపూడి పోలీసులు తెలిపిన వివరాలు కిర్లంపూడి మండలం చిల్లంగి గ్రామానికి చెందిన కొప్పన అప్పారావు (29) ఆదివారం రాత్రి తొమ్మిదిన్నర గంటల సమయంలో చిల్లంగి గ్రామంలో బయలుదేరి వీరవరం అత్తవారింటికి వెళ్తుండగా రాజుపాలెం ఏలేరు బ్రిడ్జ్ దిగువన లారీ డ్రైవర్ అతి వేగంగా, అజాగ్రత్తగా వెళ్లుచూ ఒక్కసారిగా సడన్ బ్రేక్ వేయడంతో ఆగివున్న లారిని బైక్ ఢీకొనే తలకి బలమైన గాయంతో కొప్పన అప్పారావు అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బంధువులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహంతో రహదారిపై టెంట్ వేసి, రోడ్డుపై బైఠాయించి ఆందోళన నిర్వహించారు. దీంతో స్వాములకోట ప్రత్తిపాడు ప్రధాన రహదారిలో రాకపోకలు స్తంభించాయి. విషయం తెలుసుకున్న జగ్గంపేట సి ఐ, వై.ఆర్. కె. శ్రీనివాస్, జగ్గంపేట ఎస్సై, టి రఘునాధరావు సంఘటనా స్థలానికి చేరుకుని ఆందోళనకారులతో చర్చలు నిర్వహించారు. అయినప్పటికి బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు ఆందోళన విరమించేది లేదని తేల్చి చెప్పారు. దీంతో విషయాన్ని పెద్దాపురం డిఎస్పి, శ్రీహరి రాజుకు వివరించడంతో సోమవారం ఉదయం సంఘ నాయకులు చేరుకుని ఆందోళన ఆందోళనకారులతో చర్చలు నిర్వహించారు. ఎట్టకేలకు ఆందోళన విరమించడంతో మృతదేహాన్ని శవ పంచనా నిమిత్తం ప్రత్తిపాడు సిహెచ్ సి తరలించి పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని బంధువులకు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు. మృతిడి బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ, బి. ఎన్. కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# పీజీఆర్ఎస్ కు 594 అర్జీలు





**కాకినాడ.పెన్ పవర్ మార్చి 10 :** ప్రతివారం ప్రజల నుంచి అందుతున్న వినతులకు అధిక ప్రాధాన్యతనిచ్చి సానుకూల దృక్పథంతో పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం(పీజీఆర్ఎస్) సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో జరిగింది. ఈ కార్యక్రమంలో జాయింట్ జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, హౌసింగ్ పీడీ ఎన్వీవీ. సత్యనారాయణబీ పాడా పి.డి శ్రీధర్, కేఎస్ఈజెడ్ ఎస్డీసీ కెవీ.రామలక్ష్మి, సీపీవో పీ.త్రినాథ్ ఇతర అధికారులతో కలిసి హాజరై, కాకినాడ జిల్లా చుట్టుపక్కల ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు, అర్జీలను స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం సమగ్రమైన, సంతృప్తికరమైన పరిష్కారాలు అందించాలని అధికారులను ఆదేశించారు. రెవిన్యూ, పింఛన్ల, బియ్యం కార్డు మంజూరు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, టిడ్కో గృహాలు, ఇళ్ల స్థలాలు, భూమి వివరాలు ఆన్ లైన్లో నమోదు, ఆక్రమణలు తొలిగింపు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుద్ధ్యం, సదరం సర్టిఫికేట్ మంజూరు వంటి అంశాలకు చెందిన మొత్తం 594 అర్జీలు అందాయి. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన వినతులు ఎప్పటికప్పుడు పురస్కారింబడాలన్నారు. ఈ వినతులకు అధిక ప్రాధాన్యతనిచ్చి సానుకూల దృక్పథంతో పరిష్కరానికి కృషి చేయాలన్నారు.

వివిధ శాఖల్లో నమోదైన అర్జీలపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి అర్జీదారుని సమస్యకు తగిన పరిష్కారం చూపాలని జాయింట్ కలెక్టర్ స్పష్టం చేశారు. అర్జీల వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలన్నారు జాయింట్ కలెక్టర్ తెలిపారు.కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు కలెక్టరేట్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

# పేకాట శిబిరంపై పోలీసులు దాడి..84 వేలు స్వాధీనం

**గోకవరం/కోరుకొండ పెన్ పవర్ మార్చి 10 :** కోరుకొండ పోలీసులు పేకాట శిబిరంపై దాడిచేసి పేకాట ఆడుతున్న పదిమందిని అదుపులోకి తీసుకున్నారు.ఈ దాడిపై కోరుకొండ ఎస్సై టి శ్యాంసుందర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ ఉత్తర్వుల మేరకు నార్త్ జోన్ డీఎస్పీ వై శ్రీకాంత్ ఆధ్వర్యంలో కోరుకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ వై సత్య కిషోర్ పర్యవేక్షణలో జిల్లా స్పెషల్ పార్టీ సహకారంతో కోరుకొండ ఎస్సై టి శ్యామ్ సుందర్ తన సిబ్బందితో గాదరాడ గ్రామ శివారు పేకాట ఆడుతున్న వారిపై దాడిచేసి పదిమంది వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారివద్ద నుండి 84,760 రూపాయల నగదు, 13 సెల్ ఫోన్లు, 5 బైకులు సీజ్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పరారైన పేకాట శిబిరం నిర్వాహకులు వల్లేపల్లి గోపి, గంగాధర్, చంటి అనే వ్యక్తులను త్వరలోనే అరెస్టు చేసి కోర్టులో హాజరు పరుస్తామని ఎస్సై అన్నారు.



మండలంలో వివిధ గ్రామాల పరిధిలో పేకాట ఆడుతున్న వారి సమాచారం ఇచ్చిన వారి ఆచూకీ గోప్యంగా ఉంచుతూ సమాచారం ఇచ్చిన వారికి తగిన పారితోషకం ఇవ్వబడునని ఎస్సై శ్యాంసుందర్ తెలిపారు.

# తాడేపల్లిగూడెంలో దాబా సంస్కృతి

## మాజీమంత్రి కొట్టు సత్యనారాయణ విమర్శ

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, మార్చి 10:** దాబా సంస్కృతి తాడేపల్లిగూడెంలో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రారంభమైందని మాజీ మంత్రి కొట్టు సత్యనారాయణ విమర్శించారు. సోమవారం తన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 12న విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు విడుదల చేయాలని యువత పోరు కార్యక్రమం పోస్టర్ ను ఆయన విడుదల చేశారు. యువతపోరు నిరసన జిల్లా కేంద్రాల్లో నిర్వహించబోతున్నామని తెలిపారు. రాజశేఖరరెడ్డి పేద పిల్లల చదువుల కోసం ఫీజు రీయంబర్స్మెంట్ పథకాన్ని ప్రవేశ పెట్టారని,


జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో విద్యా దీవెన, వసతి దీవెన ద్వారా పేద విద్యార్థుల చదువుకు ఇబ్బంది లేకుండా అందచేశారని వివరించారు. సుమారు 18000 కోట్లు 2024 డిసెంబర్ వరకు అందచేసామని చెప్పారు. మార్చిలో ఇవ్వాల్సిన నిధులు ఎలక్షన్ కోడ్ వల్ల ఆగిపోయిందని, నిధులు ఇవ్వకుండా విద్యార్థులను ఈ కూటమి ప్రభుత్వం మోసం చేసిందని విమర్శించారు. తల్లికి వందనం ఇంట్లో ఎంతమంది విద్యార్థులు ఉంటే ప్రతి ఒక్కరికి ఇస్తామని చెప్పి మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంట్లో



ఉన్న అందరికి ఇవ్వాలంటే 12000కోట్లు కావాల్సి ఉందని అయితే బడ్జెట్ లో మాత్రం 8000 కోట్లు మాత్రమే కేటాయింపులు చేశారని తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చి విద్యార్థుల జీవితాలను నాశనం చేసిందని వివరించారు.ఇంగ్లీషు మీడియం వస్తే పేద ప్రజలు బాగుపడిపోతారని

-4లో

# కంబాల శ్రీనివాస రావు సమక్షంలో బీజేపీలోకి భారీ చేరకలు




● రంపయర్రంపాలెం గ్రామంలో 200 కుటుంబాలు పార్టీలో చేరిక

**గోకవరం పెన్ పవర్ మార్చి10**: విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాస రావు సమక్షంలో భారతీయ జనతా పార్టీలోకి భారీ చేరికలు జరిగాయి. గోకవరం మండలంలో రంపయర్రంపాలెం గ్రామంలోని లక్ష్మీ నరసింహస్వామి ఆలయం సమీపంలోని మామిడితోట వద్ద యువ నాయకుడు ఉంగరాల మణిరత్నం ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి నిర్వహించిన కార్యక్రమానికి కంబాల శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయనకు గ్రామస్తులు, యువత బైక్ ర్యాలీతో, పూలు జల్లుతూ, తీన్మార్ డప్పులతో హారతులు పట్టి, ఘనస్వాగతం పలికారు. భారీ గజమాలతో సత్కరించారు. ముందుగా కంబాల శ్రీనివాసరావు రంప యర్రంపాలెం గ్రామ యువ నాయకుడు ఉంగరాల మణిరత్నంకి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. తరువాత 200 కుటుంబాలను పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ రాబోయే కాలంలో భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్లో ఒక బలమైన శక్తిగా ఎదుగుతుందన్నారు. రంపయర్రంపాలెం గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానన్నారు. ఎవరికి ఏ కష్టం వచ్చిన వారి కష్టాన్ని తీరుస్తానన్నారు. ఈ గ్రామం నుంచి మణిరత్నం లాంటి యువ నాయకుడు పార్టీలోకి రావడం శుభ పరిణామం అన్నారు. తనకు కుల, మతా, రాజకీయాలతో సంబంధం లేదని, ముందు మానవత్వమే ముఖ్యమన్నారు. కష్టం ఎక్కడుంటే అక్కడ కంబాల సహాయం తప్పక ఉంటుందన్నారు. పేద మహిళలకు ఆర్థికంగా ఎదిగేందుకు తోడ్పాటును అందిస్తానని కంబాల శ్రీనివాసరావు హామీ ఇచ్చారు.జగ్గంపేట, రాజానగరం, రంపచోడవరం మూడు నియోజవర్గల గ్రామాలలో తమ సేవా కార్యక్రమం విస్తృతంగా జరుగుతున్నాయన్నారు. ధర్మాన్ని నమ్ముకుని, మంచి పనులు చేస్తే, ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తుందన్నారు. రంపయర్రం పాలెం గ్రామస్తులు తనపై చూపించిన ఆదరభిమానాలకు వెలకట్టలేనివి అన్నారు. తాను ఏదో ఆశించి కార్యక్రమాలు నిర్వహించడం లేదని, ప్రజలకు సేవ చేయాలనే దృఢ సంకల్పంతో పనిచేస్తున్నన్నారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో మన దేశం సురక్షితంగా ఉండుదన్నారు. అనంతరం మణిరత్నం మాట్లాడుతూ కంబాల శ్రీనివాసరావు ప్రజలకు చేస్తున్న సేవా కార్యక్రమాలు, నాయకత్వ లక్షణాలు నచ్చి, పార్టీలో చేరడం జరిగిందన్నారు. కంబాల శ్రీనివాసరావు సారథ్యంలో భారతీయ జనతా పార్టీ మరింత బలోపేతం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు ఇనకోటి బాపన్న దొర, వరసాల ప్రసాద్, బత్తుల నానాజీ, దేశాల నరేష్, పసల గణేష్, కాళ్ళ బుజ్జి, కంబాల త్రిమూర్తులు, శేషు, అరిసేపు సూరి బాబు, దొర బాబు, కర్రీబండ వెంకటేశ్వరరావు, సుభద్ర, సత్యవతి, శ్రీరామ చంద్రమూర్తి, కందిగట్ల మూర్తి, అంబటి ప్రసాద్, మందపాటి సతీష్, కరణం కోటేశ్వరరావు, పెనుగంటి సురేష్, కార్యకర్తలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రీ భాయి పూలే 128 వ వర్ధంతి.



**మండపేట. పెన్ పవర్.మార్చి10**:జాతీయ బీసీ సంఘం ఆద్వర్యంలో సావిత్రి భాయి పూలే వర్ధంతిని పురస్కరించుకొని టౌన్ హాల్ ఎదుట ఉషాక్లినిక్ వద్ద ఆమె చిత్రపటానికి జాతీయ క్రమశిక్షణ చైర్మన్ కోనసత్యనారాయణ జిల్లా గౌరవ అద్యక్షులు వీరమల్లు శ్రీనువాస్ బీసీనాయకులతో కలిసి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారు మాట్లాడుతూ


మహిళలను అక్షరాస్యులను చేసేందుకు ఎంతో శ్రమించిన సావిత్రి భాయిపూలే జయంతిని రాష్ట్రవ్యాప్తంగా ప్రతిఏడాది మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రభుత్వం ప్రకటించి నిర్వహించేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేయాలని కోన కోరారు.భారత సమాజంలో చారిత్రాత్మక మార్పునకు ఆమె పునాది వేసారని అన్నారు. మహిళల విద్యకు ప్రాధాన్యం కల్పించి అణచి వేయబడిన వర్గాలకు న్యాయం అందించేందుకు ఆమె జీవితాన్ని అర్పించారని కొనియాడారు. లింగ వివక్ష కుల అసమానతలపై ఆమె చేసిన పోరాటం ప్రతి ఒక్కరకీ స్ఫూర్తి దాయకమని సావిత్రీ బాయి పూలే ఆశయాలను సాధించేందుకు అందరూ కృషి చేయాలని కోన కోరారు.ఈకార్యక్రమంలో జిల్లా గౌరవ అద్యక్షులు పెంకే గంగాధరం, నియోజకవర్గ అధ్యక్షులు విన్నకోట రాధాకృష్ణ ప్రసాద్,ప్రదానకార్యదర్శి తీగిరెడ్డి మహేష్,పంపన శ్రీనువాస్,మండల ప్రధానకార్యదర్శి ఒంపోలు పోలరాజు ,సందక వీరవెంకట సత్యనారాయణ, బీసీనాయకులు పాల్గొన్నారు.

# కుక్కల దాడిలో గాయపడ్డ జింక ..



**అడ్డతీగల, పెన్ పవర్, మార్చి10:** అడ్డతీగల మండలం ఎల్లవరం పంచాయతీ పాపంపేట గ్రామ శివారు ప్రాంతంలో నీటి కోసం కాలవద్దకు వచ్చిన, జింకన్ గ్రామ సింహాలు వేటాడి తీవ్రంగా గాయపరిచాయి ,గ్రామస్తులు సహాయంతో ఫారెస్ట్ అధికారులు అడ్డతీగల పశు వైద్యశాలకు తీసుకురావడం జరిగింది .గాయాలు తీవ్రంగా ఉండడంతో వైద్యులు సేవలందించి ,ఫారెస్ట్ ఉన్నత అధికారులు దృష్టికి తీసుకు వెళ్తామని ఫారెస్ట్ అధికారులు తెలిపారు. జింక నిండు గర్భిణీ అని గాయాలు తగ్గిన తర్వాత ఉన్నతాధికారుల ఆదేశాల మేరకుతిరిగి అడవిలో వదిలేయడం జరుగుతుందని తెలిపారు.

# శ్రీఅభయ ఆంజనేయస్వామి వారి విగ్రహా ప్రతిష్ట

**గోకవరం పెన్ పవర్ మార్చి 10 :** మండలంలోని గుమ్మళ్ళదొడ్డి గ్రామంలో జాతీయ రహదారి ప్రక్కన నూతనంగా నిర్మించిన ఆలయంలో సోమవారం శ్రీఅభయ ఆంజనేయస్వామి వారి విగ్రహప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.శనివారం విఘ్నేశ్వర పూజతో ప్రారంభమైన విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు ఆదివారం జలవాసం, క్షీరాబ్ది వాసం,ఫలదివాసం సోమవారం పూర్ణాహుతి కార్యక్రమాలు వేదపండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు.విగ్రహ ప్రతిష్ట అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమాలలో వేలాది భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# పురుగుల మందు త్రాగి వ్యక్తి మృతి.

**ఆత్రేయపురం పెన్ పవర్ మార్చి 10:**మనస్థాపనతో పురుగులు మందు త్రాగి మృతి చెందిన కౌలు రైతు మండలంలో వెలిచేరుగ్రామంలో పోసిం శెట్టి లక్ష్మణరావు 34 సం వివాహం అయి ఇద్దరు సంతానం. కౌలకు వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు .ఆర్థిక ఇబ్బందులతో చేసిన అప్పులు, తీరక మనస్థాపనతో వెలిచేరు గ్రామంలో పురుగుల మందు త్రాగి గా చికిత్స నిమిత్తం రాజమండ్రి స్మార్ట్ హాస్పిటల్ చికిత్స పొందుతూ సోమవారం చనిపోయియాడు. హాస్పిటల్ వారు ఇచ్చిన సమాచారం పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆత్రేయపురం ఎస్సై ఎస్.రాము తెలిపారు.

# వాడపల్లి వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

ఎమ్మెల్యే బండారు సత్యానందరావు




**ఆత్రేయపురం పెన్ పవర్ మార్చి 10:**కోనసీమ తిరుమల క్షేత్రంగా ప్రసిద్ధి చెందిన వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి దేవస్థానంలో సోమవారం పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో నిర్మించిన అన్నదానం కోసం పునఃప్రారంభించిన భవనాన్ని తాత్కాలిక అన్నదాన భవనంలో నిర్మించిన ఫ్లోరింగ్ ను అలాగే అదనపు గోశాలను ఎమ్మెల్యే ప్రారంభించారు.

ఆలయ సన్నిధిలో చేసే అభివృద్ధి పనులలో జాప్యం చేస్తే సహించేది లేదని ఎమ్మెల్యే హెచ్చరించారు.నెలాఖరు నాటికి పనులు పూర్తి చేయాలని దేవస్థానం అధికారులను,గుత్తేదారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ముదునూరి వెంకటరాజు ( గబ్బర్ సింగ్ ), కరుటూరి నరసింహారావు, కాయల జగన్నాధం, ఏపుగంటి వెంకటేశ్వరరావు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చింతలూరు నూకాంబికా అమ్మవారి దేవస్థానానికి భారీ విరాళం



**ఆలమూరు, పెన్ పవర్, మార్చి 10:**చింతలూరు శ్రీ నూకాంబికా అమ్మవారి దేవస్థానంలో జరుగుతున్న పడమటి రాజగోపుర నిర్మాణం తదితర అభివృద్ధి పనుల నిమిత్తం ఆలమూరుకు చెందిన సబ్బిశెట్టి వంశీయులు సోమవారం భారీ విరాళాన్ని అందించారు. సబ్బిశెట్టి తుకారాం జ్ఞాపకార్థం వారి కుమారులు నాగేశ్వరరావు, వీర వెంకట సత్యనారాయణ మూర్తి, రామసుబ్రహ్మణ్యంలు రూ. 1,00,116లను సోమవారం దేవస్థానం అధికారులకు అందజేశారు. అమ్మవారి దేవస్థానంలో జరుగుతున్న అభివృద్ధి పనుల నిమిత్తం భక్తులు విరివిగా విరాళాలు అందించి సహకరించాలని ఈ సందర్భంగా దేవస్థానం ఈవో ఉండవల్లి వీర్రాజు చౌదరి కోరారు. కార్యక్రమంలో వైట్ల గంగరాజు, గన్ని చిన్నబ్బు, చనుమోలు గణేష్, దేశాబత్తుల సత్యనారాయణ, దండంగి వెంకటేశులు,దంతమాల సారబ్బు, దేవస్థానం కార్యనిర్వాహక సిబ్బంది పాల్గొన్నారు.

# మారుమూల ప్రాంతాలకూ ఆదర్శ విద్యాసంస్థల సేవలు



**ఏపీ ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ బోర్డ్ డైరెక్టర్ కొత్త కొండబాబు**

**కొత్త కొండబాబు చేతుల మీదుగా స్కిల్ డెవలప్మెంట్ సర్టిఫికెట్లు అందజేత**

**గోకవరం పెన్ పవర్ మార్చి 10 :** మారుతున్న కాలానికి అనుగుణంగా ఎప్పటికప్పుడు ఫార్మసిస్టులు తన వృత్తిలో రాణించాలనే సదుద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినటివంటి కార్యక్రమంలో భాగంగా కొత్తపల్లి ఆదర్శలో లైఫ్ స్టైల్ సెక్టార్ స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమం ఎంతో దిగ్విజంగా కొనసాగుతూ ఉన్నది. ఫిబ్రవరి 4 న టిడిపి కాకినాడ జిల్లా అధ్యక్షులు చేతుల మీదుగా స్కేల్ డెవలప్మెంట్ కోర్సులను ప్రారంభించిన సంగతి అందరికీ విధితమే. మొదటి, రెండు బ్యాచ్ లు ఆదర్శ లో ట్రైనింగ్ నిర్వహించడం జరిగింది. మొదటి బ్యాచ్ తొంబై రెండు శాతం, రెండో బ్యాచ్ నూరుశాతం ట్రైనింగ్ లో ఉత్తీర్ణత సాధించడం జరిగిందిని ప్రిన్సిపాల్ డాక్టర్ త్రినాధరావు తెలియచేశారు.

ఉత్తీర్ణత సాధించిన వారికి ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ బోర్డ్ డైరెక్టర్ కొత్త కొండబాబు చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందించడం జరిగింది. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ ఆదర్శ విద్యాసంస్థల ద్వారా ఎంతోమంది విద్యార్థులు ఉన్నత ఆశయాలను సాధించడం జరిగిందని, ఏజెన్సీ ముఖద్వారమైన కొత్తపల్లి గ్రామం మారుమూల పల్లెలకు విద్యా కేంద్రంగా మారిందని అన్నారు. ఆదర్శ విద్యాసంస్థల చైర్మన్ కనకరాజు కృషితో సామాన్యులకు కూడా విద్యను అందుబాటులోకి వచ్చిందన్నారు. చైర్మన్ కనకరాజు మాట్లాడుతూ రిటైల్ ఫార్మసిస్టులు ఐదు సంవత్సరాలకు ఒకసారి తమ తమ సర్టిఫికెట్లను రెవెన్యూవల్ చేసుకోవాలని, ఎప్పటికప్పుడు ట్రైనింగ్ తో ఆధునిక ప్రపంచంతో పోటీ పడాలని పిలుపునిచ్చారు. సెక్రటరీ నాగమణి మాట్లాడుతూ రాష్ట్రంలో ఇటువంటి ట్రైనింగ్ ఇస్తున్న అతి తక్కువ కాలేజీల్లో ఆదర్శ కాలేజ్ అని, వైద్యరంగంలో ఫార్మసిస్ట్ ఆవశ్యకత ఎంతో ప్రధానమైనదని ఇటువంటి కార్యక్రమాల్లో ఫార్మసిస్టులు యొక్క నైపుణ్యత ను ఇంకా పెంచుకొని ఫార్మసిస్ట్ రంగానికి వన్నె తీసుకురావాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ పి ఓ సి సుజిని, ట్రైనర్ ప్రేమ్ కుమార్, కోఆర్డినేటర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# విధులు సక్రమంగా నిర్వహించాలి-తాహసిల్దార్ శ్రీనివాస్



**గంగవరం, పెన్ పవర్, మార్చి 10:**సచివాలయం సిబ్బంది విధులు సక్రమంగా నిర్వహించాలని తాసిల్దార్ సిహెచ్ శ్రీనివాసరావు సూచించారు. సోమవారం సాయంత్రం గంగవరం గ్రామ సచివాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు .ఈ సందర్భంగా ఆయన సచివాలయంలోని పలు రికార్డులను తనిఖీ చేశారు. సచివాలయంలో అన్ని రిజిస్టర్స్ సక్రమంగా నిర్వహించాలని సిబ్బంది ఫీల్డ్ వర్క్ కు వెళితే మూమెంట్ రిజిస్టర్ లో తప్పనిసరిగా నమోదు చేయాల న్నారు. సిబ్బంది ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైర్హాజర్ కాకూడదని సూచించారు. సచివాలయం సిబ్బంది ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రభుత్వం నిర్దేశించిన కాల పరిమితికీ అనుగుణంగా సేవలందించాలన్నారు. ఆయన వెంట సచివాలయం కార్యదర్శి కృష్ణ స్వామి, విఆర్ఓ వెంకన్న దొర, సెరికల్చర్ అసిస్టెంట్ రెహనా తదితరులు ఉన్నారు.

# ముద్రగడ గిరిబాబు నాయకత్వంలో వైసిపి బలోపేతానికి కృషి.



-ముద్రగడం కలిసిన శంఖవరం మండలం వైసిపి నాయకులు.



**కిర్లంపూడి, పెన్ పవర్ మార్చి 10:** మాజీ మంత్రి, సీనియర్ వైసీపీ నాయకులు ముద్రగడ పద్మనాభం ఆశీస్సులతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ గిరిబాబు నాయకత్వంలో ప్రత్తిపాడు నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషిచేయడమే కాకుండా, ముద్రగడ గిరిబాబును ఎమ్మెల్యేని చేసేంతవరకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని శంఖవరం మండలం వైసీపీ నాయకులు అన్నారు. శంఖవరం మండలం కత్తిపూడి గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు, మండల వైసిపి కన్వీనర్ నరాల శ్రీను, జిల్లా సమాచార హక్కు చట్టం అధ్యక్షులు గౌతు స్వామి, గౌతు వాసు ఆధ్వర్యంలో పలువురు వైసిపి నాయకులు కిర్లంపూడి ముద్రగడ నివాసంలో ముద్రగడతోపాటు ముద్రగడ గిరిబాబును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముద్రగడతోపాటు ముద్రగడ గిరిబాబు వారితో మాట్లాడుతూ నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషిచేయడమే కాకుండా, రానున్న ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రభుత్వ కుట్రలను గట్టిగా నిలదీసేందుకు ఈనెల 12న కాకినాడలో తలపెట్టిన యువత పోరు కార్యక్రమానికి భారీగా తరలి రావాలని వారు కోరారు. ఈ సందర్భంగా కత్తిపూడి గ్రామానికి వైసిపి నాయకులు,కార్యకర్తలు గిరిబాబు ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గౌతు ఆనంద్, బొమ్మిడి జయబాబు, గౌతు శ్రీను, కుక్కాస్వామి, బొమ్మిడి రాజా, పాఠంశెట్టి శ్రీను, కంబాల శివ, గౌతు బాలరాజు, కర్రి బాబి, నాని,గాబు కరుణ,వంకలపూడి వీరబాబు, గౌతు వీరు, బొమ్మడి మహేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# తాడేపల్లిగూడెంలో దాబా సంస్కృతి

- 3 పేజి తరువాయి

ఆనాడు ఈ కూటమి నాయకులు ఇంగ్లీష మీడియంను వ్యతిరేకించారని చెప్పారు. గత ప్రభుత్వం17 మెడికల్ కాలేజీలు ఒకేసారి మంజూరు చేసి, 5 మెడికల్ కాలేజీలు ప్రారంభం కూడా అయిపోయాయని, మిగిలినవి నిర్మాణంలో ఉన్నాయని ఇది ఒక రికార్డని ఆనందం వ్యక్తం చేశారు. మెడికల్ సీట్లు మాకు అక్కర్లేదని కూటమి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాసిందని ఇది దుర్మార్గమైన చర్య అని అన్నారు. ఈ ప్రభుత్వం వచ్చాక విచ్చలవిడిగా మద్యం, జూదం పెరిగిపోయాయని తెలిపారు. ఒక పక్క మట్టి దోపిడీ చేస్తున్నారని, కొత్తగా తాడేపల్లిగూడెంలో దాబా సంస్కృతి మొదలైందని , అక్కడే మద్యం కూడా అమ్ముతారని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు, జనసేన నాయకులు వీటిని వాటాలు వేసుకుని నిర్వహిస్తారని తెలిపారు.

## “యువత పోరు “విజయవంతం చేయండి..

- మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి.



**అనపర్తి,పెన్ పవర్, మార్చి 10** ఈనెల 12వ తేదీన వై యస్ ఆర్ సిపి ఆధ్వర్యంలలో తలపెట్టిన యువత పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అనపర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు. సోమవారం అనపర్తి పార్టీ కార్యాలయంలో యువత పోరు పోస్టర్ ను ఆయన ఆవిష్కరించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు, నిరుద్యోగులు పక్షాన నిలుస్తూ చంద్రబాబు సర్కారుపై నిరసనగళం వ్యక్తం చేయడానికి మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్సిపి అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి యువత పోరు కార్యక్రమానికి పిలుపునిచ్చారన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిల పరిపాలనలో ఫీజు రియంబర్స్మెంట్ ద్వారా రాష్ట్రంలో లక్షలాది విద్యార్థులు లబ్ధి పొందారని తిరిగి కూటమి ప్రభుత్వం వచ్చాక ఈ 9 నెలలుగా ఉన్న వసతి దీవెన, ఫీజు రియంబర్స్మెంట్ పథకాలకు 4600 కోట్లు బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో కూటమి నాయకులు చెప్పిన హామీ నిరుద్యోగ భృతి 3000 రూపాయలు అర్హులైన అందరికీ అమలు చేయాలని, కొత్త మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ ప్రయత్నాలను కూటమి ప్రభుత్వం ఉపసంహరించుకోవాలనన్నారు. పేద విద్యార్థులకు వైద్య విద్యను అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేస్తూ ఈనెల 12వ తేదీ 9:30 రాజమండ్రి లోని తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలోకలెక్టర్ కు వైఎస్ఆర్సిపి నాయకులు వినతి పత్రం ఇవ్వనున్నట్లుచెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు విద్యార్థులు తల్లిదండ్రులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనాలని డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఆప్షన్స్ సభ్యులు లంక చంద్రన్న, అనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సబ్బెళ్ళ కృష్ణారెడ్డి, రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ సత్తి రామకృష్ణారెడ్డి, అనపర్తి పట్టణ వైఎస్ఆర్సిపి కన్వీనర్ నల్లమిల్లి మురళీ మోహన బాలకృష్ణారెడ్డి బిక్కవోలు మండల పార్టీ కన్వీనర్ పోతుల ప్రసాదరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిద్ర మత్తులో ఉన్న కూటమి ప్రభుత్వానికి కళ్ళు తెరిపించాలి.

- ఈ నెల 12న కాకినాడలో తలపెట్టిన యువత పోరును జయప్రదం చేయాలి.
- ప్రత్తిపాడు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు పిలుపు.



కిర్లంపూడి,పెన్ పవర్,మార్చ్ 10: నిద్ర మత్తులో ఉన్న కూటమి ప్రభుత్వానికి కళ్ళు తెరిపించాలంటే ఈనెల 12 న కాకినాడలో తలపెట్టిన యువత పోరు కార్యక్రమం విజయవంతం చేయాలని ప్రత్తిపాడు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రమైన కిర్లంపూడి ముద్రగడ స్వగృహంలో యువత పోరు పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముద్రగడ గిరిబాబు మాట్లాడుతూ పేద వర్గాల పిల్లల చదువులకు అడుగడుగునా అడ్డుతగులుతూ వారి భవిష్యత్తును అంధకారంలో ముంచాలని చూస్తున్న కూటమి ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నిరుపేద వర్గాల పిల్లలను కూలీలుగా మార్చేందుకు కూటమి ప్రభుత్వం కుట్ర పన్నుతుందన్నారు. ప్రభుత్వ కుట్రలకు వ్యతిరేకంగా పోరాడితేనే పేద కుటుంబాలకు భవిష్యత్తు ఉంటుందన్నారు. బూటకపు మాటలతో,తప్పుడు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం పది నెలలు దాటుతున్న ఫీజు రియంబర్స్మెంట్ గాని, నిరుద్యోగ భృతి గాని, తల్లికి వందనం కానీ ఇవ్వకుండా ప్రజల్ని మోసం చేసిందన్నారు. ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వకుండా పేదల పిల్లలను గేదెలను కాచుకోమంటారా అని కూటమి నాయకులను గిరిబాబు ప్రశ్నించారు. పేద ప్రజల భవిష్యత్తు కోసం అద్భుతమైన కార్యక్రమాలు అమలు చేసిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దీన్ని చూస్తూ ఊరుకోదన్నారు. ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీసేందుకు ఈనెల 12 న కాకినాడలో తలపెట్టిన యువత పోరు కార్యక్రమానికి విద్యార్థులు,నిరుద్యోగులు, విద్యార్థుల తల్లిదండ్రులు భారీ సంఖ్యలో పాల్గొని,నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ముద్రగడ గిరిబాబు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు నియోజకవర్గానికి చెందిన పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా సీనియర్ జర్నలిస్ట్ వెంకట్రావు పుట్టినరోజు వేడుకలు

దివ్యాంగ విద్యార్థులకు ఆట వస్తువులు, స్టేషనరీ పంపిణీ.



**ఆలమూరు,పెన్ పవర్,మార్చి 10:**మండల కేంద్రమైన ఆలమూరు గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయులు గట్టి వెంకట్రావు 75వ పుట్టినరోజు వేడుకలను సోమవారం భవిత దివ్యాంగుల పాఠశాల నందు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన కేక్ కట్ చేసి విద్యార్థులకు అందజేయగా విద్యార్థులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన గతంలో వామపక్ష పత్రికలైన ప్రజాశక్తి,విశాలాంధ్ర వంటి పత్రికలలో ఆలమూరు నియోజకవర్గం ఇన్చార్జిగా, కపిలేశ్వరపురం, మండపేట, ఆలమూరు వంటి మండలాలలో పనిచేశారు. 1999 నుండి 2024 వరకు సీనియర్ పాత్రికేయునిగా కొనసాగుతూ సుమారు 25 సంవత్సరాల పాటు ప్రజలకు ఎన్నో సేవలు అందించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య రీత్యా విశ్రాంతి తీసుకుంటున్నారు.అనంతరం దివ్యాంగ విద్యార్థులకు ఆట వస్తువులు, స్టేషనరీ సామాగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన శ్రేయోభిలాషి,అభిమాని ఎం రమాదేవి, సిపిఐ నాయకులు కే రామకృష్ణ,కే పూర్ణ రెడ్డి, ఉపాధ్యాయులు సత్య కిరణ్, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# పిఠాపురం సభను విజయవంతం చేయాలి -సువర్ణ రాజు





**గోపాలపురం, పెన్ పవర్, మార్చి 10.** పిఠాపురం లో జరిగే జనసేన పార్టీ 12వ ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని జనసేన పార్టీ గోపాలపురం నియోజకవర్గ ఇన్చార్జ్ దొడ్డిగర్ల సువర్ణ రాజు పిలుపునిచ్చారు. ఆ పార్టీ మండల శాఖ సమావేశం సోమవారం సాయంత్రం జరిగింది. మండల పార్టీ అధ్యక్షుడు పోల్నాటి రాజేంద్ర అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా సువర్ణ రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజసేవే ధ్యేయంగా భావించి మన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ జనసేన పార్టీని స్థాపించారన్నారు. ఆయన ఆశయ సాధన కోసం మనమంతా కృషి చేయాలి అన్నారు. చాలా ఏళ్లు తర్వాత పిఠాపురంలో పార్టీ ఆవిర్భావ సభను 30 ఎకరాల ప్రాంగణంలో నిర్వహిస్తున్నామన్నారు. ఈ సమావేశానికి నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుండి జనసేన వీర సైనికులు మహిళలు అధిక సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు. ప్రతి మండలానికి రెండు బస్సులు ఏర్పాటు చేశామన్నారు. ఉదయం ఏడు గంటలకి అందరూ సమాయత్తమై దేవరపల్లి లోని డైమండ్ పార్క్ వద్దకు చేరుకోవాలన్నారు. గోపాలపురం తో పాటు పోలవరం, చింతలపూడి నియోజకవర్గాలకు చెందిన జనసేన నాయకులు సైతం దేవరపల్లి చేరుకోవడం జరుగుతుందన్నారు. ఇక్కడ అల్పాహారం అనంతరం అంతా కలిసి పిఠాపురం ర్యాలీగా వెళ్లడం జరుగుతుందన్నారు. జనసేన నాయకులు ఆయా గ్రామాల్లోని కార్యకర్తలను చైతన్యం చేసి సమావేశానికి తరలి వచ్చేలా చూడాలని కోరారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎక్కడ చూసినా మన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పేరే వినిపిస్తున్నది అన్నారు. నీతిగా నిజాయితీగా వ్యవహరిస్తూ రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారు. అటువంటి మహోన్నతమైన వ్యక్తికి మనమంతా తోడుగా నిలవాలన్నారు. అనంతరం పిఠాపురం కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు మద్దాల కాశీ విశ్వనాథ సనారి, రామ లీలాదర్, పోసిన గణపతి, ప్రగడ రాంబాబు, గంధ్రోతు ఉమామహేశ్వరరావు, షేక్ బద్రి, శివ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా తాళ్లూరు వెంకటేశ్వరుని తిరునాళ్లు







**జగ్గంపేట(గండేపల్లి), పెన్ పవర్, మార్చి 10:** గండేపల్లి మండలం తాళ్ళూరు గ్రామంలోని ఎన్నో ఏళ్ల చరిత్ర కలిగిన జియ్యన్నమఠంలో వెలసిన శ్రీ వెంకటేశ్వరస్వామి తిరునాళ్లు సోమవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. స్వామి వారిని దర్శించుకునేందుకు భారీ సంఖ్యలో వివిధ ప్రాంతాల నుంచి భక్తులు హాజరయ్యారు. ముందుగా గజేంద్రపుష్కరిణిలో స్నానాలు ఆచరించి క్యూలైన్లలో నిలుచుని స్వామి వారిని దర్శించుకున్నారు. జాతీయ రహదారి నుంచి ఆలయం వరకు దారి పొడవున పలు స్వచ్ఛంద సంస్థలు, గ్రామస్తులు, యువత భక్తులకు మంచినీరు, మజ్జిగ, చిన్నపిల్లలకు పాలు పంపిణీ చేశారు. ఆలయం వద్ద భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ ఈవో ఉనమట్ల రాజేష్, ఆలయ కమిటీ చైర్మన్ దాపర్తి సీతారామయ్య ఆధ్వర్యంలో విస్తృత ఏర్పాట్లు చేశారు. తోపులాటలు జరగకుండా క్యూలైన్లు, గజేంద్రపుష్కరిణిలో ప్రమాదాలు జరగకుండా గజ ఈతగాళ్లను నియమించడం, ఆలయంలో ప్రతీ చోట వలంటీర్లను ఉంచారు. అలాగే జగ్గంపేట సీఐ వైఆర్ కె శ్రీనివాస్, గండేపల్లి ఎస్ఐ యువి శివనాగబాబు ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించి ఎటువంటి ఘర్షణలకు చోటుచేసుకోకుండా చర్యలు తీసుకున్నారు. ఈసందర్భంగా స్వామి వారిని టీడీపీ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్, జనసేన పార్టీ జగ్గంపేట నియోజకవర్గ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్, మాజీ మంత్రి, వైసీపీ ఇన్చార్జి తోట నరసింహం, మాజీ ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు తదితర ప్రముఖులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం బయట పామాయిల్ తోటలో భక్తులకు భారీ అన్నదానం ఏర్పాటు చేశారు. సాయంత్రం స్వామివారిని గ్రామంలో ఊరేగించారు.

## దేశ పురోగాభివృద్ధిలో యువత పాత్ర ఎంతో కీలకం...

రుడా ఛైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి..



**పెన్ పవర్, మార్చి 10:**ఇంజనీరింగ్ చేయాలని ఊరుకులు...మెడికల్ కాలేజీలో చేరాలని పరుగులు పెట్టకుండా...ఫిజికల్ ఎడ్యుకేషన్ చేయాలనే ఆలోచన తో ముందుకు వచ్చిన ప్రతీ ఒక్కరికీ ప్రత్యేక అభినందనలు అని రాజమహేంద్రవరం అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ ఛైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి పేర్కొన్నారు.కాకినాడ జిల్లా పెదపూడి మండలం గొల్లమామిడాడలోని డిఆర్కేరెడ్డి ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాలలో ఈరోజు జరిగిన ఫ్రెషర్స్ డే సెలబ్రేషన్స్ లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఫిజికల్ ఎడ్యుకేషన్ లో చేరడం వల్ల సంపూర్ణమైన ఆరోగ్యాన్ని పొందవచ్చని అన్నారు. ఒక దేశం బాగుపడాలంటే అక్కడి యువత ఆరోగ్యవంతంగా ఉండాలన్నారు. ఆరోగ్యపరంగా మనం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు అన్నీ మన జీవనశైలిలో వస్తున్న మార్పులు కారణమన్నారు. గొల్లలమామిడా ఎడ్యుకేషనల్ సొసైటీ గౌర వ అధ్యక్షుడు డిఆర్కేరెడ్డి మాట్లాడుతూ... యువత ఆరోగ్యంగా ఉన్నప్పుడే దేశం పురోగాభివృద్ధి చెందుతుందన్నారు. తమ ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల ద్వారా ఆదర్శవంతమైన వ్యాయామ ఉపాధ్యాయులను సమాజానికి అందించాలన్నదే తమ కోరిక అని డిఆర్కేరెడ్డి పేర్కొన్నారు. ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సబ్బెళ్ల శివన్నారాయణరెడ్డి సభాధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో డిఎల్ రెడ్డి డిగ్రీకళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి.శ్రీనివాసరెడ్డి,డిఎస్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ పి.త్రివేణి లతో పాటు ఆయా కళాశాలల అధ్యాపక బృందం,ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

ఫ్రెషర్స్ డే సంధ్భంగా విద్యార్థినీ,విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.

# గాలికుంటు వ్యాధి టీకాలు



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, మార్చి 10:**మండలంలోని నందమూరు, ఆరుళ్ళ గ్రామాల్లో సోమవారం గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు, లేగ దూడలకు బ్రూసెల్లోసిస్ టీకాల వేశారు. జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ మురళీకృష్ణ ఈ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువులకు సకాలంలో నట్టల నివారణ మందు, వ్యాధి నిరోధక టీకాలు పశువులకు సకాలంలో వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 600 పశువులకు ఉచితంగా టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి డాక్టర్ వి.సునీల్ కుమార్,పశువైద్య సిబ్బంది కే.వి. సత్యనారాయణ, పి.సువర్ణరాజు,వెంకటేష్, ప్రకాష్, పోసిబాబు,మహేష్ పాల్గొన్నారు.

## లోకోస్ యాప్‌పై శిక్షణ



**ఆలమూరు, పెన్ పవర్, మార్చి 10:**డ్వాక్రా మహిళల పూర్తి సమాచారం నిక్షిప్తం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నేషనల్ రూరల్ లైవ్‌లీహుడ్ మిషన్ (ఎన్ఆర్ఎల్ఎం) పథకంలో భాగంగా రూపొందించిన లోకోస్ యాప్‌పై సోమవారం యానిమేటర్లకు శిక్షణ జరిగింది. స్థానిక స్త్రీశక్తి భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఏపీఎం ఎం.ధనరాజు ఎంఎస్ఏ ఎం,నవీన్ కుమార్ సుదీర్ఘకంగా శిక్షణను ఇచ్చారు. మండలంలో ప్రస్తుతం ఉన్న 1918 డ్వాక్రా సంఘాల వివరాలను పూర్తిస్థాయిలో లోకోస్ యాప్‌లో నిక్షిప్తం చేయాలన్నారు, అందులో భాగంగా మండల, గ్రామ డ్వాక్రా సంఘాల్లోని సభ్యులు, సభ్యుల వ్యక్తిగత వివరాలతో పాటు బ్యాంకింగ్ ఆర్థిక లావాదేవీలపై వివరాలు సేకరించి యాప్‌లో నమోదు చేయాలన్నారు. ఈనెలాఖరు నాటికి ఖచ్చితంగా ప్రతి డ్వాక్రా సంఘ సభ్యురాలికి సంబంధించి పూర్తిస్థాయి సమాచారాన్ని సేకరించి లోకోస్ యాప్‌లో నమోదు చేయాలని వారు సూచించారు. దీనివల్ల భవిష్యత్‌లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సంక్షేమ పథకాలు నేరుగా డ్వాక్రా మహిళలకు అందించే వీలు కలుగుతుందన్నారు.ఈసందర్భంగా యాప్ లోని అంశాలను ప్రొజెక్టర్ ద్వారా స్క్రీన్ పై యానిమేటర్లకు తెలియ జేశారు.

## కరగపాడు లో నేడు యాగశాల ప్రవేశం



**గోపాలపురం, పెన్ పవర్, మార్చి 10.** మండలంలోని కరగ పాడు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ అభయ ఆంజనేయస్వామి, గణపతి, జాంబవంతుడు విగ్రహాల ప్రతిష్ట మహెూత్సవ కార్యక్రమం సోమవారం ఘనంగా ప్రారంభమైంది. ఈనెల 10 నుండి 15వ తేదీ వరకు ఈ కార్యక్రమం జరగనుంది. సోమవారం ఉదయం 8:30 గంటలకు దీక్ష దంపతులచే విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనం, రక్షబంధనం, పంచ గవ్యప్రాసనము, రుత్విక్ వరుణులు, దీక్షాధారణ, గోపూజ ,యాగశాల ప్రవేశం, అఖండ దీపారాధన, ధ్వజారోహణము, అంకురార్పణ, నవగ్రహ శతుష్ప్రష్ఠి, యోగిని, క్షేత్రపాలక వాస్తు మండపారాధనలు, నీరాజనం, మంత్రపుష్పములు సాయంత్రం నాలుగు గంటల నుండి అగ్ని ప్రతిష్ట, ప్రధాన సర్వతోభద్ర మండపారాధన, ప్రధాన కలసారాధన, మూలమంత్ర జన సహిత, శ్రీ గణపతి, జాంబవంత, ఆంజనేయ స్వామి మూల మంత్ర హెూమములు, జలాధివాసములు, క్షీరాధివాసములు, నీరాజనం, మంత్రపుష్పములు, వేద స్వస్తి తీర్థ ప్రసాద వితరణ వంటి కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, ఉత్సవ కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నాటు సారా జోలికి వెళ్లొద్దు





## ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ సుర్జీత్ సింగ్

**గంగవరం, పెన్ పవర్, మార్చి 10:**నాణ్యతలేని నాటు సారా త్రాగడం వల్ల తీవ్ర అనారోగ్యాలకు గురికావడం తప్పదని నాటు సారా జోలికి ఎవరు వెళ్ళ వద్దని అనకాపల్లి ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ సుర్జిత్ సింగ్ ,అల్లూరి సీతారామ జిల్లా ఎక్సైజ్ సూపర్డెంట్ సుధీర్ సూచించారు. సోమవారం మండలంలోని పాత రామవరం లో నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా రంపచోడవరం ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ అధ్యక్షతన జరిగిన అవగాహన సదస్సుకు వారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాటు సారా తయారీ విక్రయాలు చట్టరీత్య నేరమని, నాటు సారా తయారీదారులు వ్యాపారులు తమ జీవనోపాధి కోసం ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలన్నారు. నవోదయం కార్యక్రమాల ద్వారా చేపట్టే చర్యలను కళాజాత ద్వారా వివరించారు. ఈ కళాజాతలో నాటు సారా వాడకం వల్ల కలిగే దుష్పరిణామాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పార్వతి ,గంగవరం ఎడిషనల్ ఎస్సై రాంబాబు ,ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## గీత కులాలకు కేటాయించిన బ్రాందీ షాపు ప్రారంభం.




**ఆలమూరు, పెన్ పవర్, మార్చి 10:**కూటమి ప్రభుత్వం తమ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు గీత కులాలకు 10 శాతం మద్యం షాపులు కేటాయించిందని మండల కూటమి నాయకులు కొనియాడారు. మండలంలోని నర్సిపూడి గ్రామంలో ఇటీవల నిర్వహించిన గీత కులాలకు సంబంధించిన లాటరీ విధానంలో షాపును దక్కించుకున్న లబ్ధిదారుడు గుత్తుల శ్రీనివాస్ మద్యం షాపును ఏర్పాటు చేసుకున్నారు.సోమవారం గ్రామంలో గీత కులాలకు దక్కిన వైన్ షాప్ ను దేవి వైన్స్ పేరుతో మండల కూటమి నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా గీత కార్మికులు మాట్లాడుతూ ఈ షాపుల ద్వారా మా వృత్తికి నిలువలేకుండా పోయిన జీవనోపాధికి తిరిగి ఊపిరి లభించిందని,ఇంతటి అవకాశాన్ని కల్పించిన ప్రభుత్వానికి మద్దతుగా ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సలాది నాగేశ్వరరావు,వంటిపల్లి సతీష్, ఈదల సత్తిబాబు, వక్కపట్ల లక్ష్మణా రావు,తాడి శ్రీనివాస్ రెడ్డి, కేతా శ్రీను,కాసా సాగర్, చెలబోయిన శ్రీనివాసు, దంగేటి బాపనయ్య, కాలా జయరాజు,కేతా రాంబాబు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బీసీఓబిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులుగా వీరబ్రహ్మం నియమాకం



**ఆలమూరు, పెన్ పవర్, మార్చి 10:**రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గా గుత్తుల వీరబ్రహ్మం ఎన్నికయ్యారు. దీంతో ఆలమూరు మండల బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులు బంతు లోకేష్,వనుం లక్ష్మణరావు, వాసా దుర్గాప్రసాద్, వైవివి రమణ, వాకా గోవిందరాజు, పివి రమణమూర్తి, దాసరి సుబ్రహ్మణ్యం, వడ్లమూరి రవీశ్వర్, ఉడత వెంకటేశ్వరరావు, వి.వంశీ తోపాటు పలువురు బీసీ ఉద్యోగులు అభినందనలు తెలియజేశారు.

## కన్నుల పండుగగా కనకదుర్గ అమ్మవారి ఉత్సవాలు







**గోపాలపురం, పెన్ పవర్, మార్చి 10.** మండలంలోనినందిగూడెం గ్రామ శివారులో వెలసిన శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయ వార్షిక మహెూత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. సోమవారం భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదర స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక పూజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అక్కడ ఉన్న కనకదుర్గమ్మ, పెద్దింట్లమ్మ అమ్మవార్లను దర్శించుకుని మొక్కుబడులు చెల్లించుకున్నారు. అమ్మవార్లకు ధూప దీప లతో నైవేద్యాలు సమర్పించారు. ఆలయ ప్రాంగణంలో ఆహార పదార్థాలను తయారు చేసుకుని ఆరగించారు. భక్తుల సౌకర్యార్థం చలువ పందిళ్ళు, త్రాగునీరు వంటి వసతులను కమిటీ సభ్యులు ఏర్పాటు చేశారు. ఆలయ ప్రాంగణం దుకాణాల సముదాయం తో నిండిపోయింది. అమ్మ వార్లదర్శనం అనంతరం భక్తులు దుకాణాల వద్ద తినుబండారాలు, ఆటల, విలాస వస్తువులు కొనుగోలు చేసుకుని సాయంత్రం సమయంలో తిరుగు ముఖం పట్టారు.

## తడికలు కూడా వదలరా?

### అర్ధరాత్రి వెదురు తడికలు మాయం చేయటానికి స్కెచ్





**కుక్కునూరు,పెన్ పవర్,మార్చి 10** :మండలంలోని బర్లమడుగు గ్రామం నుంచి 42 వెదురు తడికలను ఫారెస్టు సిబ్బంది ట్రాక్టర్లో వేసుకుని కొండపల్లిలోని ఫారెస్ట్ హౌస్ వద్దకు తరలించారు.వచ్చినదే ఆలస్యం.సందు చూసి మాయం చేయడానికి స్కెచ్ వేశారు.ఆదివారం అర్ధరాత్రి గుట్టు చప్పుడు కాకుండా ఓ వ్యక్తి తడికలు మాయం చేస్తుండడంతో గ్రామస్తులు గమనించారు.వెంటనే సంబంధిత అధికారికి తెలియపరచగా సిబ్బందిని పంపారు.చేసేదేముంది మాయమైన తడికలు మళ్లీ ఫారెస్ట్ హౌస్ కి వచ్చాయి.అయితే సిబ్బంది హస్తాలు ఉన్నాయా అనే విషయం పై అధికారులు ఆరా తీస్తున్నారు.

## రెండు రోజులుగా సేవలు అందించని బిఎస్ఎన్ఎల్



**వై రామవరం, పెన్ పవర్, మార్చ్ 10** : గత రెండు రోజులుగా బిఎస్ఎన్ఎల్ సెల్ టవర్ నుండి వినియోగదారులకు సేవలు అందడం లేదని ఆరోపిస్తున్నారు.

వినియోగదారులు తెలిపిన వివరాల ప్రకారం ఆది, సోమవారాలు బిఎస్ఎన్ఎల్ టవర్ల నుండి సిగ్నల్స్ అందకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. త్రీజీ సేవలో ఉన్న సెల్ ఫోన్ లకు, 4జి సేవల అందుబాటులో ఉంటున్నాయని, అప్ గ్రేడ్ చేయించారని, కానీ సేవలు వినియోగదారులకు అందడం లేదని ఆరోపిస్తున్నారు. ఇకనైనా బిఎస్ఎన్ఎల్ అధికారులు స్పందించి వెంటనే వినియోగదారులకు సేవలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## శివాలయాన్ని అభివృద్ధి చేయాలి



ఘనంగా అన్నసంతర్పణ



**గంగవరం, పెన్ పవర్, మార్చి 10:**సుమారు 50 సంవత్సరాలు చరిత్ర కలిగన గంగవరం మండలం కుసుము రాయి శివాలయాన్ని అభివృద్ధి చేయాలని ఆలయ అభివృద్ధి కమిటీ ,గ్రామస్తులు ,భక్తులు కోరుచున్నారు. మహాశివరాత్రి వేడుకలు ముగింపును పురస్కరించుకొని సోమవారం కుసుమరాయి శివాలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సుమారు 500 మంది స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోసు రామకృష్ణ సునీత ,అనిల్, గణేష్ ,సత్తిబాబు ,బాలయ్య, అభివృద్ధి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పి -4 సర్వే వేగవంతం చేయండి-ఎంపీడీవో



**అల్లవరం, పెన్ పవర్, మార్చ్ 10:**ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన పి–సర్వే జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు మండలంలో ముమ్మరంగా నిర్వహిస్తున్నారు.సోమవారం ఉదయం నుండి ఎంపీడీవో బి కృష్ణమోహన్ పలు గ్రామాల్లో పర్యటించి సర్వే గురించి ప్రజలకు అవగాహన కల్పించి సిబ్బందిపై సర్వేపై సూచనలు చేశారు ఈ సర్వే మండలంలో 19560 కుటుంబాల వివరాలు నమోదు ఈనెల 18 నాటికి పూర్తి చేయాల్సి ఉన్నందున సచివాలయం సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. అదేవిధంగా సెక్రటరీలు వారికి అన్ని విధాన సహకరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి. కృష్ణమోహన్.కార్యదర్శులు రాజమోహన్, శ్రీనివాస్ సిబ్బంది అర్జున్, శైలజ,సుబ్రహ్మణ్యం లవ రాజు తదితరులు పాల్గొన్నారు

## భీమోలులోఘనంగా దానయ్య గోగులమ్మ ల ఉత్సవాలు





**గోపాలపురం, పెన్ పవర్, మార్చి 10.** మండలంలోని బీమోలు గ్రామ శివారులో గుడ్డిగూడెం వెళ్లే రహదారి ప్రక్కన ఉన్న శ్రీ దానయ్య గోగులమ్మ అమ్మవార్ల వార్షిక మహెూత్సవం సోమవారం ఘనంగా జరిగాయి. ప్రతి ఏటా మార్చి నెలలో ఏకాదశి రోజు జరిగే ఈ ఉత్సవాలను పురస్కరించుకొని ఉత్సవ కమిటీ సభ్యులు ఆలయాన్ని రంగులు విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఉదయం నుండి భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి స్వామి, అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. పురోహితుల వేదమంత్రాల ఉచ్చరణల మధ్య శాస్త్రోక్తంగా పూజలు జరిగాయి.ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన కోలాటం నృత్యం చూపరులను ఆకట్టుకుంది. అనంతరం జరిగిన భారీ అన్న సమారాధన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని అన్న ప్రసాదం స్వీకరించారు.

## ఘనంగా వాసవి మాత ఆలయ12వ వార్షికోత్సవ వేడుకలు...





**కిర్లంపూడి, పెన్ పవర్,** మండల కేంద్రమైన కిర్లంపూడి గ్రామంలో వేంచేసియున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో 12వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ వార్షికోత్సవ వేడుకలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు గత కొన్ని రోజులుగా ఆలయ అభివృద్ధి కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. 12వ వార్షికోత్సవం సందర్భంగా ఆలయంలో 12 లక్షల లలిత సహస్రనామ పారాయణ చేసేందుకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో వివిధ ప్రచార మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించారు. దీంతో మూడు జిల్లాల నలుమూలల నుండి మహిళలు, భక్త బృందాలు భారీ సంఖ్యలో ఉదయం కిర్లంపూడి వాసవి మాత ఆలయానికి చేరుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు మురళి శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి వివిధ పుష్పాలతో అలంకరించి వేద పండితులచే అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి సామూహిక లలితా పారాయణ 12 లక్షల లలితా సహస్రనామ పారాయణ చేశారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.అనంతరం ఆలయ కమిటీ వారు ఏర్పాటుచేసిన అన్న ప్రసాదములు స్వీకరించారు. ఆలయ కమిటీ, సభ్యులు, వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకున్నారు.

# కుంభమేళా లా జన సేన ఆవిర్భావ దినోత్సవం.

- వేలాది గా తరలి రావాలి.
- సన్నాహక సమావేశం లో లీలా కృష్ణ.




**మండపేట. పెన్ పవర్.మార్చ్ 10:**ఇటీవల యుపి లో జరిగిన మహా కుంభ మేళా ను తలపించేలా పిఠాపురం లో ఈ నెల 14 న నిర్వహించే జన సేన ఆవిర్భావ దినోత్సవం కు తరలి రావాలని మండపేట నియోజకవర్గం జనసేన ఇన్చార్జ్ వేగుళ్ల లీలా కృష్ణ పేర్కొన్నారు.

మార్చి 14న జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ సభ నిర్వహణపై మండపేట నియోజకవర్గ జనసేన సన్నాహక సమావేశం మండపేట శ్రీ సూర్య కన్వెన్షన్ హాలులో సోమవారం జరిగింది. నియోజకవర్గ నలుమూలల పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు తరలి వచ్చారు. ఈ సమావేశానికి మండపేట నియోజకవర్గ జనసేనపార్టీ ఇంచార్జ్ వేగుళ్ళ లీలాకృష్ణ అధ్యక్షత వహించారు. ముఖ్య అధితులుగా అమలాపురం పార్లమెంట్ నియోజకవర్గాల సమన్వయకర్త బండారు శ్రీనివాస్ , సభ కార్యాచరణ నియోజకవర్గ సమన్వయకర్తలు గంగారపు రాందాస్ చౌదరి , తాడి మోహన్ కుమార్ పాల్గొన్నారు. తొలుత లీలకృష్ణ వారికి శాలువా కప్పి, పూలమాలలు సత్కరించారు. అనంతరం హలో మండపేట, ఛలో పిఠాపురం ఆవిర్భావ దినోత్సవ సభ పోస్టర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా లీలాకృష్ణ మాట్లాడుతూ మార్చి 14న వేలాదిగా తరలిరావాలని కోరారు . ముఖ్యంగా మండపేట నియోజకవర్గంలో ప్రతి గ్రామం నుంచి పెద్ద ఎత్తున హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఆవిర్భావ సభకు మండపేట నుంచి వెళ్లేలా బస్ లు ఏర్పాటు చేశామన్నారు. వచ్చిన వారు ఎవరికి ఏ ఇబ్బందులు కలగకుండా భోజన సదుపాయాలు కూడా ఏర్పాటు చేశామన్నారు. ప్రతి గ్రామంలో ఉన్న జనసేన నాయకులు సమావేశాలు ఏర్పాటు చేసుకొవాలని దిశానిర్దేశం చేశారు. ఆవిర్భావ సభలో పబ్లిసిటీ అండ్ డెకరేషన్ కమిటీ సభ్యులుగా తనకు బాధ్యతలు అప్పగించారని తెలియజేశారు. అక్కడ ఏర్పాటు అనునిత్యం పర్యవేక్షిస్తున్నామని చెప్పారు. ఈ సభ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. మరో కుంభమేళను తలపించేలా పిఠాపురంలో సభ జరుగబోతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ పేరు, పేరున ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండపేట టౌన్ అధ్యక్షులు నామాల చంద్రరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి సరాకుల అబ్బులు, కార్యదర్శి కొమ్మిశెట్టి సూరిబాబు, సంయుక్త కార్యదర్శి దాలపర్తి శ్రీనివాస్, మండపేట మండల అధ్యక్షులు కుంచె దుర్గాప్రసాద్, కపిలేశ్వరపురం మండల అధ్యక్షులు తుట్టుపు నాగరాజు, రాయవరం మండల అధ్యక్షులు వల్లూరి సత్యప్రసాద్ జనసేన నాయకులు, వీరమహిళలు, అభిమానులు పాల్గొన్నారు.

## చెత్త నుండి సంపద సృష్టి పనులు వేగవతం



**ఆలమూరు, పెన్ పవర్, మార్చి 10:**చెత్త నుండి సంపద సృష్టి పనులు వేగవంతం చేశామని ఇన్చార్జి డిఎల్పిఓ, ఎంపీడీవో ఐ.రాజు అన్నారు. మండలంలోని చొప్పెల్ల గ్రామ పంచాయతీ పరిధిలో ఇంటింటికీ చెత్త సేకరణపై సోమవారం ఆయన ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిబ్బందికి చెత్త నుండి సంపద తయారీపై ఇప్పటికే శిక్షణ కార్యక్రమం నిర్వహించామన్నారు. అలాగే తడి చెత్త, పొడి చెత్త సేకరించే విధానాన్ని మండలంలో గల ప్రజలకు క్షేత్రస్థాయిలో అవగాహన కూడా కల్పించడం జరిగిందన్నారు. అలాగే సేకరించిన చెత్త నుండి సంపద ఏ విధంగా తయారు చేయలనే అంశంపై ప్రత్యేక శిక్షణ మండల పరిధి అన్ని గ్రామాల పంచాయతీల సిబ్బందికి ఇచ్చామన్నారు. దీనిని వలన గ్రామంలో పరిశుభ్రతతో పాటు పంచాయతీలకు ఆదాయం కూడా సమకూరుతుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వెంకటరెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

## పట్టణ సుందరికరణకు ప్రాధాన్యత...

చైర్ పర్సన్ రాణి.



**మండపేట. పెన్ పవర్. మార్చి 10 :**పట్టణ సుందరీకరణ కు ప్రాధాన్యత ఇస్తున్నట్లు చైర్ పర్సన్ పతి వాడ నూక దుర్గా రాణి పేర్కొన్నారు. సోమవారం పలు వార్డుల్లో పర్యటించారు. వార్డు కౌన్సిలర్ జోన్నపల్లి విజయలక్ష్మి , వార్డు ఇంచార్జ్ కడియాల గోవిందరాజు మున్సిపల్ కమీషనర్ టి.వి.రంగారావు లు మెప్మా ఆర్.పి లతో కలిసి అవగాహన ప్రచారం నిర్వహించారు. 24వ వార్డు సైదిల్ పేట వద్ద దుర్గమ్మ ఆలయం వీధి, సంఘంపుంత రోడ్డు వద్ద గల వీధులలోని ప్రజలకు తడి పొడి చెత్తను వేర్వేరుగా చేసి పారిశుద్ధ్య సిబ్బందికి అందించాలని కోరారు. అనంతరం టి.వి.రంగారావు ఇంటి పన్నులు, ఖాళీ స్ధలం పన్నులు, కుళాయి పన్నులు వసూళ్ళకు సంబంధించిన టీముల సూపర్ వైజర్లతో సమీక్ష నిర్వహించారు. శానిటరీ ఇన్స్పెక్టర్ ఎం. సత్తిరాజు., మెప్మా సి ఎం ఎం సుజాత రెవిన్యూ ఆఫీసర్ జె.వి.యస్.శాస్త్రి., డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె. శ్రీనివాస్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ శ్రీ రమ్య అసిస్టెంట్ ఇంజనీర్లు డి. పవన్ కుమార్, బి.ఆంజనేయులు ఆర్.ఐలు అందే శ్రీనివాస్,ఉప్పల శ్రీనివాసరావు, సీనియర్ జూనియర్ అసిస్టెంట్ లు (సూపర్ వైజర్లు) ఆర్.పి లు వార్డు సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఉత్సవాలలో జబర్దస్త్ టీం హవా



**జీలుగుమిల్లి, పెన్ పవర్, మార్చి 10:** జీలుగుమిల్లిలో వేంచేసియున్న శ్రీ జగదాంబ అమ్మవారి 68వ వార్షికోత్సవ ఉత్సవాల లు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు పోలవరం ఎమ్మెల్యే సిరి బాలరాజు తెలిపారు. ఆదివారం రాత్రి జబర్దస్త్ టీం టీవీ ఆర్టిస్ట్ సే కామెడీ షో ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా పోలవరం అభివృద్ధి ప్రదాత కరాటం రాంబాబు ,ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్, ప్రధాన కార్యదర్శి కరాటం సాయి, పోలవరం డిఎస్పి ఎం వెంకటేశ్వరరావు, తోపాటు జబర్దస్త్ టీం హైపర్ ఆది, ఆటో రాంప్రసాద్, బుల్లెట్ భాస్కర్, చిల్లర నరేష్, పైమా, డి డాన్సర్ మణికంత ,తేజస్వి పాల్గొన్నారు. ఉత్సవాలలో సుమారు లక్షమంది హాజరైనట్లు సమాచారం. ఈ ఉత్సవాలలో జబర్దస్త్ టీం స్క్రిప్టు ,పంచులతో ప్రేక్షకులకు విశేషంగా ఆకట్టుకున్నారు. అనంతరం జబర్దస్త్ టీం ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్రీ జగదాంబ ఆలయ కమిటీ చైర్మన్ చిరి వెంకటేశ్వరరావు, కమిటీ సభ్యులు బొంతు వెంకటేశ్వరరావు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### హోప్ ఐలాండ్

## అభివృద్ధికి ప్రణాళికను సిద్ధం చేయాలి

జిల్లా కలెక్టర్ షాన్ మోహన్

**కాకినాడ.పెన్ పవర్ మార్చి 10 :**హోప్ హైలాండ్ లో ఎకో టూరిజంని అభివృద్ధి చేసేందుకు అవసరమైన ప్రణాళికను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులు ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ షణ్మోహన్..జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్, జిల్లా అటవీ శాఖ అధికారి ఎ.రవీంద్రనాథ్ రెడ్డి, పోర్టు అధికారి కెప్టెన్ ధర్మశాస్త, అటవీ, పర్యాటక, మత్స్య, మెరైన్ పోలీస్ శాఖల అధికారులతో కలిసి హోప్ ఐలాండ్ లో పర్యటించారు. కాకినాడ సముద్ర తీరంలో ఉన్న రాష్ట్ర ప్రత్యేక రక్షణ దళం కార్యాలయం నుంచి హోప్ ఐలాండ్ కు చేరుకుని అక్కడి ప్రదేశాలను పరిశీలించారు. ఎకో టూరిజంని అభివృద్ధికి అనువుగా ఉన్న పరిస్థితులు, హోప్ హైలాండ్ పరిధి, మడ అడవులు, వన్యప్రాణుల సంరక్షణ, సందర్శకులకు బోటింగ్ సౌకర్యం ఇతర అంశాలను జిల్లా కలెక్టర్ షణ్మోహన్..ఆయా శాఖల అధికారులతో ఈ సందర్భంగా చర్చించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హోప్ ఐలాండ్ ప్రాంతాన్ని పర్యాటక రంగానికి కేంద్రంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన ప్రణాళికలను సిద్ధం చేయాలన్నారు. ఇందుకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు.ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా మత్స్యశాఖ అధికారి కె. కరుణాకర్ బాబు, ఫారెస్ట్ రేంజ్ అధికారి ఎస్ఎస్ఆర్.వరప్రసాద్, సెక్షన్ అధికారి ఎం. నాగార్జున, అసిస్టెంట్ టూరిజం అధికారి వి. త్రిమూర్తులు, వాటర్ ఫ్లీట్ అసిస్టెంట్ మేనేజర్ గంగా బాబు, పోర్ట్ సీఐ పీ.సునీల్ కుమార్, మెరైన్ ఎస్సై పీ.సురేష్ ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణం.





**కిర్లంపూడి,పెన్ పవర్, మార్చి10:** మండల కేంద్రమైన కిర్లంపూడిలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి సప్తమ వార్షిక కళ్యాణ మహోత్సవం సోమవారం రాత్రి అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామివారి కల్యాణాన్ని పురస్కరించుకుని స్వామివారికి అర్చన, నిత్య హెూమం, బలిహరణ,నీరాజన మంత్రపుష్మములు, తీర్థప్రసాద వితరణ వంటి కార్యక్రమాలు నిర్వహించారు. జగపతినగరం మాజీ సర్పంచ్, ఆలయ నిర్మాణ కమిటీ అధ్యక్షుడు పెంటకోట నాగబాబు శ్రీమతి సత్యవేణి దంపతులు పీటలపై కూర్చున్న ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు గోవర్ధనం శ్రీధర్, గోవర్ధనం చైతన్య లు వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా స్వామి వారి కళ్యాణం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కిర్లంపూడి చిల్లంగి, కిర్లంపూడి, జగపతినగరం, గ్రామానికి చెందిన అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని కళ్యాణాన్ని తిలకించడమే కాకుండా, స్వామివారి తీర్థ ప్రసాదములు స్వీకరించారు.

## పౌష్టికాహారం తోనే సంపూర్ణ ఆరోగ్యం



స్వామి పరిజ్ఞేయానందజీ మహా రాజ్



**సీతానగరం, పెన్ పవర్, మార్చి :10:**రాజమహేంద్రవరం రామకృష్ణ మిషన్ కేంద్రం ఇన్ఫోసిస్ ఫౌండేషన్ వారి ఆర్థిక సహాయంతో నిర్వహించే మాత శిశు సంరక్షణ పథకంలో భాగంగా సీతానగరం మండలంలోకస్తూర్బా గాంధీ ఆశ్రమంలో సోమవారం నాడు

ప్రత్యేక మెడికల్ క్యాంప్ నిర్వహించారు, ఈ క్యాంపులో 168 మంది గర్భిణీ లు మరియు 112 మంది 0-3 సం"లు వయస్సు గల పిల్లలకు డాక్టర్. ఏ వేణు మాధవి, డాక్టర్.ఎస్ మణికంత, డాక్టర్. ఏవీకే చైతన్య, వైద్య పరీక్షలు నిర్వహించారు, ఉచితంగా మందులు పంపిణీ మరియు పౌష్టిక ఆహారం కిడ్స్ పంపిణీ గర్భిణి బాలింతలకు పౌష్టికాహారం కిడ్స్ నువ్వులు ఉండలు ఆర్గానిక్ బెల్లం వేరుశనగ గుళ్ళు చిక్కి డ్రైఫ్రూట్స్ లడ్డూలు తదితర పౌష్టిక ఆహారాన్ని అందజేశారు,

ఈ సందర్భంగా స్వామి పరిజ్ఞేయానందజీ మహారాజ్ మాట్లాడుతూగర్భిణీ స్త్రీలు ప్రతినిత్యం పౌష్టికాహారం తీసుకుని వైద్య సలహాలు పాటించడం ద్వారా పుట్టబోయే బిడ్డ తల్లి ఆరోగ్యవంతంగా ఉంటారని అన్నారు. అనంతరం గర్భిణీలు తీసుకోవలసిన జాగ్రత్తలు , పౌష్టికాహారం ప్రసవాల ప్రాముఖ్యత , ప్రభుత్వం ద్వారా కలిగే ప్రయోజనాలను తెలిపారు ఈ కార్యక్రమంలో స్వామి ప్రజ్ఞానాధానందజీ మహారాజ్, కస్తూర్బా గాంధీ ఆశ్రమ ప్రతినిధి కుమారి సుశీల, శ్రీ రామారావు, డాక్టర్ రమేష్ బాబు , మెడికల్ క్యాంపు కో ఆర్డినేటర్. కానుమోను శ్రీనివాస్ వైద్యులు ఏఎన్ఎంలు ఆశ కార్యకర్తలు, రామకృష్ణ మిషన్ సిబ్బంది వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు,

## ఇద్దరు నిందితులు అరెస్టు

## ఆరున్నర లక్షలకు పైగా విలువైన సొత్తు స్వాధీనం

**కాకినాడ.పెన్ పవర్ మార్చి 10 :**ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి వారు మూడు పోలీస్ స్టేషన్ల పరిధిలో దొంగిలించిన 78 గ్రాముల బంగారు ఆభరణాలు, ఒక హీరో సిడి డీలక్స్ మోటార్ సైకిల్తో పాటు సుమారు ఆరున్నర లక్షలు విలువ చేసే చోరీ సొత్తును కాకినాడ ఇంద్రపాలెం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఈ చోరీకి సంబంధించిన ఘటనపై కాకినాడ డిఎస్పి మనీష్ దేవరాజ్ పాటిల్ సోమవారం ఇంద్రపాలెం పోలీస్ స్టేషన్లో విలేకరులతో సమావేశం నిర్వహించి సంబదిత వివరాలను వెల్లడించారు.కాకినాడ రూరల్ తూరంగి సత్య దేవ నగర్ ప్రాంతానికి చెందిన గంపల సతీష్, కిర్లంపూడి మండలం బూరుగుపూడి గ్రామానికి చెందిన పట్టెం వరప్రసాద్ అనే ఇద్దరు అనుమానితుల్ని అదుపులో తీసుకొని విచారించగా వారు ఇంద్రపాలెం పోలీస్ స్టేషన్లో రెండు దొంగతనాలు కేసుల్లోనూ, కరప, కాకినాడ ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్లో జరిగిన దొంగతనం కేసుల్లో నిందితులుగా ఉన్నట్టు వెల్లడైందన్నారు. వీరిని కాకినాడ రూరల్ పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న బంగారు గొలుసు దొంగతనాలు, మెడలో బంగారు గొలుసులను దొంగిలించే వారిని పట్టుకునే చర్యలో భాగంగా చేస్తున్న తనిఖీల్లో సోమవారం ఉదయం కాకినాడ రూరల్ మండలంలోని ఇంద్రపాలెం గ్రామంలో ఉన్న ముసలమ్మ తల్లి గుడికి సమీపంలో ఇంద్రపాలెం ఎస్సై ఎం వీరబాబు వారి సిబ్బంది సహకారంతో వీరిని పట్టుకున్నామన్నారు.వారిని అదుపులో తీసుకొని పలు ప్రశ్నలు సంధించగా జరిగిన విషయాలను వారు చేసిన దొంగతనాలను బహిర్గత పరిచారని కాకినాడ డీఎస్పీ మనీష్ దేవరాజ్ పాటిల్ చెప్పారు. నిందితులు గంపల సతీష్, పట్టెం వరప్రసాద్లను కోర్టులో హాజరు పరచగా వారికి రిమాండ్ విధించినట్లు డిఎస్పి వెల్లడించారు.విలేకరుల సమావేశంలో కాకినాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ డిఎస్ చైతన్యకృష్ణ, కాకినాడ క్రైమ్ సీఐ వి కృష్ణ, ఇంద్రపాలెం ఎస్సై ఎం వీరబాబు, ఏఎస్ఐలు గోవిందు, పుల్లయ్య, పీసీలు తదితరులు పాల్గొన్నారు.

## సెక్టార్ సమావేశాలకు హాజరు కాని అంగన్వాడీలు

ఉసూరుమంటూ వెనుదిరిగిన ఐసీడీఎస్ అధికారులు



**ఆలమూరు, పెన్ పవర్, మార్చి 10:** రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీలు తలపెట్టిన చలో విజయవాడ కార్యక్రమాన్ని భగ్నం చేసేందుకు ప్రభుత్వం చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. సీఐటీయూ పిలుపు మేరకు అంగన్వాడీలు తలపెట్టిన దర్నాను నిలువరించేందుకు ఐసీడీఎస్శాఖ సోమవారం మండల కేంద్రాల్లో సెక్టార్ సమావేశాలు ఏర్పాటు చేసింది, అయితే ఈసమావేశాలకు ఒక అంగన్వాడీ కార్యకర్త కూడా హాజరు కాలేదు, అలాగే అంగన్వాడీ సహాయకులు కేంద్రాలను తెరవకుండా మూకుమ్మడి సెలవును ప్రకటించారు. దీంతో జిల్లాలోని ఆయా మండలాల్లో ఏర్పాటు చేసిన సెక్టార్ సమావేశాలకు అంగన్వాడీలు హాజరు కాకపోడంతో ఐసీడీఎస్ అధికారులు మధ్యాహ్నం వరకూ ఎదురు చూసి ఉసూరు మంటూ వెనుదిరిగారు. అయితే నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అనేక మంది అంగన్వాడీ కార్యక్తలు ఇప్పటికే విజయవాడ చేరుకోగా కొంతమందిని మహిళ పోలీసుల సాయంతో ఇంటివద్దనే నిలిపివేశారు, మరికొంత మందిని మధ్యమార్గంలో అడ్డుకుని వెనక్కి పంపించి వేశారని అంగన్వాడీలు చెబుతున్నారు. దీంతో ప్రభుత్వం అనుకున్న విధంగా అంగన్వాడీలు చేపట్టిన ఉద్యమాన్ని పూర్తి స్థాయిలో అణచివేయలేక పోయామనే ఆందోళన అధికారుల్లో వ్యక్తమవుతుంది.

## పని ఒత్తిడి తగ్గించాలని ఎంపీడీవో రాజు కు వినతి పత్రం అందించిన కార్యదర్శులు



**ఆలమూరు, పెన్ పవర్, మార్చి 10:**గ్రామపంచాయతీలో పని ఒత్తిడి బాగా పెరిగి తీవ్ర ఒత్తిడికి గురవుతున్నామని వాటి నుంచి పని భారం తగ్గించాలని కోరుతూ పంచాయతీ కార్యదర్శులు సోమవారం ఆలమూరు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి ఏ.రాజుకు వినతి పత్రం అందజేశారు.మండల పంచాయతీ కార్యదర్శుల అసోసియేషన్ అధ్యక్షురాలు వి వేణు ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులు ఎంపీడీవోకు వినతిపత్రం అందించారు. అనేక రకాల సర్వేలు తోపాటు గ్రామాలలో పలు కార్యక్రమాలు పూర్తి బాధ్యతలు పంచాయతీ కార్యదర్శులకు అప్పగించడం వల్ల పని ఒత్తిడి తీవ్రంగా పెరిగిపోయి అనేక మందికి అనారోగ్య సమస్యలు ఏర్పడుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీలకు సంబంధించిన కార్యక్రమాలు నిర్వహించడానికి తమకు ఇబ్బందిగా మారిందని ఇటువంటి పరిస్థితుల్లో సర్వేలు ఇతర కార్యక్రమాలు తమపై పెట్టడం వల్ల కనీస సెలవు దినాలు కూడా ఉపయోగించుకోలేక పని ఒత్తిడి పెరిగిపోయి అనేక సమస్యలను ఎదుర్కొంటున్నామని వారు అన్నారు. ఇప్పటికైనా తమ ఇబ్బందులను గుర్తించి పంచాయతీ కార్యదర్శులకు పని ఒత్తిడి తగ్గించే విధంగా చర్యలు చేపట్టాలని వారు కోరారు.

# "పట్టణ ప్రణాళిక విభాగమునకు" 50 వినతులు







- ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో 90 వినతులు
- నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి

**విశాఖ దక్షిణం, పెన్ పవర్,, మార్చి 10:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కు 90 వినతులు వచ్చాయని నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి పేర్కొన్నారు. సోమవారం జివిఎంసి ప్రధాన కార్యాలయం లోని పాత స మావేశ మందిరం లో జివిఎంసి అదనపు కమీ షనరు డి.వి.రమణమూర్తి తో కలసి ప్రజా సమ స్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఆమె నిర్వ హించారు.నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి జివి ఎంసికి సంబంధించి 90 అర్జీలు/ఫిర్యాదులు స్వీకరించడం జరిగిందని తెలిపారు. అందులో ముఖ్యంగా 1వ జోన్ కు 03, 2వ జోన్ కు 14, 3వ జోన్ కు 21, 4వ జోన్ కు 6, 5వ జోన్ కు 11, 6వ జోనుకు 17, 8వ జోన్ కు 10, 9వ జోన్ కు 8, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 8 ఫి ర్యాదులు అందాయని తెలిపారు. అలాగే జివి ఎంసి అడ్మినిస్ట్రేషన్ %డ% అకౌంట్సు విభాగము నకు 01, రెవెన్యూ విభాగమునకు 17, ప్రజారో గ్య విభాగమునకు 06, పట్టణ ప్రణాళిక విభాగ మునకు 50, ఇంజినీరింగు విభాగమునకు 11, మొక్కల విభాగమునకు 02, యు.సి.డి విభాగా నికి 03 కలిపి మొత్తంగా 90 ఫిర్యాదులు వచ్చా యని తెలిపారు.అనంతరం జీవీఎంసీ అదనపు కమిషనరు మాట్లాడుతూ ఈ ఫిర్యాదులకు సంబంధించిన విభాగాధిపతులు ప్రజలు పెట్టు కున్న అర్జీలను/ఫిర్యాదులను ప్రతి రోజు పరిశీ లిస్తూ, నిర్ణీత సమయంలో పరిష్కరించాలని, వచ్చిన అర్జీలపై అధికారులు వెంటనే స్పందించి కార్యాచరణ చేపట్టాలని, ప్రతివారం అదే ఫిర్యా దులు తిరిగి ప్రజలు సమర్పించకుండా ఆయా సమస్యలను నిర్ణీత సమయం లో పరిష్కరిం చాలని జివిఎంసి అధికారులను అదనపు కమి షనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమీషనర్ ఆర్.సో మన్నారాయణ, ప్రధాన ఇంజనీర్ పి.శివ ప్రసాద్ రాజు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఇ.ఎన్.వి. నరే ష్ కుమార్, చీఫ్ సిటీ ప్లానర్ ఎ.ప్రభాకర రా వు, అసిస్టెంట్ ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ ఆదినారా యణ, డి.సి.ఆర్. ఎస్.శ్రీనివాస్, డిడిహెచ్ ఎం. దామోదర్ రావు, పర్యవేక్షక ఇంజనీర్లు గోవింద రావు, సత్యనారాయణ రాజు, రాజేంద్ర కృష్ణ, సిపి. మీనా కుమారి, డి.సి.పి. హరిదాసు, కార్య నిర్వాహక ఇంజనీర్ చిరంజీవి, డి.పి.ఒ.లు ఎం. వి.డి. ఫణిరామ్, ఎల్.సురేష్, సి.వి.ఒ. డాక్టర్ ఎన్.కిశోర్, స్పోర్ట్స్ డైరెక్టర్ అప్పలరాజు, బయా లజిస్ట్ సాంబమూర్తి, ఆర్.ఎఫ్.ఒ. హనుమంత రావు, తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలంటూ సచివాలయం కార్యాలయం ముందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన.



**అనంతగిరి పెన్ పవర్ మార్చి10.** పెంచిన విద్యుత్ చార్జీలను తక్షణమే తగ్గించాలని డిమాండ్. చేస్తూ భీంపోలు గ్రామ సచివాలయం ముందు సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, మండల నాయకుడు జేస్ట వెంకటరమణ అన్నారు. ఆయన ప్రకటన ద్వార తెలిపిన వివరాలు రాష్ట్ర ప్రభుత్వం ట్రూప్ చార్జీల పేరుతో పెంచిన విద్యుత్ చార్జీలను తక్షణమే తగ్గించాలం టూ వీరు డిమాండ్ చేశారు. సీపీఎం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ప్రజా చైతన్య యాత్ర లో భాగంగా భీంపోలు సచివాలయంలో సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో సుకూరు లక్ష్మణరావు, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

## జీవీఎంసీ కి కమిషనర్ ను వెంటనే నియమించాలి:సిపిఐ సిపిఎం కార్పొరేటర్ల

- 30 లక్షలు జనాభా గల విశాఖకు ఇంచార్జ్ కమిషనర్ గా కలెక్టర్ నియమించడం ఎంతవరకు సమంజసం
- ప్రభుత్వానికి ప్రజా సమస్యలు పట్టవా: ధర్నా చేసిన సిపిఎం సిపిఐ కార్పొరేటర్లు




**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం మార్చి 10:**
గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ కు గత రెండు నెలలుగా కమిషనర్ను నియమించకపోవడాన్ని నిరసిస్తూ సిపిఐ కార్పొరేటర్ ఏ జే స్టాలిన్ సిపిఎం కార్పొరేటర్ డాక్టర్ బి గంగారావు సోమవారం నాడు జీవీఎంసీ మెయిన్ గేట్ వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా సిపిఐ కార్పొరేటర్ ఏజే స్టాలిన్ మాట్లాడుతూ సుమారు 700 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంతో దాదాపు 30 లక్షల మంది ఫ్లోటింగ్ పాపులేషన్ తో ఉన్న విశాఖ నగరానికి జిల్లా కలెక్టర్ ను ఇంచార్జ్ కమిషనర్ గా నియమించడం ఎంతవరకు సమంజసం అని అడిగారు. సిపిఎం కార్పొరేటర్ డాక్టర్ బి గంగారావు మాట్లాడుతూ ప్రభుత్వాలతో నిమిత్తం లేకుండా ప్రతి ఆరు నెలలకు ఒకసారి కమిషనర్ను మార్చడం పరిపాటిగా మారిందని కొన్నాళ్ల క్రితం సంపత్ కుమార్ అనే ఆయన్ని కోటమి ప్రభుత్వమే కమిషనర్ గా నియమించి కేవలం ఐదు నెలల కాలంలో ఆయన్ని అమరావతికి తరలించడం వెనక ఉద్దేశం ఏమిటని ప్రశ్నించారు. ప్రజల కష్టాలు తెలుసుకొని వారికి అండగా ఉండి పేద ప్రజల ప్రయోజనార్థం పనిచేసే కమిషనర్లు అంటే ఈ ప్రభుత్వానికి గిట్టదా అని అడిగారు. జనవరి మాసంలో మున్సిపల్ కార్పొరేషన్ యొక్క బడ్జెట్ ను ఆమోదించాల్సి ఉండగా మార్చి నెల వచ్చినా దాన్ని పట్టించుకునే నాధుడే లేడని దీనివల్ల జీతాలు చెల్లింపులు ఆగిపోయే ప్రమాదం ఉందని తెలియజేశారు. 98 వార్డుల్లో ప్రజలు ఎదుర్కొంటున్న మంచినీరు, పారిశుద్ధ్యం వంటి అనేక సమస్యలను గాలికి వదిలేసారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సత్వరమే ప్రజా సమస్యలపై నిస్వార్థంగా పనిచేసే ఐఏఎస్ అధికారి ని కమిషనర్ గా నియమించాలని డిమాండ్ చేశారు.

# హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలి



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, మార్చి10:**
తన భర్తను హత్య చేశారని, నిందితులను కఠినంగా శిక్షించాలని కోరుతూ పెంటపాడు సెంటర్లో వెస్ట్ విప్పర్రు గ్రామానికి చెందిన చందనాల ఉమాదేవి సోమవారం నిరవధిక నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫిబ్రవరి ఒకటో తేదీన తన కుమార్తె కాపురం విషయమై తన భర్త చందనాల పెద వెంకటే శ్వరరావు, తాను మాట్లా డేందుకు గొల్లవానితిప్ప వెళ్ళామన్నారు. ఫిబ్రవరి 2వ తేదీన భోగిరెడ్డి శ్రీను, చందనాల నాగమణి, భోగి రెడ్డి రత్నమాణిక్యం, బంధువులు తన కుమార్తె వద్దకు ఎందుకు వెళ్లారని ఘర్షణ పడి బెదిరించినట్లు ఆమె ఆరోపించారు. అదే రోజు ఉదయం 8 గంటలకు తన భర్త గేదెల పాక వద్దకు వెళ్లాడని, 9:30 గంటలకు ఉరిపోసుకుని మృతి చెందినట్లు తనకు సమాచారం వచ్చిందని కన్నీటితో ఆవేదన వ్యక్తం చేశారు. తాము రాకుండానే తన భర్త భౌతికకాయాన్ని గడ్డి పై పడుకోబెట్టారన్నారు. ఈ విషయంపై తన కుమార్తె స్వాతి ఫోన్ చేసి పోలీసులకు తెలియజేసిందన్నారు. అయితే, పోలీసులు తమను విచారించకుండా పోస్టుమార్టం నిమిత్తం కాగితాలపై సంతకాలు పెట్టాలని అడిగారన్నారు. ఆదివారం కదా పోస్టుమార్టం ఎలా అవుతుందని తమ బంధువులు ప్రశ్నించా రన్నారు. అయితే, పడమర విప్పర్రు గ్రామానికి చెందిన ఘంటా సుబ్రహ్మణ్యం సహకారంతో తన భర్త హత్యకు పాల్పడిన వారే పోస్టుమార్టం చేయించి అప్పగించారన్నారు. హత్యను ఉరిపోసుకు న్నట్లుగా చిత్రీకరించారని ఆరోపించారు . తన భర్త హత్యకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని, తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. తమకు న్యాయం జరగకపోతే, తమ కుటుంబ సభ్యులు అంతా ఆత్మహత్య చేసుకుం టామని ఆవేదన వ్యక్తం చేశారు



బాధితులకు బాసటగా
మాజీ మంత్రి కొట్టు

పెంటపాడు సెంటర్లో నిరవధిక నిరాహారదీక్ష చేస్తున్న చందనాల ఉమాదేవి ఆమె కుమార్తె స్వాతి లను మాజీ మంత్రి కొట్టు సత్యనారాయణ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చందనాల పెద వెంకటేశ్వరరావు హత్యకు కారణమైన నిందితులను అరెస్ట్ చేసి, చిత్తశుద్ధి నిరూపించు కోవాలని డిమాండ్ చేశారు. అలాగే, పోలీసులను బాధ్యులను చేయాలన్నారు. జిల్లా ఎస్పీ తో ఫోన్లో మాట్లాడి బాధితులకు న్యాయం జరిగే వరకు వారి తరపున పోరాటం చేస్తామన్నారు.

# డంపింగ్ యార్డ్ కు శాశ్వత పరిష్కారం చూపిస్తాం.. ఐలా కమిషనర్

ఇండస్ట్రియల్ రసాయనాల ద్వారా భూగర్భ జలాల కాలుష్యాన్ని నివారించండి రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్



**గాజువాక పెన్ పవర్, మార్చి 10:**జీవీఎంసీ 87వ వార్డ్ పరిధిలో శ్రీ తిరుమల నగర్ సంక్షేమ సంఘం అభ్యర్థన మేరకు వార్డ్ కార్పొరేటర్ బోండా జగన్నాథం ఆధ్వర్యంలో ఐలా కమిషనర్ కిషోర్ తో ఈ బ్లాక్ ఇండస్ట్రీ రసాయనిక ప్లాస్టిక్ తదితర వ్యర్థాలతో అనధికార డంపింగ్ యార్డ్ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా తిరుమల నగర్ అసోసియేషన్ వారు రోడ్ నెంబర్ 7 కు కనెక్ట్ అయి ఉన్న ఇండస్ట్రియల్ కాలువ వలన వరద ముప్పు,భూగర్భ జలాలు కలుషితం,శివ బాలాజీ పాలిమర్ ఇండస్ట్రీ లో ఏర్పాటు చేసిన సెల్ టవర్ తొలగింపు,రోడ్ నెంబర్ 9బి లో కాలని వైపు ఇండస్ట్రీ గేట్స్ క్లోజ్,మాధురి స్టీల్,ప్రగతి,పవిత్ర గ్రానైట్ తదితర ఇండస్ట్రీ ల వలన శబ్ద కాలుష్య ఇబ్బందులు పరిశీలించి తక్షణమే నివారించాలని ప్రధాన సమస్యలుగా పేర్కొనడం జరిగింది . అనంతరం

ఐలా కమిషనర్ మాట్లాడుతూ వీలైనంత త్వరలో డంపింగ్ చెత్త వేయకుండా ప్రహరీ గోడలు నిర్మిస్తాం,వరద కాలువ సమస్య కూడా ఇంజనీరింగ్ టీమ్ ద్వారా పరిష్కారం చేస్తాము, సెల్ టవర్ తొలగిస్తాం, వాయు,శబ్ద కాలుష్య నివారణ చర్యలు తీసుకుంటామని తెలిపారు.కార్పొరేటర్ బోండా జగన్నాథం మాట్లాడుతూ అనధికార డంపింగ్ యార్డ్ ను తక్షణమే తరలించాలని, కంపెనీల ద్వారా విడుదలయ్యే వ్యర్థపు నీరు కాలనీ నుండి కాకుండా ప్రధాన కాలువకు మళ్లించాలని కోరారు. ఇండస్ట్రియల్ సమస్యల నుంచి కాలనీ వాసులకు విముక్తి కలిగించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షుడు రాజన్ రాజు,సీనియర్ నాయకులు ప్రగడ దానయ్య, ఆనంద్ కుమార్ ,కణితి నాగేశ్వరరావు, కణితి ఈశ్వరరావు , జాన్ రమేష్,పోతల కృష్ణ,గండేపల్లి రాము,తిరుమల నగర్ అసోసియేషన్ సభ్యులు నాగభూషణం, విశ్వేశ్వర రావు,పరమానందము,పరమేశ్వర రావు,సన్యాసి రావు,మహేష్, వసంత రెడ్డి,ఉదయ్ శంకర్, విశ్వనాథం,వేణు గోపాల్,గౌరీ శంకర్,సురేంద్ర నాద్, ఇజ్రాయెల్,ఈశ్వర రావు, కమల్,స్వాతి,సుగుణ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## అంగన్వాడీలకు వేతనాలు పెంచాలని ధర్నా





**కాకినాడ.పెన్ పవర్ మార్చి 10 :**అంగన్వాడీలకు కనీస వేతనాలు చెల్లించాలని విజయవాడలో జరిగే శాంతియుత ధర్నాకు బయలుదేరిన అంగన్వాడీలను తుని, సామర్లకోట ప్రాంతాలలో పోలీసులు అడ్డుకోవడాన్ని నిరసిస్తూ సిఐటియు ఆధ్వర్యంలో కచేరిపేట సుందరయ్య భవన్ నుండి ర్యాలీగా బయలుదేరి కాకినాడ కలెక్టరేట్కి చేరుకుని ధర్నా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వ శేషబాబ్జి, శంఖవరం రాజేశ్వరి, పిఠాపురం గంగాభవానిలు మాట్లాడుతూ చారిత్రక 42 రోజుల అంగన్వాడీల సమ్మె సందర్భంగా శిబిరాల వద్దకు వచ్చి కూటమి ప్రభుత్వం రాగానే అంగన్వాడీల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చి పది నెలలు గడుస్తున్నా జీతాలు పెంచకపోవడాన్ని అంగన్వాడీలు తప్పుపట్టారు. బ్రతికుండగా వేతనాలు పెంచకుండా, చనిపోయాక మట్టిఖర్చులు 20 వేలు ఇస్తామని అంగీకరించి, 15 వేలే చెల్లించేలా జీవో ఇచ్చినందుకు కూటమి నేతలు సిగ్గుపడాలన్నారు. సుప్రీంకోర్టు చెప్పినట్లు అంగన్వాడీలకు గ్రాట్యుటి చట్టాన్ని అమలు చేయకుండా, రిటైర్మెంట్ బెనిఫిట్ ప్రకటించి చేతులు దులుపుకుంటామంటే ఒప్పుకునేదిలేదన్నారు. సెంటర్ అద్దెలు, వంట ఖర్చులు నెలల తరబడి బకాయిలు పెడితే ఇచ్చే 11వేల వేతనం వీటికే సరిపోతుండగా, కుంటుంబాలను ఎలా పోషించుకోవలని ప్రశ్నించారు.

తక్షణం అంగన్వాడీలకు కనీస వేతనం 26వేలు చెల్లించాలని, మొబైల్ యాప్ పని భారాన్ని తగ్గించాలని, సుప్రీంకోర్టు చెప్పినట్లుగా గ్రాట్యుటి చట్టాన్ని అమలు చేయాలని, మినిట్స్ లో అంగీకరించిన అంశాలన్నిటికీ జీవోలు విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, కోశాధికారి మలకా రమణ, నగర కో కన్వీనర్ పలివెల వీరబాబు, వర్కింగ్ కమిటీ సభ్యులు మెడిశెట్టి వెంకటరమణ, అంగన్వాడీలు సత్యవతి, వీరవేణి, నారాయణమ్మ, వెంకటలక్ష్మి, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సోము వీర్రాజు ఎంపిక పట్ల హర్షం



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్,మార్చి 10:**భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యదర్శి సోము వీర్రాజును బిజెపి నుంచి ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎంపిక చేయడం పట్ల తాడేపల్లిగూడెం బిజెపి నాయకులు సోమవారం హర్షం వ్యక్తం చేశారు. భారతీయ జనతా పార్టీకి మూలమైన జన సంఘ్ లోను, సిద్ధాంతాలకు కట్టుబడిన ఆర్ఎస్ఎస్ లో ను క్రమశిక్షణ గల సాధారణ కార్యకర్త స్థాయి నుంచి సోము వీర్రాజు వచ్చారని వారు గుర్తు చేశారు. బిజెపి నాయకుడిగా జిల్లా, రాష్ట్ర, జాతీయ కార్యవర్గ సభ్యులుగా స్థాయి పదవుల్లో ఎంతో రాణించారు అన్నారు. గతంలో ఎమ్మెల్సీగా పదవులు నిర్వహించి రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడిగా రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి పాటు పడటంతో పాటు గోదావరి జిల్లాల అభివృద్ధికి, ప్రజలకు సేవ చేయడానికి అహరహం శ్రమించారన్నారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి విలువలు, నిబద్ధత, అంకితభావం కలిగిన నాయకుడిగా గుర్తింపు పొందిన సోము వీర్రాజును ఎమ్మెల్సీ పదవికి ఎంపిక చేయడం సముచితమైన నిర్ణయం అన్నారు. వీర్రాజు ఎంపిక పట్ల తాడేపల్లిగూడెం అసెంబ్లీ నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి ఈతకోట తాతాజీ, పసుపులేటి వెంకట రామారావు, బిజెపి జిల్లా మీడియా కన్వీనర్ నరిసే సోమేశ్వరరావు, కోట రాంబాబు, కంచుమర్తి నాగేశ్వరరావు, ముప్పిడి సురేష్ రెడ్డి, రామగాని సత్యనారాయణ, బిజెపి టౌన్, రూరల్, పెంటపాడు మండలాల పార్టీ ప్రెసిడెంట్లు దువ్వ శ్రీను, సమయమంతుల కాశి, దత్తు ప్రసాద్ తదితరులు ఉన్నారు.

# పూర్ణా మార్కెట్లో తొలగించిన చిల్లర వర్తకులకు న్యాయం చేయండి: సిఐటీయు

పోలీస్ కమిషనర్ కి వినతి పత్రం అందజేసిన జగదాంబ జోన్ కమిటీ




**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం మార్చి 10:**
సర్దార్ వల్లభాయ్ పటేల్ పూర్ణ మార్కెట్లో వ్యాపారం చేసుకునే చిల్లర వార్తకులను తొలగించిన కారణంగా గత నెల రోజులుగా ఆందోళన కార్యక్రమాలు చేస్తున్నా, ఎంతమంది ప్రజాప్రతినిధులను అధికారులను కలిసినప్పటికీ న్యాయం జరగకపోవడంతో సోమవారం నాడు పూర్ణ మార్కెట్ నుంచి తాము వ్యాపారం చేసుకునే జంగిడీలు కాయగూరలను పట్టుకుని కమిషనర్ ఆఫీస్ వరకు ర్యాలీగా వెళ్లి స్పందన కార్యక్రమంలో కమిషనర్ గారిని కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ నాయకులు పి మణి మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పూర్ణ మార్కెట్ ని నమ్ముకుని బ్రతుకుతున్న చిల్లర వర్తకులను అన్యాయంగా తొలగించడమే కాకుండా ప్రజా ప్రతినిధులు అధికారులు కనీసం స్పందించకపోవడం దుర్మార్గం అన్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గారిని కలిసి న్యాయం జరిగేలా శాశ్వత పరిష్కారం చేయాలని కోరినట్లు తెలియజేశారు. కమిషనర్ గారు సదరు సీఐ మరియు జీవీఎంసీ జోనల్ కమిషనర్ తో మాట్లాడి పూర్ణ మార్కెట్ వెలుపల వ్యాపారం చేసుకునే చిల్లర వర్తకులకు పూర్ణ మార్కెట్ లోపల నిబంధనలకు విరుద్ధంగా ఆక్రమించుకున్న షాపులను ఖాళీ చేయించి ఇప్పించేలా చూస్తామని అలాగే వ్యాపారం చేసుకోవడానికి వీలుగా చోటు చూపిస్తామని హామీ ఇచ్చినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎం సుబ్బారావు కర్రీ చంద్రశేఖర్ సత్య శ్రీను రాము రూప దుర్గా తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత జిల్లాగా పార్వతీపురం..





● జిల్లా కలెక్టర్ ఎ శ్యామ్ ప్రసాద్..

**కురుపాం / పార్వతీపురం, పెన్ పవర్, మార్చి 10:**
జిల్లాలో ప్లాస్టిక్ ను, చెత్తను పూర్తిగా నిషేధిస్తూ ప్లాస్టిక్ రహిత జిల్లాగా పార్వతీపురంను తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లాలోని అన్ని పురపాలక సంఘాలు, పంచాయతీల్లో దీనిపై ఒక తీర్మానం చేసి అమలు చేయాలని అన్నారు. ప్లాస్టిక్ ను పూర్తిగా నిషేధిస్తున్నట్లు బోర్డులు, ఫ్లెక్సిలను ఏర్పాటుచేయాలని సూచించారు. భవిష్యతులో పేపర్, క్లాత్ బ్యాగులను ప్రోత్సహించాలని, ఇందుకు స్వయం సహాయక బృందాలను వినియోగించు కోవాలని కలెక్టర్ వివరించారు. ప్లాస్టిక్ రహిత పార్వతీపురం జిల్లాలో భాగంగా తీర్మానం అమలైన పిదప ఎవరైన ప్లాస్టిక్ వినియోగించినట్లయితే, వారికి జరిమానా విధిస్తామని కలెక్టర్ తేల్చి చెప్పారు. రోడ్లపై ఎక్కడా ప్లాస్టిక్ గాని, చెత్త గాని కనిపించరాదని, ఆ దిశగా అధికారులు ప్రణాళికలు రూపొందించుకొని అడుగులు వేయాలని కలెక్టర్ తేల్చిచెప్పారు.

కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో పలు అంశాలపై జిల్లా అధికారులతో కలెక్టర్ సోమవారం సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛంధ్రా – స్వర్ణాంధ్రా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, అయితే ఆ ఒక్క రోజుకే పరిమితం కాకుండా ప్రతి రోజూ ప్రభుత్వ కార్యాలయాలు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను కోరారు. ఏ ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని అమలుచేస్తుందో, దానికి అనుగుణంగా నడుచుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు గతంలో స్వచ్ఛ పార్వతీపురంకు పిలుపునివ్వడం జరిగిందని, దానిని మరలా కొనసాగేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం ప్రతి నెలా ఒక అంశంతో స్వచ్ఛంధ్రా కార్యక్రమాన్ని అమలుచేస్తుందని, అందుకు తగిన విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. ప్రతి అంశంలోనూ పరిశుభ్రతను పాటించి ఐఎస్ఓ సర్టిఫికేషన్ సాధించాలని, అలాగే ఉత్తమ కార్యాలయానికి జిల్లా యంత్రాంగం తరపున సర్టిఫికేటును బహుకరిస్తామని కలెక్టర్ వివరించారు. ప్రభుత్వం పిలుపునిచ్చిందని పనులు చేపట్టకుండా, మనకు మనమే మన కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా ప్రతి అధికారి ప్రత్యేక చొరవ చూపాలని కోరారు.

రాష్ట్ర ప్రభుత్వం వాట్సాప్ గవర్నెన్స్ ను అమల్లోకి తీసుకువచ్చిందని, వాట్సాప్ ద్వారా మనకు కావలసిన అన్ని రకాల సేవలను పొందవచ్చని కలెక్టర్ వివరించారు. ఈ విషయాన్ని డిజిటల్ అసిస్టెంట్లు తమ గ్రామాల్లోని ప్రజలకు వివరించి, వారు వాట్సాప్ ద్వారా సేవలు పొందేలా చైతన్యపరచాలని ఆదేశించారు. వాట్సాప్ ద్వారా అందుతున్న సేవలపై విస్తృత ప్రచారం చేపట్టాలని, ప్రతి కార్యాలయం వద్ద వాట్సాప్ గవర్నెన్స్ వినియోగించే పద్ధతిపై బోర్టులను ఏర్పాటుచేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ తెలిపారు.

ప్రతి మంగళ, శుక్రవారాలు జిల్లా అధికారులు ఇకపై క్షేత్రస్థాయిలో పర్యటించాలని, అక్కడ పీ4 కింద జరుగుతున్న సర్వే వివరాలను తెలుసుకోవాలని అన్నారు. జిల్లాలో 2.50 లక్షల గృహాలకు సర్వే చేయాల్సి ఉందన్నారు. మార్చి 8 నుంచి ప్రారంభమైన ఈ సర్వే ఈ నెల 15 నాటికి పూర్తికావాలని తేల్చిచెప్పారు. వ్యవధి తక్కువగా ఉన్నందున అందుకు తగిన విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకొని ముందుకు సాగాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు ఈ విషయమై ప్రతి రోజూ తహశీల్దారు, ఎంపీడిఓలతో పర్యవేక్షణ చేసుకొని సర్వే వేగవంతం అయ్యేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. సర్వే పూర్తయిన పిదప మూడు రోజులు గ్రామసభలు నిర్వహించడం జరుగు తుందని, ఆ గ్రామసభలో అట్టడున ఉన్న 20 శాతం కుటుంబాలను గుర్తించి, ఆ జాబితాను ప్రదర్శనలో ఉంచుతామని అన్నారు. వాటిపై అభ్యంతరాలను కోరిన పిదప తుది జాబితాను ప్రభుత్వానికి నివేదిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ ప్రక్రియ పూర్తిచేసి ఉగాది పర్వదినాన ఈ కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచన చేసినట్లు ఆయన వివరించారు. ఇప్పటికే జిల్లాలో దాదాపు 30 శాతం సర్వే పూర్తయిందని, మిగిలిన 70 శాతం సర్వే ఈ వారం లోగా పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేసారు. అదేవిధంగా ఆ గ్రామంలో రక్షిత తాగునీటి సరఫరాపై వివరాలు సేకరించాలని, సరఫరాలో అంతరాయం ఏర్పడుకుండా సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకొని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

జిల్లాలో గంజాయి, మాదకద్రవ్యాల అక్రమ రవాణా, బాల్య వివాహాల నిర్మూలన వంటి తదితర అంశాలపై పటిష్ట చర్యలు చేపట్టేందుకు గ్రామ పంచాయతీ స్థాయిలో ఈగల్ యూత్ క్లబ్బులను ఏర్పాటుచేయాలని కలెక్టర్ చెప్పారు. ప్రతీ గ్రామంలో స్వచ్ఛంధంగా పనిచేసేందుకు ముందుకు వచ్చిన యువతను తీసుకొని క్లబ్బులను ఏర్పాటుచేయాలని అన్నారు. వీరంతా ఆయా గ్రామాల్లో నాటుసారా,గంజాయి, మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టడం, బాల్యవివాహాల నిషేధం, రహదారి భద్రతా తదితర అంశాలపై ఆయా గ్రామాల్లోని ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని వివరించారు. ఇందుకు ఆయా కమిటీలను సిద్ధం చేయాలని కలెక్టర్ తెలిపారు.

45 మందికి పైగా విద్యార్థులు ఉన్న పాఠశాలలను మోడల్ ప్రైమరీ స్కూళ్లగా పరిగణించి, ప్రతి సబ్జెక్టుకు ఒక ఉపాధ్యాయుడుని ప్రభుత్వం నియమిస్తుందని అన్నారు. తద్వారా నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించే అవకాశం ఉంటుందని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేసారు. అలాగే 35 మంది కన్నా తక్కువగా ఉండే పాఠశాలలను బేసిక్ ప్రైమరీ స్కూళ్లగా పరిగణిస్తూ ఇద్దరు టీచర్లను మాత్రమే ప్రభుత్వం నియమిస్తుందని, తద్వారా అన్ని తరగతులను ఆయా ఉపాధ్యాయులే నిర్వహించాల్సి ఉంటుందన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి విద్యార్థి అపార్ట్ ఐడీ ఆధారంగా విద్యార్థులు పాఠశాలలకు వెళ్తున్నదీ, లేనిదీ పరిశీలించి, వివరాలు అందజేయాలని కలెక్టర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పీఓ అశుతోష్ శ్రీవాస్తవ, ఇంచార్జి జేసీ కె.హేమలత, ఎస్డీసీ పి.ధర్మచంద్రారెడ్డి, జిల్లా వ్యవసాయ, ఉద్యానవన, పశు సంవర్ధక, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇంజినీరింగ్ అధికారులు కె.రాబర్ట్ పాల్,బి.శ్యామల, డా.ఎస్. మన్మధ రావు,ఓ.ప్రభాకరరావు,కమిషనర్ సీహెచ్.వెంకటేశ్వర్లు, డీఆర్డీఏ,డ్వామా, ఐసీడీఎస్ పీడీలు సుధారాణి, కె.రామ చంద్ర రావు, డా. టి.కనకదుర్గ, బీసీ సంక్షేమ అధికారి ఎస్.కృష్ణ, పరిశ్రమల కేంద్రం జిల్లా మేనేజర్ ఎం.వి.కరుణాకర్, వైద్య ఆరోగ్య శాఖ ప్రోగ్రాం అధికారి డా.టి.జగన్మోహనరావు, డీఎస్డీఓ కె.సాయికృష్ణ చైతన్య, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మారుమూల ప్రాంతాలకు ఆదర్శ విద్యా సేవలు





● ఏపీ ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ బోర్డ్ డైరెక్టర్ కొత్త కొండబాబు
● స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ సర్టిఫికెట్లు పంపిణీ

**గంగవరం, పెన్ పవర్, మార్చి 10:** మారుమూల ప్రాంతాలకు సైతం విద్యా సేవలను అందించడమే కాక వృత్తి నైపుణ్య విద్యను అందించడంలో ఆదర్శ విద్యా సంస్థల సేవలు అభినందనీయమని ఏపీ ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ బోర్డ్ డైరెక్టర్ కొత్త కొండబాబు అన్నారు.

మారుతున్న కాలానికి అనుగుణంగా ఎప్పటికప్పుడు ఫార్మసిస్టులు తన వృత్తిలో రాణించాలనే సదుద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినటివంటి కార్యక్రమంలో భాగంగా తూర్పుగోదావరి జిల్లా కొత్తపల్లి ఆదర్శ కాలేజీ ఆఫ్ ఫార్మసీలో చేపట్టిన లైఫ్ స్టైల్ సెక్టార్ స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమం రెండో విడత ముగింపు కార్యక్రమం కళాశాల ప్రిన్సిపాల్ త్రినాధరావు అధ్యక్షతన జరిగింది. ఫిబ్రవరి 4న టిడిపి కాకినాడ జిల్లా అధ్యక్షులు చేతుల మీదుగా స్కిల్ డెవలప్మెంట్ కోర్సులను ప్రారంభించిన సంగతి అందరికీ విధితమే. మొదటి బ్యాచ్ 92 శాతం, రెండో బ్యాచ్ 100% ఈ ట్రైనింగ్ లో ఉత్తీర్ణత సాధించడం జరిగిందిని ప్రిన్సిపాల్ డాక్టర్ త్రినాధరావు తెలిపారు.

ఉత్తీర్ణత సాధించిన వారికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ బోర్డ్ డైరెక్టర్ కొత్త కొండబాబు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ ఆదర్శ విద్యాసంస్థల ద్వారా ఎంతోమంది విద్యార్థులు ఉన్నత ఆశయాలను సాధించడం జరిగిందని, ఏజెన్సీ ముఖ ద్వారమైన కొత్తపల్లిలో మారుమూల పల్లెలకు విద్యా కేంద్రంగా కొత్తపల్లి నెలవైందని అన్నారు.. ఆదర్శ విద్యాసంస్థల చైర్మన్ కనకరాజు కృషితో సామాన్యులకు కూడా విద్యను అందుబాటులోకి తీసుకువచ్చారన్నారు. ఆదర్శ కాలేజీ ఆఫ్ ఫార్మసీ చైర్మన్ కనకరాజు మాట్లాడుతూ రిటైల్ ఫార్మసిస్టులు ఐదు సంవత్సరాలకు ఒకసారి తమ తమ సర్టిఫికెట్లను రెవెన్యూవల్ చేసుకోవాలని, ఎప్పటికప్పుడు ట్రైనింగ్ తో ఆధునిక ప్రపంచంతో పోటీ పడాలని పిలుపునిచ్చారు. కళాశాల సెక్రటరీ నాగమణి మాట్లాడుతూ రాష్ట్రంలో ఇటువంటి ట్రైనింగ్ ఇస్తున్న అతి తక్కువ కాలేజీల్లో ఆదర్శ కాలేజ్ ఒకటి అని, వైద్య రంగంలో ఫార్మసిస్ట్ ఆవశ్యకత ఎంతో ప్రధానమైన భూమికని అటువంటి కార్యక్రమాల్లో ఫార్మసిస్టులు యొక్క నైపుణ్యత ను ఇంకా పెంచుకొని ఫార్మసిస్ట్ రంగానికి వన్నెతీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ పి ఓ సి సుజిని, ట్రైనర్ ప్రేమ్ కుమార్, కోఆర్డినేటర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు





# ఎస్.ఎస్.సీ పరీక్షల హాల్ టిక్కెట్లు డౌన్ లోడ్ చేసుకోండి

ఏ.పి. ఓ.ఎస్.ఎస్. విద్యార్థులకు సూచించిన డీఈఓ..



**కురుపాం / పార్వతీపురం, పెన్ పవర్, మార్చి 10 :** ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం మార్చి 17వ తేదీ నుంచి నిర్వహించు ఎస్.ఎస్.సి (ఏ.పి. ఓ.ఎస్.ఎస్ ) పబ్లిక్ పరీక్షలు, మార్చి 2025 కు సంబంధించిన అభ్యాసకుల హాల్ టికెట్లను సంబంధిత స్టడీ సెంటర్స్ నుంచి పొందవచ్చని జిల్లా విద్యా శాఖాధికారి డా. యన్. తిరుపతినాయుడు తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. హాల్ టికెట్లను వాట్సాప్ – మన మిత్ర లేదా అధికారిక వెబ్ సైట్ నుంచి పొంద వచ్చున్నారు.వాట్సాప్ ద్వారా డౌన్లోడ్ చేసుకునే విధానంపై ఆయన వివరించారు. పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు సంబంధించిన హాల్ టికెట్లను మార్చి 9వ తేదీ నుంచి వాట్సాప్ – మన మిత్ర ద్వారా విద్యార్థులు నేరుగా డౌన్లోడ్ చేసుకోవచ్చని అన్నారు. అభ్యర్థులు వారి వాట్సాప్ ద్వారా 95523 00009 నెంబరు కి హాయ్ అనే సందేశాన్ని పంపాలని, చూజ్ సర్వీస్ లేదా సేవను ఎంచుకోండి పై క్లిక్ చేయాలని అన్నారు. తర్వాత ఎడ్యుకేషన్ సర్వీస్ లేదా విద్యా సేవలను ఎంచుకోవాలని సూచించారు. ఆ తదుపరి ఏ.పి.ఓపెన్ స్కూల్ ఎస్ ఎస్. సి పబ్లిక్ ఎగ్జామి నేషన్ , %ఝుఖతీఎష్ట్రఱ%– 2025 హాల్ టికెట్ని ఎంచు కోవాలని, తర్వాత విద్యార్థి అడ్మిషన్ నంబర్ మరియు పుట్టిన తేదీని నమోదు చేసి, మీ హాల్ టికెట్ ను స్వీకరించడానికి కన్ఫర్మ్ పై క్లిక్ చేయాలని, డౌన్లోడ్ చేసుకొన్న హాల్ టికెట్ నందలి వివరాలు సరిచూసు కోవాలని ఆయన ఆ ప్రకటనలో వివరించారు. హాల్ టికెట్లను, ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం వారి అధికారిక వెబ్సైట్ నందు కూడా డౌన్లోడ్ చేసుకుని ప్రింట్ తీసుకోనవచ్చని స్పష్టం చేశారు. తెలియజేసియున్నారు.

# పిఠాపురం జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు తరలిరండి

● జనసేన పార్టీ కార్యాలయంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు
● జగదాంబ జంక్షన్ వద్ద జనసేన పార్టీ జెండా ఆవిష్కరించిన: ఎమ్మెల్యే శ్రీ వంశీకృష్ణ శ్రీనివాస్





**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం మార్చి 10:** ఈనెల 14వ పిఠాపురంలో జరిగే ఆవిర్భావ సదస్సుకు భారీగా జనం తరలి రావాలని పిలుపునిచ్చిన జనసేన పార్టీ విశాఖ అధ్యక్షులు ఎమ్మెల్యే వంశీకృష్ణ
సోమవారం జగదాంబ జంక్షన్ వద్ద జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆయన జనసేన పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జనసైనికులు, వీర మహిళతో కలిసి భారీ కేకను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పిఠాపురంలో 14వ తేదీన జరిగే భారీ సదస్సుకు ప్రతి ఒక్కరు భారీగా తరలి రావాలని కోరారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని గాక,దేశంలోనే ప్రజలందరూ జనసేన పార్టీ వైపు చూస్తున్నారని,ఈ నెల 14 న జరిగే భారీ బహిరంగ సభ ఘనంగా నిర్వహించడానికి ప్రతి ఒక్కరు కూడా కృషి చేయాలని పిలుపునిచ్చారు. జనసేన పార్టీలో ప్రతి ఒక్కరికి సముచిత స్థానం ఉంటుందని ఉపముఖ్యమంత్రి పార్టీ అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ ప్రజా సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్నారు అన్నారు.ప్రజలుకు సేవ చేయడంలో జనసేన పార్టీ శ్రేణులు ముందువుండాలని పిలుపునిచ్చారు. పార్టీలో మొదటి నుంచి అనేక ఇబ్బందులు ఎదుర్కొని ,పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పనిచేస్తున్న ప్రతి ఒక్కరికీ మేలు జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఉత్తరాంధ్ర రీజినల్ కో ఆర్డినేటర్ లు,జనసేన పార్టీ నాయకులుశివ ప్రసాద్ రెడ్డి జనసేన పార్టీ ఫ్లో లీడర్, 33 వార్డ్ కార్పొరేటర్ వసంత లక్ష్మి 32వ కార్పొరేటర్ కందుల నాగరాజు స్టేట్ డైరెక్టర్ రూప, వివిధ వార్డుల అధ్యక్షులు , జనసేన పార్టీ వీర మహిళలు, జనసైనికులు,కార్యకర్తలు ,
నాయకులు పాల్గొన్నారు...

# వైద్య రంగంలో ఎన్నో విప్లవాత్మక మార్పులు

- విమ్స్ వైద్యులు పనితీరు భేష్,,, ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్.ప్రశంస
- క్లిష్టమైన శాస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించిన వైద్యులు:విమ్స్ డైరెక్టర్ డాక్టర్ కే రాంబాబు
- వైద్యరంగంలో చరిత్ర సృష్టించిన విమ్స్
- రాష్ట్రంలోనే తొలిసారి ప్రభుత్వ ఆసుపత్రిలో లివర్ మార్పిడి శస్త్రచికిత్స
- క్లిష్టతరమైన శస్త్రచికిత్సను విజయవంతం చేసిన విమ్స్ వైద్యులు
- అవయువదానంతో 40 ఏళ్ల వ్యక్తికి పునర్జన్మ
- విమ్స్ వైద్యుల పనితీరు భేష్... ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్
- అవయవదానంపై విస్తృత అవగాహన....విమ్స్ డైరెక్టర్ డాక్టర్ కె.రాంబాబు




**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం మార్చి 10:** విశాఖపట్నం: వైద్యరంగంలో ఎన్నో విప్లవాత్మక మార్పులు వస్తున్న క్రమంలో గతంలో ఎన్నాడూ జరగని విధంగా విశాఖ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్(విమ్స్) వైద్యుల బృందం క్లిష్టతరమైన శస్త్రచికిత్సలను సాహసోపేతంగా నిర్వహించి అరుదైన రికార్డును సృష్టించారు.కేవలం కార్పోరేట్ ఆసుపత్రుల్లోనే జరిగే అత్యంత ఖరీదైన అవయువమార్పిడి సర్జరీలను ఆంధ్ర రాష్ట్రంలోనే తొలిసారిగా ప్రభుత్వ ఆసుపత్రిలోని వసతులను వినియోగించుకుంటూ లివర్ మార్పిడి శస్త్రచికిత్స చేపట్టి సరికొత్త చరిత్రను సృష్టించారు. బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తి నుంచి కాలేయాన్ని స్వీకరించి 40 ఏళ్ల వయసు గల వ్యక్తికి విమ్స్ వైద్యులు విజయవంతంగా కాలేయాన్ని అమర్చారు..రాష్ట్రంలో తొలిసారిగా ప్రభుత్వ ఆసుపత్రి విశాఖ విమ్స్‌లో లివర్ మార్పిడి చేసి నూతన రికార్డును సైతం నెలకొల్పారు.

ఈనెల 2వ తేదీన శ్రీకాకుళానికి చెందిన ఓ వ్యక్తి బ్రెయిన్ డెడ్ కావటంతో ఆ వ్యక్తి కుటుంబ సభ్యులకు అవయవ దానంపై వివరించగా, వారు సైతం ఆవయువదానం చేసేందుకు ముందుకు వచ్చారు..దీనితో బ్రెయిన్‌డెడ్ అయిన ఆ వ్యక్తి నుంచి సేకరించిన కాలేయాన్ని.. ఈనెల 3వ తేదీన విమ్స్ ఆస్పత్రికి తరలించారు.. అప్పటికే లివర్ కోసం జీవన్‌ధార్ పోర్టల్‌లో నమోదు చేసుకున్న 40 ఏళ్ల వ్యక్తికి ప్రాధాన్యత క్రమాన్ని పాటిస్తూ, పూర్తిగా కాలేయం పాడైపోయి తీవ్ర అనారోగ్యానికి గురైన వ్యక్తికి ఆయా లివర్‌ను అమర్చి పునర్జీవం పోశారు. విమ్స్ ఆస్పత్రి సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ, మెడికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ, అనస్తీసియా, జెనరల్ మెడిసిన్ విభాగానికి చెందిన వైద్య బృందాలు సమన్వయంతో కాలేయాన్ని సకాలంలో 40 ఏళ్ల వ్యక్తికి విజయవంతంగా అమర్చి ఆయా శస్త్రచికిత్సను విజయవంతం చేశారు.

పూర్తిగా కోలుకున్న కాలేయం గ్రహీత

విమ్స్ ఆసుపత్రికి చెందిన వైద్యుల బృందం ఈ సంకిష్టమైన సర్జరీను విజయవంతంగా పూర్తి చేయడంతో పాటు.. కాలేయం గ్రహీత అయిన 40 ఏళ్ల వ్యక్తి పూర్తిగా కోలుకునే విధంగా ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ కె.రాంబాబు పర్యవేక్షణలో వారి సూచనలు,సలహాలను పాటిస్తూ నిరంతరం పర్యవేక్షించి వైద్యసేవలందించారు.ప్రస్తుతం ఆయా వ్యక్తికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా 24 %ఇ% 7 ప్రత్యేక వైద్యులు, నర్సింగ్ సిబ్బందిని ఏర్పాటు చేసి త్వరగా కోలుకునే విధంగా ప్రత్యేక చర్యలను తీసుకున్నారు

విమ్స్ వైద్యుల సేవలు భేష్..-రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్

కేవలం కార్పొరేట్ ఆసుపత్రులకు మాత్రమే పరిమితమైన అత్యంత కష్టమైన కాలేయ మార్పిడి శస్త్ర చికిత్సను విమ్స్ ఆస్పత్రిలో నిర్వహించి విజయవంతం చేసి మరోసారి రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరుకు,సమర్ధతకు మచ్చుతునకగా నిలిచారని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తన ట్విట్టర్ అకౌంట్ ద్వారా వైద్యుల పనితీరును ప్రశంసించారు. బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తి నుంచి కాలేయం స్వీకరించి అవసరమైన వ్యక్తికి అమర్చి ఆపరేషన్ను ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించడం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ చరిత్రలోనే తొలిసారి అని వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది సేవలను ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా ఈ సంక్లిష్టమైన సర్జరీను విజయవంతంగా పూర్తిచేసిన వైద్య బృందానికి... పర్యవేక్షించిన జీవన్ దాన్ రాష్ట్ర కోఆర్డినేటర్, విమ్స్ డైరెక్టర్ డాక్టర్ కే రాంబాబుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.. అలాగే అవయవదానానికి అంగీకరించిన కుటుంబ సభ్యులకు సైతం ధన్యవాదాలు తెలిపారు..

ప్రత్యేక పరిస్థితుల మధ్య సర్జరీ చేసాం..

-డాక్టర్ కే రాంబాబు, జీవన్ దాన్ రాష్ట్ర కోఆర్డినేటర్, విమ్స్ డైరెక్టర్

వైద్యరంగంలో కాలేయం మార్పిడి సర్జరీ అనేది చాలా సంక్లిష్టమైనది. ఈ సర్జరీ కోసం కొన్ని ప్రత్యేక పరిస్థితులను ఏర్పాటు చేయాల్సి ఉంటుంది.. అవయవ గ్రహీతకు ఎటువంటి ఇన్ఫెక్షన్లు రాకుండా ఉండేందుకు ప్రత్యేకంగా వైద్యపరీక్షలు నిర్వహించి, వారిని జాగ్రత్తగా చూసుకోవాలి. అన్ని రకాలుగా ప్రత్యేక శ్రద్ధను తీసుకొని నిరంతరం పర్యవేక్షిస్తూ విజయవంతంగా కాలేయ మార్పిడి ప్రక్రియను పూర్తిచేశాం.. అవయవ గ్రహీత వారం రోజులు పాటు వైద్య బృందం పర్యవేక్షణలో ఉండటంతో పూర్తిగా కోలుకుని ఆరోగ్యంగా ఉన్నారు.. ఇంత సంక్లిష్టమైన సర్జరీను విజయవంతంగా పూర్తి చేసిన విమ్స్ వైద్యుల బృందానికి నా ప్రత్యేక అభినందనలు.. ఏపీలో తొలిసారి ప్రభుత్వ ఆసుపత్రిలో కాలేయ మార్పిడి సర్జరీ చేసేందుకు ప్రోత్సహించిన ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు, డీఎంఈ నరసింహం,గార్లకు కృతజ్ఞతులు తెలిపారు. అవయువదానంపై గ్రామ స్థాయి నుంచి విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నాం. ప్రజల్లో చైతన్యం వస్తే ఎంతో మంది అవయువల కోసం ఎదురుచూసే వారికి ఎంతో మేలు చేకూరుతుంది. ప్రతి ఆసుపత్రిలో జీవన్‌ధాన్‌పై సదస్సులు నిర్వహిస్తున్నాం.

## క్రీడల పట్ల విద్యార్థుల ఆశక్తి కికలిగి ఉండాలి

- ఉత్తమ క్రీడాకారులను తీర్చిదిద్దడంలో కోచ్ ల కృషి అభినందనీయం
- నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి




**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం మార్చ్ 10:** క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహత పడతాయని అందుకు విద్యార్థి దశ నుంచే క్రీడలపై ఆసక్తి పెంపొందించేలా ఉపాధ్యాయులు, పిల్లల తల్లిదండ్రులు కృషి చేయాలని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి తెలిపారు. సోమవారం ఆరిలోవలోని ఆమె క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో అంజనీపుత్ర యూత్ బాయిస్ ఆధ్వర్యంలో గంగవరం గ్రౌండ్లో నిర్వహించిన సబ్ జూనియర్ డిస్టిక్ బాక్సింగ్ పోటీలలో గెలుపొందిన జిల్లా పరిషత్ పాఠశాల తోటగరువు విద్యార్థులను అభినందించారు.

ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ క్రీడలపై ఆసక్తి విద్యార్థులు కలిగి ఉండాలని క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయని అందుకు వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. అంజనీపుత్ర యూత్ బాయ్స్ ఆధ్వర్యంలో గంగవరం గ్రౌండ్లో నిర్వహించిన పోటీలలో జడ్పీ హైస్కూల్ తోట గురువు విద్యార్థులు

పి. కుందన, ఐ. హరిని గోల్డ్ మెడలో సాధించగా ఎం. వెంకట్ లోకేష్, కే. గౌతమ్ లకు సిల్వర్ మెడల్ సాధించారని ఈ సందర్భంగా గెలుపొందిన విద్యార్థులతో పాటు బాక్సింగ్ తరిఫీద్ ఇచ్చిన కోచ్ ఎన్. బంగారనాయుడు, పి. రామారావులను మేయర్ అభినందించారు.

## ఆదివాసీపార్టీ ఆదివాసీల కోసమే పని చేస్తుంది:మొట్టడం రాజబాబు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, మార్చి10:** భారత్ ఆదివాసీపార్టీ ఆదివాసీల కోసమే పని చేస్తుందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు స్పష్టం చేసారు.భారత్ ఆదివాసీ పార్టీ ఆదివాసీల ఆత్మ గౌరవ పార్టీ.ఆదివాసుల హక్కులు, చట్టాలు, ఆచార వ్యవహారాలు, సంస్కృతి, సాంప్రదాయాలు ముఖ్యమని, నాపేరు,మా పార్టీ పేరు కూడా స్పష్టంగా పలకలేని కొందరు అమాయకుల చేత నా మీద చౌకబారు విమర్శలు చేయించిన కమ్యూనిస్టులారా,నేను మాట్లాడింది మీ కమ్యూనిస్టు పార్టీ విధానం,మీ పార్టీ 1964,67లలో ఆ తర్వాత ఇంకా ముక్కలు ముక్కలుగా విడిపోయిందా లేదా, విడిపోయినట్లు కూడా తెలియని కొందరితో నన్ను వ్యక్తిగతంగా విమర్శలు చేయించారు.నేను అవినీతికి పాల్పడినట్లు ఋజువు చేస్తే నా ముక్కుతో నేల దున్నించండి,ఋజువు చేయలేని పక్షంలో మీ ముక్కుతో నేల దున్నించుకొంటారా,వాస్తవాలు చెప్పాలంటే నేను ఒక ఇంజనీర్ ని,డబ్బుల కోసమే అంటే నేను రాజకీయాల్లోకి, అది ఉద్యమ రాజకీయాల్లోకి రావాల్సిన అవసరం లేదు.నేను కమ్యూనిస్టు పార్టీలో 6 ఏళ్లు పని చేసి,పార్టీ విధానం మొత్తం తెలుసుకొన్నాను, విద్యావంతుడ్ని కాబట్టి ఆ విధానాలు నచ్చక బయటకు వచ్చాను,అంతే కానీ సస్పెండ్ చేసే స్థితిలో కమ్యూనిస్టు పార్టీ లేదు.నేను ఆదివాసీ జెఏసి లో ఉన్నానని,ఆదివాసీల పక్షాన మాట్లాడుతున్నానని కమ్యూనిస్టు పార్టీ నా మీద నిగ పెంచింది.కమ్యూనిస్ట్ పార్టీ చందాల రూపంలో ఎంత వసూలు చేస్తుందో పార్టీలో ఉన్న అమాయక ఆదివాసీలకు తెలియదు,అండోరియం పేరుతో నెలనెలకు వారిచ్చే జీతాలు తీసుకుంటున్నారా లేదా, గిరిజన సంఘానికి,సిపిఎం పార్టీకి సంబంధం లేదని ఎంత పెద్ద అబద్ధం ఆడుతున్నారు,గిరిజన సంఘం కాస్త ఆదివాసీ గిరిజన సంఘం ఎలా అయ్యిందో చెప్పలేకపోతున్నారు.నేను కమ్యూనిస్టు పార్టీల గురించి చెప్పిన ప్రతి విషయానికి కట్టుబడి ఉన్నాను,నా మీద కమ్యూనిస్టు పార్టీ నుండి చేసిన విమర్శలకు కట్టుబడి ఉంటే పాడేరు గిరిజన ఉద్యోగుల భవన్ కేంద్రంగా బహిరంగ చర్చకు సిద్ధమని ఆయన సవాల్ విసిరారు.

## జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

జీకే వీధి సోషల్ మీడియా ఐటి ఇన్చార్జ్ కొయ్యం ఇమ్మానియేల్




**గూడెం కొత్త వీధి పెన్ పవర్ మార్చి 10:** జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గూడెం కొత్త వీధి మండల సోషల్ మీడియా ఐటీ ఇంచార్జ్ కొయ్యం ఇమ్మానియేల్(సిద్దు) పిలుపునిచ్చారు. ఈనెల 14వ తారీఖున జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయటానికి పాడేరు నియోజకవర్గానికి సంబంధించి వివిధ మండలాల నుండి వచ్చే జనసేన పార్టీ నాయకులు జనసైనికులు వీర మహిళలు తరలి వెళ్లడానికి పాడేరు మరియు అరకు పార్లమెంట్ ఇంచార్జ్ డాక్టర్ వంపురీరు గంగులయ్య అన్ని ఏర్పాట్లు చేయటం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో జనసేన పార్టీకి ఉన్నటువంటి ఆదరణ ప్రపంచానికి తెలియచేయాలని అందుకే జనసైనికులు అందరూ అశేష జనవాహిని తరలి రావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో జనసేన పార్టీకి ఎంతో ఆదరణ ఉందని ఈ ఆదరణ అంతా పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ వల్లే సాధ్యమని తెలిపారు.

## వృద్ధులకు ఆర్థిక సహాయం, మరియు కుర్చీల వితరణ



- ఉపాధ్యాయుడు పాడి కృష్ణ



**స్టాఫ్ రిపోర్టర్, చింతపల్లి/ గూడెం కొత్తవీధి, పెన్ పవర్ మార్చి 10:** అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండలం డౌ నూరు గ్రామ నివాసి అయిన ఉపాధ్యాయుడు పాడి కృష్ణ ప్రతినెల తన జీతంలో కొంత భాగాన్ని ప్రజాసేవకు వినియోగిస్తూ ఉంటారు. సమాజ సేవలో భాగంగా పింఛన్ రాని వృద్ధులకు ఆర్థిక సహాయం అందించటం, వికలాంగులకు వీల్ చైర్లు, ఊత కర్రలు, విద్యార్థులకు పుస్తకాలు అందించటం వంటి కార్యక్రమాలు ఆయన ప్రతినెల చేపడుతూ ఉంటారు. ప్రతి నెల మాదిరిగానే ఆయన పింఛన్ రాని వృద్ధులకు మరియు వితంతువులకు ఆర్థిక సహాయం అందించారు. అలాగే కొంతమంది వృద్ధులకు విశ్రాంతి తీసుకోవటానికి విశ్రాంతి తీసుకునే కుర్చీలను అందించటం జరిగింది.సొంత పిల్లలే తమ తల్లిదండ్రులను పట్టించుకోని ఈ రోజులలో ఉపాధ్యాయుడు పాడి కృష్ణ వృద్ధులకు వితంతువులకు అందిస్తున్నటువంటి సహాయాన్ని చూసి పలువురు ఆయనను అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పండ్ర మల్లేశ్వరరావు, పాడి బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహిళా ఆర్థిక స్వావం దిశగా చంద్రన్న అడుగులు,

- మహిళల చేత అరకు కాఫీ ఔట్లెట్ల ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం కృషి
- మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారీ శ్రావణ్ కుమార్

**పాడేరు,పెన్ పవర్ మర్చి 10.** అల్లూరి జిల్లా పాడేరు కేంద్రంలో కిడారి క్యాంపు కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ మహిళలని ఆర్థికంగా వృద్ధిలోకి తెచ్చేందుకు వారి కాళ్లపై వారు నిలబడేలా డ్వాక్రా సంఘాలను సీఎం చంద్రబాబు ఏర్పాటు చేసి వారిలో మానసిక మనోధైర్యంని పెంపొందించారు.మహిళలకు అత్యధిక గౌరవం ఇచ్చే పార్టీ తెలుగుదేశం అని తొలి తెలుగు మహిళా స్పీకర్ అభ్యర్థిత్వాన్ని ఎంపిక చేసిన ఘనత టిడిపికే దక్కింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళల కోసం అనేక పథకాలను రూపొందించింది. మహిళా సంక్షేమం, సాధికారత,భద్రత కోసం వివిధ సంస్థలతో అవగాహన ఒప్పందాలు కుదుర్చుకొని అనేక పథకాలు, కార్యక్రమాలను ప్రారంభించింది.లక్ష మంది మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తయారు చేయడమే లక్ష్యంగా సెర్ప్,మెప్మా, ఎంఎస్ఎంఈ రంగాలలో మహిళల కోసం ప్రత్యేకంగా ప్రభుత్వం దృష్టి పెట్టింది. ఇందుకు సంబంధించి ప్రకటనను సీఎం చంద్రబాబు విడుదల చేశారు.మెప్మాలో 30 వేల మంది,ర్యాపిడ్ లో 10 వేల మంది మహిళలు, స్వయం ఉపాధి పథకాల్లో 4 వేలు,కేంద్ర ప్రాయోజిత పథకాల్లో 4 వేలు,టూరిజం సంబంధిత రంగాల్లో 4 వేలు,తృప్తి హోటళ్లలో 4 వేలు,స్మార్ట్ స్ట్రీట్స్ వెండింగ్ జోన్‌లలో 2 వేల మంది,టిడ్కో లైవ్లీహుడ్ సెంటర్‌లో మరో 2 వేల మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. వ్యవసాయ ఆధారిత,తయారీ యూనిట్లు,సేవా రంగం, వ్యాపారాల్లో మహిళలకు జీవనోపాధి కల్పించేందుకు ప్రభుత్వం రోడ్ మ్యాప్ ను సిద్ధం చేసింది.2025-26 సంవత్సరానికి ఎంఎస్ఎంఈ రంగంలో 10 వేల మందికి జీవనోపాధి కల్పించేందుకు కార్యాచరణను ప్రభుత్వం విడుదల చేసింది. లబ్దిదారులకు రూ.లక్ష మంజూరు కోసం చెక్కులు అందించారు. ఉత్పాదక రుణ పథకం కింద (1,826.43 కోట్లు, లక్షా 43) వేల మంది గ్రామీణ మహిళలకు బ్యాంకు లింకేజీ ద్వారా స్త్రీ నిధి కింద 1,000 కోట్లు అందించారు.ర్యాపిడోతో ఒప్పందం 3 నెలల పాటు ఆన్‌బోర్డింగ్ ఛార్జీలు,నెలవారీ ఛార్జీలను మాఫీ చేస్తుంది.దీని ద్వారా ర్యాపిడోపై మహిళలు రూ.30 వేలు.ఇందుకోసం రాష్ట్రవ్యాప్తంగా మహిళా రైడర్లకు ప్రభుత్వం1,000 ఎలక్ట్రిక్ వాహనాలను అందించింది.ఇందులో 760 ఇ-బైక్, 240 ఇ-ఆటోలు ఉన్నాయి.ప్రకృతి అరకు కాఫీతో ఒప్పందం కుదిరింది. ప్రపంచ మార్కెట్‌లో అరకు కాఫీ ఉత్పత్తులను పెంచేందుకు,గ్రామీణ ప్రాంతాలకు అరకు కాఫీని విస్తరించేందుకు బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేస్తామన్నారు.తొలిదశలో 100 అరకు కాఫీ ఔట్‌లెట్లను ఏర్పాటు చేయనున్నారు. దీంతో మహిళలకు ఉపాధి లభిస్తుంది.ఈ కార్యక్రమం లో మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ తో పాటు రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి సాగర సుబ్బారావు రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి తిరుపతిరావు హుకుంపేట ఎంపీటీసీ కొమ్మ రమ దారేలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి మాజీ సర్పంచులు రామలింగం వెంకటరావు మాజీ ఎంపీటీసీ నూకరాజు క్లస్టర్ ఇంచార్జ్ త్రినాథ్ పార్లమెంట్ మహిళా కార్యదర్శి సత్యవతి పెదబయలు మండల మహిళా అధ్యక్షురాలు మహేశ్వరి బీజేపీ నాయకులు గంగారాజు టీడీపీ నాయకులు అచ్చి బాబు పండు తదితరులు పాల్గొన్నారు.



## సావిత్రిబాయి పూలే వర్ధంతి ఘనంగా నిర్వహించిన ఏపీ గిరిజన సమాఖ్య స్టార్ సొసైటీ సంస్థ



**పాడేరు,పెన్ పవర్ మర్చి 10.** అల్లూరి జిల్లా పాడేరు కేంద్రంలో సావిత్రిబాయి పూలే వర్ధంతి ఘనంగా నిర్వహిస్తూ ముందుగా పూలే చిత్రపటానికి నివాళులర్పించరు ఈ సందర్భంగా ఏ.పీ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ.రాధాకృష్ణ , స్టార్ సొసైటీ కన్వీనర్ భాను సిహెచ్ రావు అనంతరం పత్రిక విలేకరులతో మాట్లాడుతూ ఆధునిక భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయిని క్రాంతి జ్యోతి,చదువుల తల్లి సావిత్రిబాయి పూలే భర్త మహాత్మా జ్యోతిరావు పూలే సహకారంతో 1848 సంవత్సరంలో భారతదేశంలో మొదటి బాలికల పాఠశాలను స్థాపించారు.మహారాష్ట్రలో బాలికల విద్యను వ్యతిరేకించే మూఢ సాంప్రదాయవాదుల మధ్య ఎవరూ చేయలేని ఒక సాహస కార్యానికి నాంది పలికింది సావిత్రిబాయి పాఠశాలకు వెళ్లే సమయంలోను,వచ్చే సమయంలోనూ ఆమెపై పేడలి నీళ్లు చల్లి రాళ్లతో కొట్టి దుర్భాషలాడుతూ అక్కసు తీర్చుకునేవారు.చివరకు సంప్రదాయవాదుల ఒత్తిడికి లొంగిన పూలే తండ్రి ఆ భార్యాభర్తలు ఇరువురిని ఇంటి నుంచి గెంటి వేశాడు.

అయినా ఆ దంపతుల దీక్ష సడల లేదు.సమాజం కుటుంబ బహిష్కరణ నడుమ ఆమె ఒక విద్యా ఉద్యమాన్ని సాహసోపేతంగా నడిపింది.

ఇది కేవలం జాలితో చేసిన పని కాదు.మానవ విలువల పట్ల గౌరవంతో చేసిన ఉద్యమం.

సావిత్రిబాయి మంచి కవయిత్రి,రచయిత్రి,కావ్య, పూలే రత్నాల సాగరం లాంటివి వీరి రచనలు.

సత్యం కోసం,జ్ఞానం కోసం సావిత్రిబాయి పడిన కష్టాలు, నష్టాలు లెక్కలేనన్ని!

పూలే దంపతులు వేసే ప్రతి అడుగు ఒక సమతా సాంస్కృతిక బాధ్యతాయుత పౌర సమాజ స్థాపన కోసం అనే ధైర్యం,ఆత్మవిశ్వాసాలే వారిని ముందుకు నడిపాయి.

పూణేలో ప్లేగు వ్యాధిగ్రస్తులకు సేవ చేస్తూ ప్లేగు మహమ్మారి సోకి 1897 మార్చి 10 వ తేదీన మహాపరినిర్వాణం చెందారు.ప్రేమ,అంకితభావం, కర్తవ్య దీక్షలతో సావిత్రిబాయి తన సామాజిక లక్ష్య సాధనలో పోరాటం చేసింది.అణగారిన వర్గాల స్త్రీల అభ్యున్నతి కోసం కృషి చేసింది. మనమందరం సామాజిక న్యాయ మార్గదర్శి, మానవతా మూర్తి సావిత్రిబాయి పూలే లక్ష్యాలను ముందుకు తీసుకువెళుతూ, ఆ స్ఫూర్తితో బ్రతకడమే మనం వారికి ఇచ్చే ఘనమైన నివాళులు వారన్నారు ఈ కార్యక్రమంలో వంతాల వెంకీ , జగదీష్,లక్ష్మీ, ప్రసన్న, కుమారి,తదితరులు పాల్గొన్నారు.

# హోలి నుంచి అమరావతి పనులు...



**అమరావతి, మార్చి 10 పెన్ పవర్:** అమరావతి రాజధానినిర్మాణానికి సంబంధించి కీలక పరిణామం. పనుల ప్రారంభానికి సంబంధించి ప్రభుత్వం ముహూర్తం సిద్ధం చేసింది. ఈనెల 12 నుంచి 15 మధ్య రాజధాని పునర్నిర్మాణ పనులు ప్రారంభించేందుకు ఖచ్చితమైన ముహూర్తాన్ని ఎంపిక చేయనున్నారు. ఈ మేరకు మంత్రి నారాయణ కీలక ప్రకటన చేశారు. దీంతో అమరావతి రాజధాని నిర్మాణ పనులు శరవేగంగా జరిగే పరిస్థితి కనిపిస్తోంది. గత అనుభవాల దృష్ట్యా మూడు సంవత్సరాల్లో పనులు పూర్తి చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక వ్యూహాన్ని రూపొందించింది. అన్ని విధాలా అమరావతి రాజధానిని అందుబాటులోకి తేవాలన్నది సీఎం చంద్రబాబు ప్రత్యేక ప్రణాళిక.కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత అమరావతి రాజధాని విషయంలో కదలిక వచ్చింది. 2014లో టిడిపి అధికారంలోకి వచ్చిన తరువాత అమరావతి రాజధాని ఎంపిక జరిగింది. అందరి ఆమోదంతో ఏకాభిప్రాయంతో అమరావతిని ఎంపిక చేశారు. రాజధాని నిర్మాణ పనులు కూడా ప్రారంభం అయ్యాయి. అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సీన్ మారింది. అమరావతి రాజధాని స్థానంలో మూడు రాజధానుల అంశం తెరపైకి వచ్చింది. అయితే మూడు రాజధానుల నిర్మాణం పూర్తి చేయడంలో వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయింది. ఇప్పుడు మళ్లీ కూటమి అధికారంలోకి రావడంతో అమరావతి రాజధానిని శరవేగంగా పూర్తి చేయాలని సంకల్పంగా పెట్టుకుంది.కేంద్ర ప్రభుత్వం సైతం అమరావతి రాజధాని నిర్మాణానికి అన్ని విధాల సహకారం అందిస్తోంది. ఇప్పటికే 15 వేల కోట్ల రూపాయల సాయం ప్రకటించింది. మరోవైపు వివిధ సంస్థల ద్వారా పెట్టుబడి సేకరణ కూడా జరిగింది. అమరావతి రాజధాని నిర్మాణానికి దాదాపు 40 వేల కోట్ల రూపాయలు సమీకరించింది కూటమి ప్రభుత్వం. మరోవైపు వివిధ సంస్థలు సైతం తమ కార్యకలాపాలు ప్రారంభించేందుకు ముందుకు వచ్చాయి. ఒకవైపు ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణం.. ఇంకోవైపు ప్రైవేటు సంస్థల భవనాల నిర్మాణం కూడా ప్రారంభం కానుంది. గత అనుభవాల దృష్ట్యా 2028 నాటికి అమరావతి రాజధాని నిర్మాణం పూర్తి చేయాలని బలమైన సంకల్పంతో ముందుకు అడుగు వేస్తోంది రాష్ట్ర ప్రభుత్వం.2029 లో ఎన్నికలు జరగనున్నాయి. ఆ సమయానికి రాజధాని నిర్మాణం పూర్తి చేయాలన్నది కూటమి ప్రభుత్వం లక్ష్యం. తద్వారా రాజధాని నిర్మాణం పూర్తి చేశామని.. తమను ఆశీర్వదించాలని ప్రజల వద్దకు వెళ్లేందుకు కూటమి ఆలోచనగా తెలుస్తోంది. మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ అమరావతి రాజధాని నిర్మాణ పనులను పర్యవేక్షిస్తున్నారు. తమ సొంత శాఖ కంటే రాజధాని నిర్మాణానికి ఆయన అత్యంత ప్రాధాన్యమిస్తున్నారు. విలువైన సమయాన్ని కేటాయిస్తున్నారు.

**2029 కోసం ప్రణాళిక...**

ఏపీ సీఎం చంద్రబాబు మరోసారి అధికారంలోకి వచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. అందుకే ప్రజల్లోకి బలంగా వెళ్లాలని నిర్ణయించారు. అయితే అది బిజెపి, జనసేన లతో స్ట్రాంగ్ బంధానికే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారు. ముఖ్యంగా ప్రధాని మోదీ జపం పఠిస్తున్నారు. దీనికి కారణాలు లేకపోలేదు. చంద్రబాబు ఎక్కువగా సేఫ్ జోన్ చూస్తుంటారు. సేఫ్ గేమ్ ఆడేందుకు ప్రయత్నిస్తారు. ఎన్నికల సమయంలో లాభనష్టాలు బేరీజు వేసుకొని అడుగులు వేస్తుంటారు. అందుకే 2024లో హిట్ అయిన కాంబినేషన్ కొనసాగాలని కోరుకుంటున్నారు. మూడు పార్టీల కలయిక సూపర్ హిట్ కావడంతోనే చంద్రబాబు.. 2029 లోను ఇదే రిపీట్ చేయాలని భావిస్తున్నారు.2018లో ఎన్డీఏనుంచి బయటకు వచ్చిన చంద్రబాబు మూల్యం చెల్లించుకున్నారు. మోడీ ఆగ్రహానికి గురై అధికారానికి దూరమయ్యారు. గత ఐదేళ్లలో రాజకీయంగా ఇబ్బంది పడ్డారు. అందుకే మళ్ళీ అలాంటి తప్పు చేయకూడదని భావిస్తున్నారు. అందుకే జాతీయస్థాయిలో ప్రధాని మోదీని అనుసరిస్తున్నారు. వాస్తవానికి మోడీ చంద్రబాబు కంటే జూనియర్. ఈ విషయాన్ని చంద్రబాబు చాలా సార్లు చెప్పుకొచ్చారు కూడా. అయితే ఇప్పుడున్న రాష్ట్ర రాజకీయ సంక్లిష్ట పరిస్థితి దృష్ట్యా కేంద్రంతో ముందుకెళ్లాల్సిన అనివార్య పరిస్థితి చంద్రబాబుకి ఏర్పడింది. కేంద్ర ప్రభుత్వాన్ని ఏ విషయంలో కూడా చంద్రబాబు ప్రశ్నించడం లేదు. వీలైనంతవరకు విధేయత ప్రదర్శిస్తూ వస్తున్నారు. హిందీని రాష్ట్రాల మీద రుద్దేందుకు కేంద్రం ప్రయత్నిస్తుండడం పై విపక్షాలు ఆగ్రహంతో ఉన్నాయి. మరోవైపు జనాభా ప్రాతిపదికన డీ లిమిటేషన్ చేస్తే దక్షిణాది రాష్ట్రాలకు తీరని అన్యాయం జరుగుతోందని ఆందోళన వ్యక్తం అవుతోంది. అయితే ఎన్డీఏలో కీలక భాగస్వామిగా ఉన్న చంద్రబాబు ఈ విషయంలో నోరు మెదపడం లేదు.ఏపీలో పవన్ కళ్యాణ్ విషయంలో చంద్రబాబు ఎన్నడూ చూపని రాజకీయ ఉదారత చూపిస్తున్నారు. పవన్ కళ్యాణ్ కు ఏపీ డిప్యూటీ సీఎం పదవి ఇచ్చారు. ఏపీలో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయన ఫోటో పెట్టించారు. నాగబాబును ఎమ్మెల్సీ చేసి మంత్రిగా అవకాశం ఇస్తున్నారు. అయితే ఇక్కడే ఒక రకమైన పరిస్థితి కనిపిస్తోంది. కేంద్రంలో మోదీని, రాష్ట్రంలో పవన్ కళ్యాణ్ను ప్రాధాన్యం ఇస్తే సరిపోతుందా.. తమ పరిస్థితి ఏంటని టిడిపి శ్రేణులు ప్రశ్నిస్తున్నాయి. ముఖ్యంగా 21 మంది ఎమ్మెల్యేలు ఉన్న జనసేనకు నాలుగు మంత్రి పదవులు ఇస్తే.. ఏంటనేది ఇప్పుడు ప్రశ్న. ఇంకోవైపు బిజెపి సైతం తమకు మరో మంత్రి పదవి కావాలని కోరుకుంటుంది. అయితే చంద్రబాబుకు ఇవేవీ కనిపించడం లేదు.. ఇవేవీ వినిపించడం లేదు. ఆయన దృష్టి అంత 2029 ఎన్నికలపైనే ఉంది.

# ఇంట గెలవని... జగన్..రచ్చ గెలుస్తాడా



**విజయవాడ, మార్చి 10, పెన్ పవర్:** ఇంట గెలచి రచ్చ గెలవమన్నారు పెద్దలు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మాత్రం ఇంట గెలవలేకపోతున్నారు. ఆయన కుటుంబసభ్యులే దూరమయ్యారు. రాజకీయాల్లో జగన్ కు ఇది చాలా ఇబ్బంది కరమైన పరిణామం. ఎందుకంటే .. కుటుంబ సభ్యుల మద్దతు లేని జగన్ ఇక జనం సపోర్టు ఎలా పొందుతారన్న ప్రశ్నకు వారి వద్ద నుంచి సమాధానం బహుశా రాకపోవచ్చు. 2019 ఎన్నికలకు ముందు వరకూ ఒక్కటిగా ఉండే వైఎస్ కుటుంబం వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత విడిపోయారు. కారణాలు బయటకు ఏవైనా చెప్పొచ్చు. ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోవచ్చు. కానీ సామాన్య ప్రజలకు మాత్రం వైఎస్ కుటుంబంలోని విభేదాలే బయటకు కనిపిస్తాయి. గత ఎన్నికలలో వైసీపీ ఘోర ఓటమికి ఇది కూడా కారణమని చెప్పడంలో ఎంతమాత్రం అతిశయోక్తి లేదు. వైఎస్ జగన్ సొంత పార్టీ పెట్టుకుని తాను రాజకీయంగా ఎదిగి ఉండవచ్చు. కానీ 2014కు ముందు నుంచే జగన్ కు తల్లి విజయమ్మ, సోదరి వైఎస్ షర్మిల మద్దతు రాజకీయంగా పుష్కలంగా లభించేది. ఇద్దరూ అలుపెరగకుండా జగన్ విజయం కోసం పనిచేశారు.షర్మిల అయితే జగన్ జైలులో ఉన్న సమయంలో సుదీర్ఘ పాదయాత్ర చేసి సోదరుడికి అండగా నిలిచారు. విజయమ్మ కూడా రేయింబవళ్లూ జగన్ ను గెలిపించాలంటూ ఊరూ వాడ తిరిగి ప్రచారాన్ని నిర్వహించారు. ఫలితంగా 2019 ఎన్నికల్లో జగన్ అధికారంలోకి రాగలిగారు. వంద శాతం వీరి వల్లనే కాకపోయినా ముప్ఫయి శాతం మాత్రం వైసీపీ విజయంలో వీరిద్దరి పాత్ర ఉందన్నది ఎవరూ కాదనలేరు అదే 2024 ఎన్నికలకు వచ్చేసరికి జగన్ కు అంతా దూరమయ్యారు. తల్లి విజయమ్మ కూడా కుమారుడికి మద్దతుగా నిలవడం లేదు. అప్పుడప్పుడూ ఇడుపులపాయకు వచ్చినప్పుడు మినహా జగన్ ను ఆమె కలవడం లేదు. జగన్ వెళ్లి ఆమెను కలసి మాట్లాడింది. దీంతో పాటు ఆస్తుల తగాదాలు ఇప్పుడు మరింత దూరాన్నిపెంచాయి. న్యాయస్థానాలను ఆశ్రయిస్తుండంతో కుటుంబ సభ్యుల రచ్చ రాజకీయంగా జగన్ కే ఎక్కువ నష్టం చేకూరుస్తుందన్నది విశ్లేషకుల అభిప్రాయం. వైఎస్ షర్మిలకు పోయేదేమీ లేదు. ఆమె అధికారంలోకి వస్తానని ఊహించుకోవడం లేదు. అలాగే కాంగ్రెస్ పార్టీ పవర్ లోకి వచ్చే అవకాశం లేదు. దీంతో ఏదైనా నష్టం జరిగితే అది జగన్ కే జరుగుతుంది. ప్రతి కుటుంబంలో రక్త సంబంధీకుల మధ్య వైరుధ్యాలు,ఆస్తి తగాదాలున్నప్పటికీ రాజకీయాల్లో మాత్రం వాటికి దూరంగా ఉండాలి. ప్రజాజీవితంలో ఉన్నప్పుడు జనం వాటిని గమనిస్తారు. ద సొంత తల్లిని, చెల్లిని జగన్ మోసం చేస్తే ఇక జనాన్ని ఎందుకు మోసం చేయరంటూ గత ఎన్నికల నుంచి టీడీపీ, జనసేన నేతలు పెద్దయెత్తు చేసిన విమర్శలు జనంలోకి బాగా చొచ్చుకు వెళ్లాయి. కానీ జగన్ మాత్రం పట్టించుకోలేదు. దీనికితోడు వైఎస్ వివేకాహత్య కూడా జగన్ గెలుపుకు ఆటంకంగా మారింది. ఇటు కుటుంబంలో ఎవరి మద్దతు లేకపోవడంతో పాటు పైగా విమర్శలు కూడా వారి నుంచి జోరుగా వస్తుండటం జగన్ కు రాజకీయంగా ఇబ్బందులే తప్ప భవిష్యత్ లోనూ ఇవి ఏమాత్రం సరికాదన్న కామెంట్స్ వైసీపీ నేతలే అంటుండటం విశేషం.

# శ్రీశైలానికి భూగర్భ మార్గం

**కర్నూలు మార్చి 10, పెన్ పవర్:** ఏపీ, తెలంగాణ రాష్ట్రాల మధ్య రాకపోకలు సాగించే ప్రధాన మార్గాల్లో హైదరాబాద్ ? శ్రీశైలం జాతీయ రహదారి ఒకటి. ఈ రహదారి నిత్యం రద్దీగా ఉంటుంది. రాయలసీమ ప్రాంతాలకు వెళ్లేవారు చాలామంది ఈ రహదారి ద్వారానే ప్రయాణిస్తుంటారు. అయితే, పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యకు చెక్ పెట్టేందుకు తద్వారా వాహనదారుల ఇబ్బందులను తొలగించేందుకు ఈ జాతీయ రహదారి విస్తరణకు కేంద్రం రెడీ అయింది. అయితే, ఈ మార్గంలో అమ్రాబాద్ టైగర్ రిజర్వు ఫారెస్ట్ ఉండటంతో 30 అడుగుల ఎత్తులో 62.5 కిలో మీటర్లు మేర ఎలివేటెడ్ కారిడార్ నిర్మించాలని నిర్ణయించారు. ఇందుకోసం కొద్ది నెలల క్రితం అధ్యయనం కూడా చేశారు. తాజాగా.. ఎలివేటెడ్ కారిడార్ కాకుండా భూగర్భం గుండా రహదారి నిర్మించే అవకాశాన్ని పరిశీలిస్తున్నట్లు సమాచారం.అమ్రాబాద్ టైగర్ రిజర్వు పారెస్టులో ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి అటవీశాఖ అనుమతులతోపాటు ఎన్టీసీఏ (జాతీయ పులుల సంరక్షణ మండలి) అనుమతులు కూడా అవసరం ఉంటుంది. ప్రస్తుతం ఈ ప్రాంతంలో రాత్రి 9 నుంచి ఉదయం 6గంటల వరకు రాకపోకలకు నిషేధం ఉంది. పెద్ద పులులు, ఇతర వన్యప్రాణుల సంచారం రాత్రివేళ ఎక్కువగా ఉండటమే ఇందుకు కారణం. అయితే, తాజాగా.. ఎలివేటెడ్ కారిడార్ నిర్మిస్తే వన్య ప్రాణులపై ప్రభావం పడుతుందని నిపుణులు అంటున్నారు. మార్గంమధ్యలో ఫర్హాబాద్ గేటు వద్ద ఇరువైపులా ర్యాంపుల నిర్మాణానికి జాతీయ ఉపరితల రవాణాశాఖ అధికారులు ప్రతిపాదించగా అటవీశాఖ తిరస్కరించింది. మార్గంమధ్యలో ఎక్కడా ర్యాంపులు ఉండొద్దని స్పష్టం చేసింది.అటవీశాఖ అనుమతులు రావడం కష్టంగా మారడంతో హైదరాబాద్ ? శ్రీశైలం రహదారి విస్తరణకు ఎలివేటెడ్ కారిడార్ కు బదులుగా భూగర్భమార్గంపై కేంద్రం దృష్టిసారించింది. భూగర్భ రహదారి నిర్మిస్తే అటవీ, ఎన్టీసీఏ అనుమతుల సమస్య ఉండదు. ఈ నేపథ్యంలోనే ఈ ప్రతిపాదనపై కేంద్రం ఆలోచన చేస్తోంది. ఈ మేరకు అధ్యయనం చేయాలని అధికారులకు

ఆదేశాలు వెళ్లాయి. కొద్దివారాల్లో అధ్యయనం ప్రక్రియను మొదలుపెట్టే అవకాశం ఉంది.ఎలివేటెడ్ కారిడార్ అంచనా వ్యయం రూ. 7వేల కోట్లు. అదే భూగర్భ మార్గమైతే కిలో మీటర్ కు రూ.200 కోట్ల చొప్పున రూ.10వేల కోట్ల వరకు ఖర్చు అయ్యే అవకాశం ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం రహదారి అనేక మలుపులతో ఉంది. భూగర్భమార్గం ద్వారా అయితే నేరుగా ఉంటుంది. అయితే, భూగర్భ మార్గంపై అధ్యయనం చేసిన తరువాత హైదరాబాద్ ? శ్రీశైలం జాతీయ రహదారి విస్తరణలో కేంద్రం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాల్సిందే.

# తండ్రా బాటలోనే మెచ్యూర్డ్.. రాటు దేలుతున్న లోకేష్

**గుంటూరు, మార్చి 10, పెన్ పవర్:** నారా లోకేశ్.. తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లో పరిచయం అక్కరలేని నేత. టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయకుడు వారసుడిగా రాజకీయాల్లోకి వచ్చాడు. అయితే ఇంగ్లిష్ మీడియం చదువులు, రాజకీయ అనుభం లేకపోవడంతో మొన్నటి వరకు ఇబ్బంది పడ్డారు. కానీ, ఇప్పుడు బాగా రాటుదేలుతున్నారు. మెచ్యూర్డ్ రాజకీయాలు చేస్తున్నారు.టీపీపీ అధినేత నారా చంద్రబాబు నాయకుడు రాజకీయ వారసుడు నారా లోకేశ్ తండ్రి విజనరీ. భవిష్యత్‌ను అంచనా వేసి పనులు చేయగల నేర్పరి. అయితే ఆయన వారసుడిగా వచ్చిన లోకేష్ తండ్రి వ్యూహాలను అందుకోగలరా అన్న డౌట్లు చాలా మందిలో ఉన్నాయి. టీడీపీలోనూ ఈ విషయంలో అనుమానాలు ఉన్నాయి. అయితే.. అందతా గతం అంటున్నారు లోకేశ్‌ను దగ్గరి నుంచి గమనిస్తున్నవారు. లోకేశ్ ఇప్పుడు బాగా రాటుదేలుతున్నారు. గడిచిన ఐదేళ్లు విపక్షంలో ఉన్న సమయంలో లోకేష్ తనలోని నాయకత్వ ప్రతిభకు పదును పెట్టారు. యువగళంపేరుతో ఆయన చేపట్టిన పాదయాత్ర లోకేశ్‌తోపాటు పార్టీకి మంచి మైలేజీ తెచ్చింది. ఇప్పుడు టీడీపీ వ్యవహారాలను మొత్తం తానే చూసుకుంటున్నాడు. అదే సమయంలో మిత్రపక్షం జనసేనతో బంధం మరింత బలోపతం చేస్తున్నారు. జన సేనాని పవన్ కళ్యాణ్‌ను పవనన్న అని పిలుస్తూ మెచ్యూర్డ్‌గా పాలిటిక్స్ చేస్తున్నారు. ఏ చిన్న అవకాశం వచ్చినా వదలకుండా పవన్‌ను కలుపుకుపోతున్నారు. ఇటీవల పవన్ కళ్యాణ్‌ను ఉద్దేశించి మాజీ సీఎం జగన్ కార్పొరేటర్‌కు ఎక్కువ.. ఎమ్మెల్యేకు తక్కువ అని సెటైర్లు వేశారు. దానిపైనా లోకేశ్ రియాక్ట్ అయ్యారు. పవన్ జోలికి వస్తే కబడ్దార్ అని వైసీపీ అధినేతకు మాస్ వార్నింగ్ ఇచ్చారు. పవన్ సత్తా ఏమిటో ఆయన స్థాయి ఏమిటో లోకేశ్ వివరించిన తీరు జనసైనికులను సైతం ఆకట్టుకుంది. మరో అంశంలో కూడా లోకేశ్ జన సేనానిని మనసారా అభినందించారు.ఇక జనసేన తరఫున ఎమ్మెల్సీగా నామినేషన్ వేయడానికి వచ్చిన నాగబాబుతరఫున లోకేశ్ కూడా వచ్చారు. నాగబాబుతో కలిసి అడుగులు వేశారు. ఆయన నామినేషన్ దాఖలుచేసినంతసేపు ఆయన వెంటే ఉన్నారు. నాగబాబుతో కరచాలనం చేసి స్వాగతం పలికారు. ఇవన్నీ లోకేష్ పొలిటికల్ మెచ్యూరిటీకి నిదర్శనం అంటున్నారు రాజకీయ విశ్లేషకులు. ఇక పవన్‌ను? నారా లోకేశ్ పవనన్నా అని వేదికల మీద సంబోధించడం, అల్లుకుపోవడం మిత్రపక్షానికి ఇస్తున్న ప్రాధాన్యతను తెలియజేస్తుంది.నారా చంద్రబాబు నాయకుడు ప్రతీ విషయాన్ని దూరదృష్టితో ఆలోచిస్తారు. ఇప్పుడు లోకేశ్ కూడా తండ్రి బాటలోనే అడుగులు వేస్తున్నారు. మిత్రుల మనసులు ఆకట్టుకుంటున్నారు. ఏపీలోని కూటమి ప్రభుత్వంలో టీడీపీ పెద్ద పార్టీ. జనసేన, బీజేపీ అవసరం లేకుండానే ప్రభుత్వం నడపగలదు. కానీ,లోకేష్ అలా వ్యవహరించడం లేదు. మిత్రపక్షాలకు సముచిత గౌరవం ఇస్తున్నారు. మిత్ర ధర్మం పాటిస్తున్నారు. మిత్రులను దూరం చేసుకోవాలని టీడీపీ అనుకోవడం లేదు. మిత్రులను పల్లెతు మాట కూడా పడనివ్వడం లేదు. వారికి దెబ్బ తగిలితే తనకు తగిలినట్లు భావిస్తున్నారు. అందుకే పవన్, లోకేశ్ వ్యూహాలు అదుర్స్ అంటున్నారు టీడీపీ, జనసేన శ్రేణులు.

# నాగబాబుకు 50 లక్షలుపైగా అప్పులు



**ఏలూరు, మార్చి 10, పెన్ పవర్:** టాలీవుడ్ నటుడు నాగబాబు గురించి అందరికీ తెలిసే ఉంటుంది ఈయన ఒకప్పుడు సినిమాల్లో కీలకపాత్రలో నటించి ప్రేక్షకులను ఆకట్టుకున్నాడు. ఇటీవల రాజకీయాల్లో బిజీగా ఉంటున్నాడు. తన తమ్ముడు పవన్ కళ్యాణ్ స్థాపించిన జనసేన కార్యక్రమాల్లో బిజీగా ఉంటున్నాడు. తమ్ముడిని ఎవరైన ఏదైనా అంటే అస్సలు ఊరుకోడు. సోషల్ మీడియా వేదికగా కడిగిపడేస్తాడు. నిత్యం ఏదొక విషయం పై మాట్లాడుతూ వార్తల్లో హైలెట్ అవుతున్నాడు. తాజాగా ఈయన ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో నిలిచాడు. ఈ సందర్భంగా ఆయన తన ఆస్తుల వివరాలను బయట. అయితే అందులో చిరంజీవికి పవన్ కళ్యాణ్ కి అప్పు ఉన్నట్లు ఆయన తెలిపారు ప్రస్తుతం ఇది చర్చనీయాంశంగా మారింది..ఆయన తనపై ఎటువంటి క్రిమినల్ కేసులు లేవని చెప్పాడు. ఎన్నికల సంఘానికి సమర్పించిన అఫిడవిట్ ప్రకారం, ఆయన వద్ద మ్యూచువల్ ఫండ్స్, బాండ్ల రూపంలో మొత్తం రూ. 55.37 కోట్ల పెట్టుబడులు ఉన్నాయి. నాగబాబు చేతిలో ప్రస్తుతం రూ. 21.81 లక్షల నగదు ఉండగా, బ్యాంకుల్లో రూ. 23.53 లక్షలు డిపాజిట్‌గా ఉన్నట్లు తెలిపారు. అలాగే, ఇతరులకు రూ. 1.03 కోట్లు అప్పుగా ఇచ్చినట్టు వెల్లడించారు. ఆయన వద్ద రూ. 67.28 లక్షల విలువైన బెంజ్ కారు, రూ. 11.04 లక్షల విలువైన హ్యుందాయ్ కారు ఉన్నాయని వివరించారు. నాగబాబు తన వద్ద రూ. 18.10 లక్షల విలువైన 226 గ్రాముల బంగారం, రూ. 16.50 లక్షల విలువైన 55 క్యారెట్ల వజ్రాలు ఉన్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా, ఆయన భార్య వద్ద రూ. 57.9 లక్షల విలువైన 724 గ్రాముల బంగారం, రూ. 21.40 లక్షల విలువైన 20 కేజీల వెండి ఉన్నాయని తెలిపారు. మొత్తం రూ. 59.12 కోట్ల చరాస్తులు ఉన్నాయని తెలిపారు..అదే విధంగా భూమి వివరాలు కూడా పొందుపరిచారు.. రంగారెడ్డి జిల్లాలో వేర్వేరు ప్రాంతాల్లో రూ. 3.55 కోట్ల విలువైన 2.39 ఎకరాల భూమి, మెదక్ జిల్లా నర్సాపూర్‌లో రూ. 32.80 లక్షల విలువైన 3.28 ఎకరాలు ఉన్నాయని తెలిపారు.. అలాగే మరో రూ. 50 లక్షల విలువైన 5 ఎకరాల భూమి, రంగారెడ్డి జిల్లా టేకులపల్లిలో రూ. 53.50 లక్షల విలువైన 1.07 ఎకరాల భూమి ఉన్నట్లు పేర్కొన్నారు.హైదరాబాద్ మణికొండలో రూ. 2.88 కోట్ల విలువైన 460 చదరపు అడుగుల రెసిడెన్షియల్ విల్లా కలిగి ఉన్నట్టు పేర్కొన్నాడు. వాటి విలువ 11 కోట్ల వరకు ఉంటుందని ఆయన అన్నారు. ఆస్తుల విషయంతో పాటుగా అప్పులు ఉన్నట్లు తెలిపాడు. చిరంజీవి నుంచి రూ. 28.48 లక్షలు, తమ్ముడు పవన్ కళ్యాణ్ నుంచి రూ. 6.9 లక్షల రుణం తీసుకున్నట్లు అఫిడవిట్‌లో పేర్కొన్నారు. బ్యాంకుల్లో కూడా అప్పులు ఉన్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఇది హాట్ టాపిక్ అవుతుంది.. మరి ఈయన ఎన్నికల్లో పోటీ చేసి ఎలాంటి విజయాన్ని అందుకుంటాడో చూడాలి.. పవన్ కళ్యాణ్ ఏపీ డిప్యూటీ సీఎం గా బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతమైన రాజకీయాల్లో బిజీగా ఉన్నారు. ఇక నాగబాబు అన్న చిరంజీవి సినిమాల్లో బిజీగా ఉన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**అళ్లగడ్డ: పెన్ పవర్:** ఆళ్లగడ్డ మండలంలోని చింతకొమ్మదిన్నె గ్రామం వద్ద ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో పిట్టల సుధాకర్ అనే యువకుడు దుర్మరణం చెందారు. కడపకు చెందిన ముగ్గురు వ్యక్తులు మహానంది దర్శనం కోసం వెళ్లి తిరిగి కార్లో వస్తుండగా చింతకొమ్మదిన్నె సమీపంలో వారు ప్రయాణిస్తున్న కారు మోరీ ని ఢీకొనింది. ఈ ఘటనలో కారు డ్రైవ్ చేస్తున్న సుధాకర్ మరణించగా వెంకటేశ్వర్లు మనీష్ కుమార్, రాహుల్ అనే వ్యక్తులు గాయపడినట్లు సమాచారం తెలియగానే ఆలాగడ్డ డిఎస్పి ప్రమోద్, రూరల్ సీఐ మురళీధర్ రెడ్డి హుటా హుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు గాయపడిన వారిని అసుపత్రికి తరలించినట్లు రూరల్ సీఐ మురళీధర్ రెడ్డి తెలిపారు.

# బోల్తా పడ్డ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు.. ముగ్గురికి తీవ్ర గాయాలు

**ఏలూరు: పెన్ పవర్:** ఏలూరు దగ్గర ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు సోమవారం ఉదయం బోల్తా పడింది. ఈ ప్రమాద సమయంలో బస్సులో 40 మంది ప్రయాణికులు ఉన్నారు. ముగ్గురికి తీవ్ర గాయాలు కాగా.. మిగిలినవారికి స్వల్ప గాయాలయ్యాయి. వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. విశాఖ నుంచి గుంటూరు వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది సహాయక చర్యలు చేపడుతోంది. క్షతగాత్రులు గుంటూరు విశాఖపట్నం అనకాపల్లి ప్రాంతాల వారుగా గుర్తించారు

# పాకిస్థాన్‌లో ఫైనల్ జరిగితే ఇండియా గెలిచేదా.. వసీం అక్రమ్ ఏమన్నాడంటే..?




**హైదరాబాద్ పెన్ పవర్:** ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫిని భారత్ గెలుచుకుంది. టోర్నీ అంతటా అద్భుతంగా రాణించిన రోహిత్ సేన ఫైనల్లో కూడా అంచనాలను అందుకుంటూ మూడోసారి ఈ టైటిల్ ను తమ ఖాతాలో వేసుకుంది. భారత్ విజయంపై టోర్నీలో పాల్గొన్న ఇతర జట్లు సంతృప్తికరంగా లేవు. ఎందుకంటే దుబాయ్ లోనే ఇండియా మ్యాచ్ లు ఆడడం కలిసొచ్చిందని.. వారికి అది హోమ్ గ్రౌండ్ కింద మారిపోయిందని ఇతర జట్లు తమ నిరాశను వ్యక్తం చేశాయి. అయితే ఈ విషయంలో టీమిండియాకు పాక్ దిగ్గజ పేసర్ వసీం అక్రమ్ అండగా నిలిచాడు. దుబాయ్ లోనే కాకుండా ప్రపంచంలో భారత్ ఎక్కడైనా టైటిల్ గెలవగలదని వసీం అక్రమ్ అభిప్రాయపడ్డాడు. అక్రమ్ మాట్లాడుతూ.. " ప్రస్తుత భారత జట్టు ప్రపంచంలో ఎక్కడ టోర్నీ జరిగినా గెలవగలదు. భారత్ తమ మ్యాచ్ లన్నీ దుబాయ్ లో ఆడాలని నిర్ణయించుకుంది. ఒకవేళ ఇండియా పాకిస్తాన్‌లో ఆడి ఉంటే, వారు అక్కడ కూడా గెలిచి ఉండేవారు. 2024 టీ20 ప్రపంచ కప్‌లో ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా టైటిల్ గెలిచారు. ఛాంపియన్స్ ట్రోఫీలోనూ ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా గెలిచారు".అంతేకాదు న్యూజిలాండ్, ఆస్ట్రేలియాలతో జరిగిన టెస్ట్ సిరీస్ ఓటములను తట్టుకుని రోహిత్, గంభీర్ లకు అండగా నిలిచినందుకు బీసీసీఐని అక్రమ్ ప్రశంసించాడు. బీసీసీఐ,భారత ప్రభుత్వం ఛాంపియన్స్ ట్రోఫీ కోసం టీమిండియాను పాకిస్థాన్ పంపించడానికి గ్రీన్ సిగ్నల్ ఇవ్వలేదు. దీంతో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు, ఐసీసీ, బీసీసీఐ హైబ్రిడ్ మోడల్‌ను నిర్ణయించాయి. సెమీ ఫైనల్ ఫైనల్ మ్యాచ్ తో సహా అన్ని మ్యాచ్ లను దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలోనే నిర్వహించారు. టోర్నీ సాగుతున్న కొద్దీ చాలా వివాదాలకు దారి తీసింది. ఇతర దేశాలకు దుబాయ్ నుంచి పాకిస్థాన్ కు ప్రయాణించడం కష్టంగా అనిపించింది. సెమీ ఫైనల్ సమయంలోసౌతాఫ్రికా, న్యూజిలాండ్ జట్లు టోర్నీ షెడ్యూల్ పై తమ అసహనాన్ని చూపించాయి. దుబాయ్ ఇంటర్నేషనల్? క్రికెట్ స్టేడియంలో ఆదివారం జరిగిన ఫైనల్లో ఇండియా 4 వికెట్ల తేడాతో కివీస్ పై నెగ్గింది. మొదట బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 251 పరుగుల మోస్తరు స్కోర్ చేసింది. లక్ష్య ఛేదనలో భారత్ 49 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 254 పరుగులు చేసి గెలిచింది. భారత విజయంలో రోహిత్ శర్మ (76: 83 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్సర్లు) హాఫ్ సెంచరీతో కీలక పాత్ర పోషించాడు. 48 పరుగులు చేసి అయ్యర్ రాణించాడు.

# ఎవరింటికి వాళ్ళే.. ఈ సారి బస్ పరేడ్ వేడుకలు లేవు.. కారణమిదే!



**హైదరాబాద్ పెన్ పవర్:** ఛాంపియన్స్ ట్రోఫీ గెలిచి ఫుల్ జోష్ మీదున్న టీమిండియా ఆటగాళు సోమవారం (మార్చి 10) ఇండియాకు బయలుదేరనున్నారు. భారత్ లో అడుగుపెట్టగానే ఎప్పటిలాగే ఈ సారి గ్రాండ్ వేడుకలు నిర్వహించడానికి బీసీసీఐ ఆసక్తి చూపించనట్టు సమాచారం. ఆదివారం దుబాయ్‌లో ఛాంపియన్స్ ట్రోఫీ విజయం తర్వాత భారత క్రికెట్ జట్టు వేర్వేరు నగరాలకు విడివిడిగా బయలుదేరనుంది. అనగా ఎవరి ఇంటికి వారు ప్రయాణమవుతారు. గత ఏడాది టీ20 ప్రపంచ కప్ గెలిచిన తర్వాత గ్రాండ్ గా టీమిండియా విజయోత్సవాన్ని పురస్కరించుకొని ఇండియాలో గ్రాండ్ గా పరేడ్ వేడుకలు నిర్వహించిన సంగతి తెలిసిందే.ఈ సారి మాత్రం ఆటగాళ్లకు రెస్ట్ కల్పించాలని బీసీసీఐ భావిస్తోందట. మార్చి 22న ఐపీఎల్ ప్రారంభం కావడంతో ఆటగాళ్లకు అలసిపోకుండా ఉండడానికి ఇండియాలో ఎలాంటి వేడుకలు నిర్వహించట్లేదట. ప్లేయర్లందరూ రెస్ట్ తీసుకొని ఆయా ఫ్రాంచైజీల దగ్గరకు చేరడానికి స్వల్ప విరామం అవసరమని బీసీసీఐ భావిస్తున్నట్టు సమాచారం. భారత ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ సోమవారం సాయంత్రం న్యూఢిల్లీలోని ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకోనున్నాడు. గత ఏడాది జూలైలో భారత జట్టు ప్రధాన కోచ్ గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత గంభీర్‌కు ఛాంపియన్స్ ట్రోఫీ తొలి ఐసీసీ టైటిల్. చాంపియన్స్ ట్రోఫీలో అజేయ, అద్భుతమైన ఆటను కొనసాగించిన టీమిండియా అనుకున్నది సాధించింది. ఛేజింగ్‌లో కెప్టెన్ రోహిత్ శర్మ (83 బాల్స్‌లో 7 ఫోర్లు, 3 సిక్సర్లతో 76) జట్టును ముందుండి నడిపించడంతో ముచ్చటగా మూడోసారి విజేతగా నిలిచింది. దుబాయ్ వేదికగా ఆదివారం (మార్చి 9) జరిగిన మెగా ఫైనల్లో 4 వికెట్ల తేడాతో న్యూజిలాండ్‌ను ఓడించి పుష్కరకాలం తర్వాత మళ్లీ ట్రోఫీని అందుకుంది. కివీస్ పోటీ ఇచ్చినా భారత్ విజయాన్ని మాత్రం ఆపలేకపోయింది. ఇండియాకు ఇది మూడో ఛాంపియన్స్ ట్రోఫీ టైటిల్. అంతకముందు 2013 లో ధోనీ కెప్టెన్సీలో ఛాంపియన్స్ ట్రోఫీ టైటిల్ గెలిచింది. 2002లో గంగూలీ కెప్టెన్సీలో శ్రీలంకతో పాటు సంయుక్త విజేతగా నిలిచింది.

# చాహల్ రూమర్డ్ గర్ల్ ఫ్రెండ్... ఏమీలేదంటూనే సైలెంట్ గా మొదలెట్టారా..?



**హైదరాబాద్ పెన్ పవర్:** ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ఫైనల్ ఆదివారం దుబాయ్ లోని దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో జరిగిన విషయం తెలిసిందే. ఈ మ్యాచ్ లో భారత్ 4 వికెట్ల తేడాతో గెలిచి రికార్డులు సృష్టించింది.. అయితే ఈ మ్యాచ్ చూడటానికి యంగ్ క్రికెటర్ చాహల్ తోపాటు ఆర్జే మహవాష్ కూడా వచ్చింది. దీంతో వీరిద్దరూ పక్కపక్కనే కూర్చుని మ్యాచ్ చూస్తుండగా కెమెరాకి చిక్కారు.. దీంతో వీరిద్దరి గురించి పలు వార్తలు, ఫోటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి.. దాంతో నెటిజన్లు ఆర్జే మహవాష్ గురించి ఇంటర్ నెట్ లో తెగ వెతుకుతున్నారు..ఆర్జే మహవాష్ 1996లో ఉత్తరప్రదేశ్‌లో జన్మించింది.. చదువులు పూర్తయిన తర్వాత రేడియో జాకీగా పని చేస్తూ కెరీర్ మొదలుపెట్టింది.. అలాగే సోషల్ మీడియాలో కంటెంట్ క్రియేటర్ గా, ఇన్ఫ్లు యెన్సర్ గా కూడా పని చేస్తోంది. ప్రస్తుతం ఈ అమ్మడికి సోషల్ మీడియాలో దాదాపుగా 1.8 మిలియన్ల మంది ఫాలోవర్స్ ఉన్నారు.. అయితే గతంలోకూడా మహవాష్ చాహల్ తో కలసి పలు సందర్భాల్లో కనిపించింది.దీంతో ఆ సమయంలో వీరిద్దరిమధ్య ఏదో ఉందంటూ లవ్, డేటింగ్, పెళ్లి అంటూ పుకార్లు వినిపించాయి. కానీ మహవాష్ మాత్రం తామిద్దరూ మంచి ఫ్రెండ్స్ అని తమ మధ్య ఎలాంటి లవ్ రిలేషన్ లేదని క్లారిటీ ఇచ్చింది. అలాగే వ్యూస్ కోసం, పాపులర్ కావడం కోసం తన పేర్లు వాడద్దని హెచ్చరించింది.. ఈ ఇన్సిడెంట్ తర్వాత మళ్ళీ ఇద్దరూ దుబాయ్ లో కనిపించడంతో రూమర్స్ మరింత ఒప్పందుకున్నాయి. మరి ఈసారి ఎలా స్పందిస్తారో చూడాలి..

ఈ విషయం ఇలా ఉండగా క్రికెటర్ చాహల్ ఇటీవలే తన భార్య ధనశ్రీ వర్మతో విడాకులు తీసుకున్నాడు. ఈ క్రమంలో తన మాజీ భార్యకి పెద్ద మొత్తంలో భరణం కూడా చెల్లించినట్లు పలు వార్తలు బలంగా వినిపించాయి. కానీ ధనశ్రీ వర్మ పేరెంట్స్ మాత్రం ఈ విడాకుల అనంతరం తమ కూతురికి ఎలాంటి భరణం రాలేదని దయచేసి తప్పుడు వార్తలు ప్రచారం చెయ్యొద్దని కోరారు.

# తెలుగు లోగిళ్లలో భాగ్యం నాటి నాయికల్లా!

తెలుగు అమ్మాయే అయినా ఓన్ చేసుకోవడానికి మాత్రం ఐశ్వర్యా రాజేష్ విషయంలో చాలా సమయం పట్టింది అన్నది వాస్తవం. -భా - అంటూ భాగ్యం ఒక్క డైలాగుతో తెలుగు అమ్మాయి పెర్ఫార్మెన్స్ అంటే ఇలా ఉంటుంది? అని నిరూపించింది. -సంక్రాంతికి వస్తున్నాం - చిత్రంలో విక్టరీ వెంకటేష్ కి భార్య పాత్రలో నటించిన ఐశ్వర్యా రాజేష్ కిప్పుడు తెలుగు ఆడియన్స్ నీరాజనాలు పడుతోన్న సంగతి తెలిసిందే.ఆమెకంటూ ప్రత్యేకమైన అభిమమానులు ఏర్పడ్డారు. ఫ్యామిలీ ఆడియన్స్ లో ఓ ప్రత్యేక నటిగా గొప్ప స్థానాన్ని సంపాదించింది. ఒకప్పుడు ఇలాంటి ఇల్లాలి పాత్రలు పోషించాలంటే? సౌందర్య, ఆమని, రమ్యకృష్ణ లాంటి నటులు మాత్రమే సరితూగేవారు. అప్పట్లో వాళ్ల నటనకు మాత్రమే అలాంటి ఆడియన్స్ ఉండేవారు. మళ్లీ చాలా కాలానికి అలాంటి అభిమానుల్ని ఐశ్వర్యా రాజేష్ ఒక్క సినిమాతో సంపాదించుకుంది. అయితే ఈ సక్సెస్ ఐశ్వర్యకు అంత తేలిగ్గా రాలేదు. తెలుగు అమ్మాయి అయినా ఐశ్వర్యకు తెలుగు వాళ్లు అవకాలివ్వలేదు. చిన్నప్పుడు రాజేంద్ర ప్రసాద్ నటించిన - రాంబంటు -లో చైల్డ్ ఆర్టిస్ట్ గా నటించింది. కానీ హీరోయిన్ గా మాత్రం కోలీవుడ్ అవకాశిలిచ్చింది. అక్కడ నిరూపించుకున్న తర్వాత టాలీవుడ్ లో ప్రయాణం మొదలు పెట్టింది. ఆరేళ్ల క్రితమే -కౌసల్య కృష్ణమూర్తి - సినిమాలో నటించింది.ఆ తర్వాత -మిస్ మ్యాచ్ -వరల్డ్ ఫేమస్ లవర్ - రిపబ్లిక్ -లాంటి చిత్రాల్లో నటించింది. ఇవేవి కూడా ఐశ్వర్యని టాలీవుడ్ లో బిజీ నటిగా మార్చలేకపోయాయి. దీంతో కోలీవుడ్ లో కొనసాగుతూనే ఇక్కడ ప్రయత్నాలు చేస్తోంది. ఈ క్రమంలో దర్శకుడు అనీల్ రావిపూడిలో ఆమె లో కొత్త యాంగిల్ చూసాడు. అలా -సంక్రాంతికి వస్తున్నాం - లో వెంకీ భార్య పాత్రకు అవకాశం వచ్చింది. ఈ సినిమా సక్సెస్ తో ఐశ్వర్యకు అవకాశాలు క్యూ కడుతున్నాయని సమాచారం.



సిజ్లింగ్ సోనాల్ యొక్క అద్భుతమైన చిత్రాలు





అమేజింగ్ అషు రెడ్డి ఎరుపు రంగులో మెరిసిపోయాడు: ఆమె అద్భుతమైన చిత్రాలను చూడండి!

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, And Published at Flat No: F5 C/o M.Ramesh kumar,1st Floor, Prasanthi Appt,Sriram Nagar, Station Road, Bhanugudi, Kakinda, East Godavari -533003, Andhra Pradesh, Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2017/73154, e-mail:penpower9@gmail.com